
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

విశాఖపట్నం
22-6-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 143
పేజీలు: 12 వెల: 6.50



శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లోని దాల్ లేక్‌వద్ద యోగ సాధనలో ప్రధాని మోడీ 2లో

# యోగముద్రలో మోడీ


ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

# నెరవేరిన శపథం

## ముఖ్యమంత్రిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టడానికి ముందు సిఎం చంద్రబాబు భావోద్వేగం

## పవన్‌ను ఆలింగనం చేసుకొని అభినందించిన సిఎం

## ఎమ్మెల్యేల చేత ప్రమాణం చేయించిన ప్రోటెం స్పీకర్ గోరంట్ల



సభలో ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతిధి:** కౌరవ సభలా మారిన ఈ అసెంబ్లీకి తిరిగి అడుగుపెడితే ముఖ్యమంత్రిగానే పాదం మోపుతానంటూ రెండు ఏళ్ళ కితం శపథం చేసారాయన.ఆయన పంతం నెగ్గింది.ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పక్షాలు ఘనం విజయం సాధించాయి., 'చంద్రబాబు అనే నేను' అంటూ అశేష జనవాహిని నడుమ ఆయన ప్రమాణ స్వీకారం చేసారు.శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీ సమావేశాలకు హిందుపురం ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ తదితరలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన తీవ్ర భావోద్వేగానికి గుంయ్యారు. సజల నేత్రాలతో అసెంబ్లీలోకి అడుగుపెట్టారు.గుండె ఉప్పొగుతుండగా శాసనసభ మెట్ల వద్ద ప్రణమిల్లి ఆయన సభా ప్రాంగణంలోకి అడుగుపెట్టారు.ఈ సందర్భంగా ఆయనకు



శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సిఎం నారా చంద్రబాబు నాయుడు

టీడీపీ,జనసేన,బీజెపి సభ్యులు స్వాగతం మంటూ నినాదాలను పలికారు.తరువాత శాసన సభా పక్ష నేత కార్యాలయంలో వేదపండితులు ఆయనకు ఆశ్శీస్సులు అందించారు.ఈ సందర్భంగా 'నిజం గెలిచింది,ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ తెలుగుదేశం శాసనసభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు. సభలో సీఎం చంద్రబాబు తనకు ఎదురు పడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆలింగనం చేసుకున్నారు.మీరు మాట నిలుపుకున్నారు. మేజార్టీ ప్రజలనేతగా, ముఖ్యమంత్రిగా సభలో మీరు అడుగుపెట్టారని సీఎం చంద్రబాబును ఉద్దేశించి వపన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.మీరు అందించిన సహకారం, ప్రాణాలకు తెగించి మీరు సాగించిన పోరాటం ఈ విజయానికి కారణమంటూ చంద్రబాబు పవన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఇద్దరుకొద్దిక్షణాలపాటు ఉద్విగ్నతతో >>2



# సీజనల్ వ్యాధుల కట్టడిపై డి.సిఎం పవన్ సమీక్ష

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పనితీరు ఏ మాత్రం బాగోలేదు, తరుణవ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిసికుడా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులపై మండిపడ్డారు. మంచినీరు కలుషితమవుతున్నా స్పందించరు. డయేరియాతో ప్రాణాపాయ స్థితికి ప్రజలు చేరుతున్నా, అర్థంలేని మాటలతో కాలక్షేపం చేస్తున్నారు.వ్యాధి ప్రబలడానికి కారణాలు అన్వేషించారు.ఆయా నీటి నమునా ఫలితాలు వెల్లడించరు.గట్టిగా అడిగితే నిధులు లేవంటారు.రాష్ట్రంలో పబ్లిక్ హెల్త్ బాగుండాలన్నారు.ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకూడదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా >>2



# బాధ్యతలు స్వీకరించిన డిజిపి తిరుమలరావు

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన సీహెచ్ ద్వారకా తిరుమలరావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. పోలీసు గౌరవ వందనం, వేదమంత్రోచ్ఛరణల నేపథ్యంలో ద్వారకా తిరుమలరావు తన చాంబర్‌లో ప్రవేశించి బాధ్యతలను స్వీకరించారు. ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీగా ఉన్న ఆయన్ను కోఆర్డినేషన్ విభాగం డీజీపీగా నియమించి పోలీసు దళాల అధిపతిగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అదనపు బాద్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వప్రధానకార్యదర్శినీరభ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆయనను వెంట >>2

# నేడు అసెంబ్లీకి వైఎస్సార్సీ డుమ్మా

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ స్పీకరుగా అయ్యన్న పాత్రుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆయన శనివారం అసెంబ్లీ సమావేశాలు రెండవ రోజున బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ నేపథ్యంలో శాసనసభకు రాకూడదని వైకాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. అయ్యన్న రాజకీయపరంగా జగన్ అనేక అనుచిత పదాలతో దూషించారు.ఒక దశలో జగన్ చావలేదుగా అంటూ వ్యాఖ్యానించారు. ఈపరిస్థితులల్లో వైకాంగ్రెస్ పార్టీ >>2

# మంత్రుల తర్వాత.. ప్రమాణం చేసిన జగన్

## చంద్రబాబు అభీష్టం మేరకే ఈ మార్పు




శుక్రవారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న జగన్

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో తగిన బలం లేనందున వైకాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షహోదా కూడా లభించలేదు.దాంతో ఆ పార్టీ శాసనసభ్యులు మాజీ సీఎం జగన్‌తో సహా అంతా సాధారణ సభ్యులుగా పరిగణించబడతారని శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు.అందుకు భిన్నంగా సభలో ఓ హుందాతనంతో కూడిన సంప్రదాయానికి సభానాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాంది పలికారు.చట్ట సభ సంప్రదాయాలను అనుసరించి విపక్షనేతగా వైకాంగ్రెస్ నేత జగన్ పార్టీకి 18మంది సభ్యుల బలం అవసరం.అయితే ఆ పార్టీకి 11మంది సభ్యులే ఉన్నారు.ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి సీఎం చంద్రబాబు,డి.సీఎం పవన్‌లతో ముందుగా ప్రోటెంస్పీకరు ప్రమాణ స్వీకారం చేయించారు.తరువాత మంత్రులుయ ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌లో ప్రమాణం చేయించారు. ఎంఎల్‌ఏ విషయంలో ఇదే విధానం పాటించాలని గోరంట్ల భావించారు. ఈ దశలో కూటమి పక్షాలన్నీసమిష్టిగా ఉన్నప్పుడు,విపక్షనేత >>2



22-6pg2exHMNWJQE.qxd:22-6pg2exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1






శుక్రవారం వివిధ ప్రాంతాల్లో యోగా సాధన చేస్తున్న రాష్ట్రపతి ముర్ము, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఎంపి పురందేశ్వరి, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

# యోగముద్రలో ప్రధాని మోడీ

## విదేశాల్లోనూ యోగా; 2015 తర్వాతే ఈ మార్పు: ప్రధాని

**శ్రీనగర్, జూన్ 21 :** శ్రీనగర్‌లోని దాల్ సరస్సు సమీపాన నిర్వహించిన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. విదేశాల్లో యోగా చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. పదేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని గుర్తుచేశారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని తెలిపారు. యోగానేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సు సమీపాన నిర్వహించిన 10 అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఫ్రాన్స్‌కు చెందిన 101 ఏళ్ల మహిళా యోగా గురువును ఈ ఏడాది పద్మశ్రీతో సత్కరించినట్లు మోడీ గుర్తు చేశారు. ఆమె ఎప్పుడూ భారత్‌కు రాకపోయినప్పటికీ.. యోగాపై అవగాహన కల్పించడం కోసం తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో యోగాపై నేడు అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే అనేక పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయని తెలిపారు. యోగా ఇప్పుడొక దైనందిన కార్యక్రమైందన్నారు. దీని ప్రాముఖ్యతను అనేక దేశాధినేతలు తనని అడిగి తెలుసుకున్నారని వెల్లడించారు. ప్రధాని మోడీ రాక నేపథ్యంలో కశ్మీర్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రఖ్యాత దాల్ సరస్సు ఒడ్డున దాదాపు ఏడు వేల మందితో కలసి ప్రధాని ఆసనాలు వేసుందుకు ఏర్పాట్లు చేశారు. కానీ, భారీ వర్షం కారణంగా బహిరంగ ప్రదేశంలో కార్యక్రమం నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో అప్పటికప్పుడు వేదికను షేర్ -ఏ కాశ్మీర్‌సమావేశ కేంద్రానికి మార్చారు. ఫలితంగా కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా ఢిల్లీలోని యమునా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వందలాంది మందితో కలిసి యోగసనాలు వేస్తూ అవగాహనకల్పించారు. మరో మంత్రి అశ్విన్‌వైష్ణవ్ సైతం ఢిల్లీలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరిహద్దులో సైనికుల దగ్గరి నుంచి ఐఎస్ఎస్ విక్రమాదిత్య యుద్ధనౌక వరకు అనేక చోట్ల యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్‌స్క్వేర్ కూడలిలో వేలాది మంది ఆసనాలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.



శుక్రవారం అసెంబ్లీ కార్యాలయంలో స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడు తరఫున నామినేషన్ పత్రాలు దాఖలుచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ తదితరులు

## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు నామినేషన్

### ఆయన తరఫున పత్రాలు అందజేసిన 'కూటమి' నేతలు

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా చింతకాయల అయ్యన్న పాత్రుడు తరఫున శుక్రవారం 'కూటమి' నేతలు నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తదితరులున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన డిజిపి తిరుమలరావు

>>నే విధుల్లో చేరాలని సీఎస్ ఆదేశించారు. ఈ రోజు ఆయన డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారైన ద్వారకా తిరుమలరావు ప్రస్తుతం రాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారుల సీనియారిటీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. కర్నూలు ఏఎస్పీగా మొట్టమొదటి పోస్టింగ్ చేపట్టారు.

తర్వాత కామారెడ్డి, ధర్మవరంలో ఏఎస్పీగా పనిచేశారు. నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్పీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎస్పీగా పదోన్నతి పొందాక అనంతపురం, కడప, మెదక్ జిల్లాలతో పాటు విజయవాడ రైల్వే, సీఐడీ విభాగాల్లో ఎస్పీగా పనిచేశారు. అనంతపురం హైదరాబాద్ రేంజ్‌లతో పాటు ఎస్ఐబీలో డీఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆక్టోపస్, కౌంటర్, ఇంటెలిజెన్స్ సెల్ విభాగాలో ఐజీగా పనిచేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ పోలీసు, కమిషనర్‌గా రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జూన్ నుంచి ఆర్టీసీ ఎండీగా ఉన్నారు. తిరుమలరావుకు నిక్కచ్చిగా వ్యవహరించే సమర్ధ అధికారిగా పోలీసు శాఖలో గుర్తింపు ఉంది.

## నెరవేరిన శపథం




శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేస్తున్న మంత్రులు పవన్, లోకేష్

>> కూడిన వాతావరణంలో గడిపారు. తన సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా అప్పట్లో అసెంబ్లీ అధికార పక్షానికి చెంది అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. దానికి కొందరు వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏలు మద్దతుగా అపహాస్యం చేయడం, సభానాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వారి ప్రోత్సహించే రీతిలో వ్యవహరించారంటూ రెండేళ్ళ కితం చంద్రబాబు సభలో ఆరోపించారు. ఆయన తాను ఈ అంశంలో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు వెల్లడించారు. ఇక తాను ఇటువంటి కురు సభలాంటి అసెంబ్లీకి తాను రానని, తిరిగి ముఖ్యమంత్రిగా గౌరవసభలో అడుగుపెడతానని ఆయన ఆవేదనతో సభ బయటకు వచ్చేసారు. 2021 నవంబరు 19న ఈ ఘటన చోటుచేసుకుంది. ఇదే అంశాన్ని సభ వెలుపల మీడియా సమావేశంలో వెల్లడించిన చంద్రబాబు నాయుడు బోరున విలపించారు. అప్పట్లో రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది. ప్రజల నుంచి చంద్రబాబును కంట తడిపెట్టించిన ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల వెల్లడైన సార్వత్రిక ఎన్నికలో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అఖండ విజయం సాధించింది. 175 అసెంబ్లీ స్థానాల్లో 164 స్థానాలు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సాధించింది. వైకాంగ్రెస్ 11 స్థానాలకు పరిమితమైంది. చంద్రబాబు ప్రజలపై నమ్మకం, ఆత్మవిశ్వాసంతో చేసిన ప్రతిన నిజమైంది. ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. శాసన సభలో చంద్ర బాబు అడుగుపెట్టినప్పుడు ఆయనకు టీడీపీ, జనసేన ఎంఎల్ఏలు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనతో ప్రొటెం స్పీకరు బుచ్చయ్యచౌదరి ఎంఎల్ఏగా ప్రమాణ స్వీకారం చేయించారు. అసెంబ్లీ సమావేశాలకు ఉండవల్లి నుంచి భారీ కాన్వాయ్‌గా బయలుదేరిన సీఎం చంద్రబాబునాయుడు వెంకటపాలెం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మంత్రుల తర్వాత.. ప్రమాణం చేసిన జగన్

>> గా జగన్ అధికారికంగా లేకున్నా, ఆయనకు మంత్రుల తరువాత అవకాశం ఇవ్వాలని సీఎం చంద్రబాబుశాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా వర్తమానం పంపించారు. దాంతో ప్రొటెం స్పీకరు బుచ్చయ్య చౌదరి మాజీ సీఎం జగన్‌తో ప్రమాణం చేయించారు. ఇది జగన్ కూడా ఊహించని విషయమంటున్నారు. ఈ విషయంలో జగన్ ప్రత్యేక అభ్యర్ధనంటూ ఏమీ చేయలేదని, సభానాయకుని నిర్ణయం మేరకే అలా జరిగిందంటున్నారు.

## నేడు అసెంబ్లీకి వైఎస్సార్సీ డుమ్మా

>>ఆయనకు స్పీకరుగా బాధ్యతలు అప్పగించే కార్యక్రమంలో ఉండటం సరికాదని నిర్ణయించింది. జగన్ ఈ నెల 22న ఉదయం 10గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి పులివెందుల వెళ్ళనున్నారు. అక్కడ మూడు రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 651441
2nd Prize Rs.7000/- 97526
3rd Prize Rs.3500/-
10881 11254 17659 35894 46523
47406 62007 67801 82418 89801
4th Prize Rs.200/-
0222 0709 0847 1360 1496 4059 5537
5756 7492 9181
5th Prize Rs.100/-
0141 1802 2426 2761 3166 4155 4742
7371 7626 9666
6th Prize Rs.50/-
0060 1465 3245 4580 6217 7838 9425
0190 1563 3473 4634 6587 7957 9569
0205 1719 3651 4739 6768 8031 9587
0208 1792 3693 4914 6830 8173 9612
0220 2019 3705 5010 6886 8234 9726
0403 2105 3710 5127 6909 8336 9747
0478 2192 3844 5216 7033 8349 9839
0538 2252 3917 5433 7065 8469 9849
0688 2266 3980 5646 7106 8641 9970
1035 2281 4210 5683 7348 8690 9997
1088 2282 4239 5827 7396 8708
1185 2417 4281 6112 7532 9040
1333 2540 4462 6127 7695 9106
1432 2677 4518 6128 7727 9390
1440 2779 4566 6144 7820 9418

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 193595
2nd Prize Rs.7000/- 52246
3rd Prize Rs.3500/-
09244 09836 10276 65917 72400
72477 75430 75525 82897 88933
4th Prize Rs.200/-
1650 2956 3825 5738 5872 6344 7605
8094 9304 9396
5th Prize Rs.100/-
0678 1426 3682 4445 5059 5336 6322
7519 9466 9978
6th Prize Rs.50/-
0023 1071 2743 4284 6272 7369 9095
0079 1433 2757 4487 6351 7420 9131
0130 1463 3088 4678 6423 7472 9206
0172 1503 3312 4784 6490 7776 9263
0192 1585 3447 5289 6646 7779 9270
0227 1592 3474 5392 6652 7917 9427
0426 1655 3487 5633 6711 7929 9548
0437 2094 3519 5705 6788 8000 9686
0485 2176 3572 5709 6809 8088 9719
0656 2253 3635 5886 6834 8095 9975
0702 2317 3686 5904 6942 8277
0712 2415 3822 5906 6949 8668
0878 2417 4084 6106 7094 8757
0890 2576 4124 6113 7151 8807
1050 2583 4125 6124 7292 8852

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:21/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 376217
2nd Prize Rs.7000/- 09476
3rd Prize Rs.3500/-
20811 32560 38867 40956 58575
61983 73734 88203 89805 95882
4th Prize Rs.200/-
1663 2476 3338 4722 5195 5399 5712
5899 7724 8307
5th Prize Rs.100/-
1281 1695 1798 3098 3727 3889 4453
4661 7045 8273
6th Prize Rs.50/-
0113 1581 2738 3900 5259 7200 9172
0123 1620 2811 3928 5495 7315 9173
0285 1633 3057 4233 5497 7855 9306
0428 1698 3119 4308 5590 7810 9343
0453 1806 3191 4382 5633 7892 9608
0627 1840 3329 4429 5717 7964 9732
0637 1845 3375 4439 5734 7977 9843
0639 2145 3466 4803 6356 7981 9859
0802 2152 3471 4869 6471 8091 9863
0867 2197 3625 4876 6566 8185 9970
0984 2251 3647 4988 6600 8266
1238 2478 3689 5089 6808 8511
1251 2608 3699 5168 6809 8533
1296 2660 3828 5169 6865 8623
1543 2700 3888 5227 6871 9021

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 572854
2nd Prize Rs.7000/- 71277
3rd Prize Rs.3500/-
01179 22348 34087 38851 49245
53508 68086 73248 83361 83849
4th Prize Rs.200/-
0701 0869 1966 5111 6513 6810 7541
8487 9303 9951
5th Prize Rs.100/-
0203 0337 0751 1828 5488 5720 6840
8650 9176 9217
6th Prize Rs.50/-
0218 1357 3372 4409 6173 7773 9397
0223 1398 3430 4436 6179 8036 9401
0242 1435 3717 4582 6221 8424 9467
0248 1476 3737 4838 6233 8517 9609
0274 1900 3776 5097 6301 8536 9681
0442 1985 3879 5237 6345 8576 9686
0762 2023 3993 5308 6383 8594 9800
0825 2128 4007 5355 6569 8682 9838
0925 2386 4030 5409 6995 8789 9852
0957 2554 4033 5430 7004 8802 9988
1023 2607 4088 5471 7043 8867
1283 2619 4089 5475 7155 8968
1330 2867 4296 5548 7231 8970
1346 2894 4301 5645 7366 9209
1356 3179 4390 5972 7391 9295

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 748160
2nd Prize Rs.7000/- 01829
3rd Prize Rs.3500/-
05137 10841 12187 14568 35327
41414 63908 64215 74035 88278
4th Prize Rs.200/-
1259 2779 3134 4681 5754 5846 6091
8205 8550 9691
5th Prize Rs.100/-
1095 2012 2442 5299 5402 6463 6786
6814 7374 8097
6th Prize Rs.50/-
0010 0968 2285 4235 5816 7926 9287
0044 0973 2396 4308 5880 7997 9356
0053 1030 2490 4385 5951 8030 9473
0192 1031 2562 4398 6036 8181 9604
0247 1161 2635 4475 6043 8183 9704
0402 1169 2669 4498 6515 8429 9832
0430 1411 3050 4777 6774 8443 9864
0493 1500 3130 5016 6789 8568 9903
0637 1567 3232 5041 7238 8660 9910
0663 1640 3334 5052 7333 8829 9990
0704 1993 3532 5090 7489 8916
0758 2047 3672 5141 7543 8995
0794 2206 3873 5153 7688 9066
0865 2210 3900 5309 7690 9081
0952 2211 4010 5362 7888 9189

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 396898
2nd Prize Rs.7000/- 90047
3rd Prize Rs.3500/-
14293 28240 32966 45315 56722
87532 89507 91382 94699 96378
4th Prize Rs.200/-
0375 1348 1581 3673 4190 4803 5562
7633 8919 9173
5th Prize Rs.100/-
0393 1895 5041 5075 5707 6422 6443
6662 9808 9859
6th Prize Rs.50/-
0031 1416 2998 4072 5332 6910 8889
0056 1483 3010 4113 5449 7034 8897
0082 1520 3024 4242 5522 7072 9332
0337 1586 3193 4446 5545 7305 9375
0370 1601 3247 4492 5602 7461 9451
0533 1888 3314 4505 5695 7529 9471
0580 1969 3494 4567 5815 7541 9502
0643 2111 3531 4756 6030 7561 9552
0795 2333 3648 4821 6044 7736 9835
1035 2336 3681 4831 6084 7834 9990
1037 2341 3858 4870 6407 7999
1065 2577 3903 4944 6673 8277
1149 2711 3926 4998 6685 8334
1179 2866 3987 5023 6718 8416
1380 2882 4004 5065 6846 8695

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 236556
2nd Prize Rs.7000/- 71487
3rd Prize Rs.3500/-
06680 18976 35766 56884 59694
65335 66830 68981 69332 87558
4th Prize Rs.200/-
0075 2304 2379 2988 4332 4693 4903
6481 7631 9558
5th Prize Rs.100/-
0360 0891 1930 3071 4788 4794 5588
7848 8403 8607
6th Prize Rs.50/-
0150 1620 3356 4674 6307 8176 9227
0224 1634 3368 4764 6367 8247 9324
0265 1963 3439 4791 6454 8287 9335
0801 1978 3838 5035 6736 8423 9373
0956 1982 3853 5099 6946 8431 9395
0996 1992 3869 5193 7230 8490 9405
1068 2021 3931 5239 7273 8542 9476
1216 2182 3984 5312 7433 8557 9680
1296 2233 4028 5493 7574 8646 9769
1350 2467 4036 5725 7667 8700 9920
1359 2486 4046 5759 7733 8870
1443 2531 4316 5852 7925 8897
1465 2780 4411 5865 7942 9153
1600 3130 4579 6051 8132 9186
1615 3249 4648 6145 8134 9222

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 952334
2nd Prize Rs.7000/- 75766
3rd Prize Rs.3500/-
06619 16067 18864 28583 32621
42923 46840 67245 72029 85628
4th Prize Rs.200/-
1580 2785 4001 5126 8102 8735 8775
9417 9574 9798
5th Prize Rs.100/-
0396 0434 1763 2070 2393 2670 3816
4842 4979 5634
6th Prize Rs.50/-
0039 1329 2332 3387 5419 7085 8654
0117 1392 2586 3580 5466 7114 8670
0187 1414 2608 3615 5532 7227 8760
0271 1423 2665 3692 5624 7437 8911
0279 1445 2730 3901 5668 7491 9041
0327 1489 2741 3907 5748 7516 9047
0367 1503 2822 4059 5790 7533 9122
0543 1559 2823 4390 5934 7702 9166
0783 1633 2875 4613 6005 8347 9287
1021 1690 3068 4621 6125 8424 9978
1181 1790 3075 4711 6470 8431
1230 1834 3200 4801 6560 8483
1239 2113 3231 5002 6661 8506
1295 2266 3283 5038 6810 8596
1300 2268 3337 5392 6845 8649

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 625406
2nd Prize Rs.7000/- 63734
3rd Prize Rs.3500/-
13132 30000 45195 65568 68811
70256 92154 94826 94989 97351
4th Prize Rs.200/-
0210 0889 2751 2989 5904 6862 8370
8605 8623 9062
5th Prize Rs.100/-
0192 1306 3568 3656 4598 4745 7646
9498 9812 9859
6th Prize Rs.50/-
0032 1223 2687 4399 5044 6374 8551
0040 1300 2810 4474 5069 6519 8640
0128 1422 2837 4485 5145 6697 8746
0191 1448 2897 4506 5163 6726 8879
0314 1566 2922 4548 5253 6969 9272
0640 1755 2972 4556 5286 6988 9377
0765 1818 3197 4583 5301 7128 9383
0847 1890 3310 4702 5643 7245 9634
0861 1941 3494 4718 5660 7341 9647
1044 2061 3524 4758 5747 7450 9958
1054 2140 3717 4825 5861 7795
1062 2291 3914 4914 5974 7825
1099 2503 4223 4951 6115 8211
1125 2526 4330 5014 6190 8402
1167 2568 4356 5035 6301 8423

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 738703
2nd Prize Rs.7000/- 85608
3rd Prize Rs.3500/-
17038 34255 35784 38983 42020
43572 50643 65216 83426 96595
4th Prize Rs.200/-
1488 1837 2927 2979 5581 6014 6515
6757 8392 9588
5th Prize Rs.100/-
1267 1324 2619 3197 4359 4429 7381
7763 8122 9979
6th Prize Rs.50/-
0075 1453 2905 4134 6076 8018 9507
0216 1454 2934 4220 6112 8079 9529
0272 1466 3173 4290 6176 8110 9603
0303 1482 3201 4786 6187 8113 9629
0360 1592 3327 4972 6256 8179 9709
0420 1710 3370 5011 6617 8224 9748
0422 2046 3396 5160 6741 8371 9761
0573 2071 3504 5252 6772 8385 9816
0619 2178 3517 5392 7277 8551 9864
0817 2470 3556 5690 7362 8724 9959
0852 2616 3700 5693 7378 8810
1016 2629 3704 5775 7597 8855
1079 2661 3835 5825 7669 9005
1118 2687 4052 5965 7829 9014
1323 2851 4080 5999 7952 9351

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 386632
2nd Prize Rs.7000/- 97690
3rd Prize Rs.3500/-
18320 29369 31200 31487 42300
42798 53381 53923 64898 75678
4th Prize Rs.200/-
2273 2679 3372 4743 5688 5939 6486
7209 8215 9266
5th Prize Rs.100/-
1500 1856 1916 1943 4930 5336 6901
7386 8624 9190
6th Prize Rs.50/-
0114 1491 2224 4001 6076 7718 9416
0128 1521 2328 4016 6114 7803 9428
0230 1594 2356 4276 6151 7874 9487
0235 1605 2528 4385 6200 7876 9538
0372 1624 2671 4450 6548 7913 9556
0397 1696 2683 4487 6556 8079 9643
0579 1824 2800 4521 6660 8115 9649
0661 1862 2857 4646 6801 8198 9789
0686 1864 3017 4814 6856 8362 9873
0697 1899 3038 4949 6937 8415 9895
1080 1908 3212 5026 7174 8578
1164 2043 3449 5249 7288 8835
1206 2075 3872 5393 7301 9067
1394 2113 3882 5515 7472 9243
1484 2207 3968 5667 7557 9396

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 241421
2nd Prize Rs.7000/- 28266
3rd Prize Rs.3500/-
17742 28821 39496 41283 41990
52558 63347 74872 85370 96582
4th Prize Rs.200/-
0323 0452 1690 3022 3100 3229 6768
6942 7650 7986
5th Prize Rs.100/-
0807 1504 1542 2305 4446 5617 5661
7040 7856 9169
6th Prize Rs.50/-
0094 1313 2605 4790 5980 7617 9398
0116 1327 2740 4803 6014 8115 9585
0270 1459 2763 4868 6333 8361 9607
0320 1531 2796 4957 6527 8644 9648
0337 1532 2815 5318 6541 8753 9773
0354 1637 2896 5345 6564 8770 9789
0414 1953 2963 5362 6601 8800 9791
0425 2072 3228 5397 6658 8855 9793
0434 2111 3336 5477 6951 9042 9828
0457 2144 3910 5493 7003 9111 9895
0465 2194 4069 5649 7212 9312
0597 2203 4104 5753 7215 9337
0923 2285 4441 5872 7300 9348
1127 2429 4442 5906 7406 9370
1221 2487 4757 5957 7494 9392

## సీజనల్ వ్యాధుల కట్టడిపై డి.సిఎం పవన్ సమీక్ష

>> సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులను తన ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. స్థానిక సంస్థలకు చెందాల్సిన 15 వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారంపై అధికారులను పవన్ నిలదీశారు. స్థానిక సంస్థలనకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆ నిధులు సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర మళ్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జులై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారని ఆ దిశలో చర్యలుండాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేయాల్సిన అభివృద్ధి పనులు, వాటికి అవసరమయ్యే నిధులుపై శాఖాపరమైన నివేదిక కావాలన్నారు. జగ్గయ్యపేట పట్టణంతో సహా దయేరియా ఎంత మేరకు అదుపులో ఉందో వెంటనే నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రజారోగ్యశాఖ, ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తే తరుణవ్యాధులను నియంత్రించాలన్నారు. వ్యాధు లు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం సరిగా ఉండాలన్నారు. మంచినీటికి వినియోగించే పథకాల పరిధిలోని అన్ని ట్యాంకుల్లో క్లోరినేషన్‌తో పాటుగా వాటిని శుభ్రం చేయాలన్నారు. మంచినీటి పైపు లైన్ల విషయంలోను శ్రద్ధ పెట్టాలన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టడానికి ఒక కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ప్రజారోగ్యం దెబ్బతిం దన్నారు. మన ప్రభుత్వంపై ఈ విమర్శ ఉం డకూడదన్నారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్, పురపాలక మంత్రి నారాయణ, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శ అనిల్ కుమార్ సింఘాల్ ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.

## సిఐడి అధికారులకు వర్ల రామయ్య లేఖ

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేసన్ ఎండి వాసుదేవరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిఐడి అధికారులకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య శుక్రవారం లేఖ పంపారు. అనంతపురం జిల్లా విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా ఉన్న ముని రామయ్య అనే పోలీసు అధికారి విచారణ రిపోర్టును పరిగణలోకి తీసుకోవాలని సిఐడి అధికారులను లేఖ ద్వారా కోరారు. గతంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేయమని ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బేవరేజెస్ కార్పొరేషన్ ఎండి వాసుదేవరెడ్డి చేపట్టిన కొన్ని అవకతవకలపై వివరణ కోరుతూ, ఆయనకు షోకాజ్ నోటీసును దర్యాప్తు అధికారి ముని రామయ్య ఇచ్చారన్నారు. ఎండి వాసుదేవరెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చిన దర్యాప్తు అధికారి మునిరామయ్యపై విజిలెన్స్ పైఅధికారి కొల్లి రఘురామిరెడ్డి నిప్పులు కక్కారని తెలిపారు. వాసుదేవరెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చిన మునిరామయ్యను వెంటనే డిజిపి కార్యాలయంలోన రిపోర్టు చేయమని కొల్లి రఘురామరెడ్డి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఎండి వాసుదేవరెడ్డిపై విచారణ చేసిన పాపానికి ఈ ఏడాది ఫిబ్రవరి 9 నుంచి జీతభత్యాలు లేకుండా వీఆర్‌లో మునిరామయ్య ఉన్నారన్నారు. అవినీతి అధికా రులను శిక్షించక పోగా, వారిపై విచారణ చేసిన పోలీసు అధికారులను శిక్షించటం ఏంటని గత ప్రభుత్వంపై వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐడి డీజీ ధర్మవరం, తాడిపత్రి, అనంతపురంలో వాక్ ఇన్ లిక్కర్ షాపుల్లో అవినీతికి పాల్పడ్డ వాసుదేవరెడ్డిలపై చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య లేఖలో పేర్కొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్..కవిత రిమాండు పొడగింపు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత జుడిషియల్ రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరోసారి పొడిగించింది. కవిత రిమాండు గడువు ముగియడంతో శుక్రవారం నాడు వర్చువల్ ద్వారా సిబిఐ అధికారులు కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ కవిత రిమాండును జూలై నెల ఏడవ తేదీ వరకు పొడిగించారు.

గతమార్చి నెల 15వ తేదీన కవిత ను ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టుచేయడం తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 22-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి ఉ.6.37, పాడ్యమి తె.5.13,
మూల సా.5.53,
వర్జ్యం సా.4.20-5.54, తె.3.09-4.42,
దు.ఉ.5.42-7.23,
శుభ సమయం : ఉ.7.30-8.15,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త, విద్యలపై ఆసక్తి చూపుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గపుతారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మిథునం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**కర్కాటకం :** జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం పొందుతారు. సంఘంలో గౌరవం.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కన్య :** ప్రముఖుల కలయిక, సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం:** కుటుంబ వ్యవహారాలు చికాకు పరుస్తున్న జీవిత భాగస్వామి సహాయం అందుతుంది.

**కుంభం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు.


**మీనం :** ప్రముఖులతో పరిచయాలు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిఎం చంద్రబాబుకు పురందేశ్వరి లేఖ

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి లేఖ రాశారు పలు కీలక అంశాలను ఈ లేఖ ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇసుక తవ్వకాలకు డిజిటల్ చెల్లింపులు జరిగేలా చేయాలని కోరారు. .నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రమాణాలను పాటిస్తూ ఇసుక తవ్వకాలు జరగాలన్నారు.భారీ మెషీన్లతో ఇసుక తవ్వకాలు జరపకూడదు అని సూచించారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో ఇసుక తవ్వకాలపై విచారణ జరిపించాలని కోరారు..టాటా, బిర్లాల ద్వారా శుద్ధి చేసిన ఇసుక 25 కేజీల బస్తాలలో అందించేలా చూడాలన్నారు. మరో వైపు మద్య నియంత్రణ క్వాలిటీ లిక్కర్ పై చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు పురంధేశ్వరి..ఇప్పటి వరకూ ఉన్న డిస్టలరీస్ పై విచారణ జరిపించాలి..ముడి సరుకుల వినియోగం, లిక్కర్ తయారీ పై విచారన జరగాలన్నారు. ఇథనాల్ కంటే సగం ఖర్చుతో లభించే సింథటిక్ ఆల్కహాల్ వినియోగంపై విచారణ జరగాలి..కాలం చెల్లిన డిస్టిలేషన్, శుద్ధి యంత్రాల వినియోగం పరిశీలించాలి..కలర్, ఫ్లేవర్ల కోసం సింథటిక్ కెమికల్స్ వినియోగంపై విచారణ చేయించాలి. 6 నుంచీ 12 నెలలు చెక్క బ్యారెల్స్ లో నిల్వ ఉంచిన ఆల్కహాల్‌ను బాటిళ్లలో నింపేలా చూడాలి. శాంపిల్స్ ను ప్రతీవారం నేషనల్ లేబొరేటరీలలో పరీక్షలు జరిపించాలి. డిజిటల్ చెల్లింపులను పూర్తిస్థాయిలో అమలు పరచాలి పరివర్తన తీసుకొచ్చేందుకు రిహేబిలిటేషన్ సెంటర్లను రాష్ట్రం అంతా ప్రారంభించాలి. బలవంతంగా లీజుకు తీసుకున్న లిక్కర్ తయారీ కేంద్రాలను తక్కువ రేట్లకే తిరిగి తీసుకోవాలి. .బ్రూవరీస్ కార్పొరేషన్‌లో కరప్షన్ పై విచారణ జరిపించాలి అంటూ సీఎం చంద్రబాబు దృష్టికి తన లేఖ ద్వారా తీసుకెళ్లారు.

# విజయవాడ,గుంటూరు నగరాల మధ్య నిర్మించనున్న ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు మధ్య రైల్వే లైన్




**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వారం లోపే అమరావతి రైల్వే లైన్లు ప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ లభించింది.సుదీర్ఘకాల నుంచి ఎదురు చూస్తున్న అమరావతి రైల్వేలైన్ పనులు ప్రారంభిస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ,గుంటూరు ప్రధాన నగరాల మధ్య నిర్మించనున్న ఎర్రుపాలెం –అమరావతి– నంబూరు లైన్‌కు భూసేకరణకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. 53.53 కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉండే ఈ లైను నిర్మాణం పూర్తయితే ఎన్టీఆర్,కృష్ణా, గుంటూరు,పల్నాడు జిల్లాలకు తద్వారా దాదాపు 20 కొత్త జిల్లాలకు ఉపయోగకరంగా ఉంటుంది.,వాణిజ్య ప్రాంతాలుగా ఉండి,అందుబాటులో అందుకు తగిన రవాణా సదుపాయం లేని నగరాలకు,పట్టణాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.దీని వలన అమరావతి సహా 9 కొత్త రైల్వే స్టేషన్లు అందుబాటులోకి వస్తాయి.



శుక్రవారం రాత్రి గుంటూరులో ర్యాలీలోకేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు

# గుంటూరులో కేంద్రమంత్రి 'పెమ్మసాని'కి ఘనస్వాగతం

## - విజయోత్సవ ర్యాలీ, వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం

**అమరావతి,జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర మంత్రి, గుంటూరు లోక్‌సభ సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఆహ్వానించేందుకు జనం ప్రభంజనంలా శుక్రవారం తరలివచ్చారు. పెదకాకాని రోడ్డు, వైజంక్షన్ నుంచి మొదలైన ర్యాలీకి అడుగడుగునా ప్రజలు జేజేలు పలికి స్వాగతించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తొలిసారిగా గుంటూరులో అడుగుపెట్టారు. ఈ విజయోత్సవ ర్యాలీలో ప్రజలు వేలాదిగా తరలివచ్చి అడుగడుగునా గజమాలలు, హారులతో స్వాగతం పలికారు. వైజంక్షన్ నుంచి మొదలైన ర్యాలీలో తెలుగుయువత రాష్ట్ర నాయకులు,ఆటోనగర్ అసోసియేషన్, వాసవి హోల్‌సేల్ క్లాత్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌తోపాటు పలువురు అభిమానులు, కార్యకర్తలు భారీ గజమాలలతో పెమ్మసానికి ఆహ్వానం పలికారు. ఎక్కడా ప్రజాజీవనానికి ఇబ్బంది లేకుండా సాగింది. ఏడు నియోజవర్గాల నుంచి విచ్చేసిన టిడిపి, జనసేన, బిజెపి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ కోలాహలంగా జరిగిన ఈ రానయలీ సాయంత్రం నాలుగు గంటలకల్లా 16వ నెంబర్ జాతీయ రహదారి మీదుగా ప్రారంభమైంది. తొలుత నాగార్జున వర్సిటీ వద్ద గల టోల్‌ప్లాజా నుంచి టిడిపి నాయకులు ర్యాలీగా రావాలను కున్నప్పటికీ ప్రజా రవాణా ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో ర్యాలీని వైజంక్షన్ నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి గుంటూరు ఆటోనగర్, ఆర్టీసీ బస్టాండన, జిన్నా టవర్ సెంటర్, ఎసి కళాశాల, హిందూ కళాశాల, శంకర్ విలాస్ ఫ్లైఓవర్, అమరావతి రోడ్డులోని చిల్లీస్‌రెస్టారెంట్ మీదుగా ఇన్నర్ రింగ్‌రోడ్‌లో గల శ్రీ కన్వెన్షన్ వరకు ఈ ర్యాలీ సాగింది. తన విజయానికి సహకరించిన ఏడు నియోజవకర్గాల్లోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,. కార్యకర్తలు, అభిమానులకు విజయోత్సవ సభకు పెమ్మసాని చంద్రశేఖర్ స్వయంగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా అందరి నేతలతో కలిసి విందు కార్యక్రమంలోకేంద్ర మంత్రి పెమ్మసాని పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు పిడుగురాళ్ల మాధవి, మొహమ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజ నేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్రకుమార్ఉగ్గిరాల సీతారామయ్య, ముస్లిం నాయకులు సయ్యద్ ముజీబ్, టిడిపి నాయకులు భీమనాథ్ భరత్‌రెడ్డి, మైనార్టీసెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్గొన్నారు.

# టిటిడిలో వాచీలు, మొబైల్‌ఫోన్లు 24న ఇ వేలం

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు ఇతర ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకలుగా సమర్పించిన వాచీలు, మొబైల్‌ఫోన్‌లు ఈ వేలం వేయ డానికి టిటిడి నిర్ణయించింది. ఇందులో టైటా న్, క్యాషియో, టైమక్స్, ఆల్విన్, సోనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్ తదితర కంపెనీల వాచీలు ఉన్నాయి. వివో, నోకియో, శామ్సం గ్, మెటోరోలా, ఒప్పో తదితర మొబైల్ ఫోన్‌లు ఉన్నాయి. వాచీలు 14లాట్లు, మొబైల్ ఫోన్లు 24లాట్లు ఈ వేలంలో ఉంచారు. మరిన్ని వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయం, 0877-2264 429 నంబర్‌లో గానీ, డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. తిరుమల. ఓఆర్‌జి, రాష్ట్రప్రభుత్వ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కొనుగోలు. ఏపి.జిఒవి. ఇన్‌ను సంప్రదించాలని టిటిడి తెలిపింది.

# భక్తులు ఆనందపడేలా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో అన్నప్రసాదాలు

## - ఇఒ శ్యామలరావు కృషి ఫలించిన వేళ

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు దర్శనం కోసం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో వేచివుండే సమయంలో అన్నప్రసాదాలు అందించే వారే లేకపోయారు. గతంలో భక్తులకు కంపార్టు మెంట్లలో నిరంతరాయంగా రుచిగా అన్నప్రసాదాలు అందించేవారు. గత ఐదేళ్ళలో ఈ విధానంలో లోపభూయిష్టంగా తయారైంది. దీనిపై భక్తులు అనేకమార్లు ఆందోళన కూడా చేశారు. తమ నిరసన తెలిపారు. అయినా టిటిడి అధికారుల్లో మార్పు రాక పోయింది. తాజాగా రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలన మొదలవడంతో టిటిడిలో ప్రక్షాళన చేస్తానని హామీ ఇచ్చారు.ఆ మేరకు టిటిడి ఇఒగా పనిచేసిన ఏవి ధర్మారెడ్డిని తప్పించారు. ఆ స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి జె,శ్యామలరావును నియమించారు. ఆయన టిటిడిపై, భక్తుల సౌకర్యాలపై, జరుగుతున్న లోపాలపై తొలి రోజు నుండి అవగాహనతో, పట్టుకలిగి ఉండేలా కలియ తిరుగుతూ విషయాలు తెలుసుకుంటున్నారు. తదనుగుణంగా భక్తుల సౌకర్యాలపై



అవగాహనతో ముందుకు కదులు తున్నారు. ఇందులో భాగంగా తొలి అడుగు కిలోమీటర్ల దూరం వ్యాపించిన క్యూలైన్ల కుదింపు, భక్తులకు సంతోష దర్శనం, తాజాగా వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రుచికరంగా అన్నప్రసాదాలు భక్తులకు అందించే ప్రక్రియ మొదలుపెట్టారు. క్యూ లైన్లలో ఉండే భక్తులకు ప్రత్యేకించి పిల్లలు, అనారోగ్యకారణాలతో బాధపడే వారికి ,వృద్ధులకు ఈ మహాప్రసాదం అందించడం మొదలవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని ఇలాగే నిరంతరాయంగా కొనసాగిం చాలని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# 'నిజంగెలిచింది' ప్రజాస్వామ్యం నిలిచింది

## - ప్రజలకు ప్రణామం: భువనేశ్వరి

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు శుక్రవారం శాసన సభలో అడుగుపెట్టటంపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పందించారు. ఈమేరకు భువనేశ్వరి ట్వీట్ చేశారు. 'నేడు గౌరవ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంటూ.. వీడియోను ఆమెపోస్ట్ చేశారు.

నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.. ప్రజలకు ప్రణామం అంటూ వ్యాఖ్యానించారు. నాడు సభలో చంద్రబాబు శపథం.. నేడు అదే సభలో ముఖ్యమంత్రి హోదాలో అడుగుపెట్టటంపై భువనేశ్వరి ఈమేరకు పోస్ట్ చేశారు. కాగా ఈపోస్ట్ ఇపుడు వైరల్‌గా మారింది.

# తిరుమల సమాచారం

## స్వర్ణకచవంలో శ్రీవారి ఉత్సవమూర్తులు

**తిరుమల,జూన్ 21ప్రభాత వార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి విగ్రహాలు అభిషేకాలతో అరిగిపోకుండా పరిరక్షణకు నిర్వహించిన జ్యేష్టాభిషేకాలు శుక్రవారం మధ్యాహ్నాం ముగిశాయి. ప్రతి ఏటా జ్యేష్టమాసంలో ఈ జ్యేష్టాభిషేకాలు పౌర్ణమికి ముందురోజు ముగుస్తాయి. చివరిరోజు శుక్రవారం ఉదయం సంపంగి ప్రాకారంలోని కల్యాణ



మండపంలో ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం, పాలు,పెరుగు, కొబ్బరిజలం, తేనె,చందనం,సుగంధద్రవ్యాల పరిమళాలతో అభిదేయక అబిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు బంగారుకవచం తొడిగారు.ఏడాదంతా ఉత్సవమూర్తులు బంగారుకవచంలోనే భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి ,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# తిరుమలలో అనధికార హాకర్లను పంపేయండి

## - అక్రమతట్టలు తొలగించాలని టిటిడి ఇఒకు వినతి

**తిరుమల,జూన్ 21ప్రభాతవార ప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల కొండపై అనధికార హాకర్లు ఆగడాలు శృతిమించాయని, వారిని పంపడంతో బాటు అనేకచోట్ల వెలసిన అనధికార తట్టలను తొలగించాలని టిడిపి నేతలు టిటిడి ఇఒ జె.శ్యామల రావుకు విజ్ఞప్తి చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో అనధికార హాకర్లు లెక్కకు మించి బయటివాళ్ళు ఇష్టానుసారంగా



ఎక్కడబడితే అక్కడ అక్రమంగా తట్టలు, పట్టలు వేసుకుని వ్యాపారాలు సాగించుకుంటున్నారన్నారు. అప్పట్లో అనధికార హాకర్ల వల్ల దాడులు, హత్యాయత్నాలు, హత్యలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుమలలో జిఎన్‌సి, మాధవనిలయం,డిఎంబిరోడ్డు, వైకుంఠమ్ మార్గం, పాత అన్నదానం, బేడి ఆంజనేయస్వామి ఆలయం,వరా హస్వామి విశ్రాంతి గృహం, శ్రీవారి పాదాలు ప్రాంతాల్లో వంద లాదిమంది అక్రమంగా తట్టలుపెట్టుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

సంఖ్య : 268/2024-ఎ7, **కలప మరియు వెదురు వేలం ప్రకటన** తేది: 10.06.2024

అనకాపల్లి అటవీ డివిజన్‌లో 2024-25 సంవత్సరములో కలప మరియు వెదురు వేలం పాటలు గొలుగొండ మరియు నర్సీపట్నం డిపోలలో జులై 2024 నుండి మార్చి 2025 వరకు బహిరంగ వేలం ద్వారా వివిధ తేదీలలో నిర్వహించబడును. ఇతర వివరములకు సెల్ నెం. 7396892466 సంప్రదించండి.

సం/-. జిల్లా అటవీశాఖాధికారి, అనకాపల్లి.

DIPR.No. 13573/CL/Advt/1/1/2022-23 తేదీ: 21.06.2024

# ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గం యోగా

## యోగా భారతీయ ఘన వారసత్వ సంపద :మంత్రి సత్యకుమార్‌యాదవ్



యోగసాధనలో మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూన్21, ప్రభాతవార్తప్రతినిధి:** యోగా మన ఘన వారసత్వ సంపద, ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గమని రాష్ట్ర వైద్య ఆరోగ్యం కుటుంబ సంక్షేమం వైద్య విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ అన్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంజీరోడ్డులోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్ అనకాపల్లి నుంచి ఎన్నికైన ఎంపీ సీఎం రమేష్ తిరువూరు ఎచ్చెర్ల శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాస రావు ఎన్ ఈశ్వరరావు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, కమిషనర్ డా. వెంకటేశ్వర్ ఆయుష్ కమిషనర్ డా.ఎస్‌బీ రాజేంద్ర కుమార్, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో డా.జి.లక్ష్మీషా., ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు శరీరం, మనసు దృడంగా శక్తిమంతంగా ఉండాలంటారు స్వామి వివేకానంద, శరీరంతో పాటు మనసు శక్తిమంతం కావాలంటే అందుకు ఏకైక మార్గం యోగా అని పేర్కొన్నారు. ఈ ఏడాది యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ ఇతివృత్తంతో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయని తొలుత మనల్ని మనం యోగా ద్వారా శరీరాన్ని మనసును సంస్కరించుకొని తర్వాత సామాజిక శ్రేయస్సుకు కృషిచేయాలన్న గొప్ప సందేశం ఇందులో ఉందన్నారు.గౌరవ ప్రధాని దార్శనికతతో యోగాను విశ్వవ్యాప్తం చేశారని. మన భారతీయ విశిష్ట సంపద ఫలాలు అందరికీ అందించాలనే భావనతో ఆయన చేసిన కృషి వల్ల నేడు 175 కు పైగా దేశాలు యోగాను ఆచరిస్తున్నాయని ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమన్నారు. యోగా,ధ్యానం అనేవి ప్రకృతితో మమేకమై మానసిక వికాసానికి తోడ్పడే గొప్ప సాధనాలని పేర్కొన్నారు. ఆరోగ్యపర, ఒత్తిడి సవాళ్లను ఎదుర్కొనేందుకు యువత యోగాసనాలను ఆచరించాలని సూచించారు. పిల్లలకు చిన్ననాటి నుంచే యోగా ఔన్నత్యాన్ని వివరించాలన్నారు.

# విఆర్‌ఒల సమస్యలు పరిష్కరిస్తాం: ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర హామీ

**విజయవాడ, జూన్ 21, పభాత'వార్త' :** విఆర్‌ఒల సమస్యలను పరిష్కరిస్తామని సిఎం ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర అన్నారు. శుక్రవారం విఆర్‌వో అసోసియేషన్ నేతలు అయిన రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ నేతృత్వంలో ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్రను క్యాంప్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విఆర్‌వోల సమస్యలను విన్నవించగా రెండు వారాల తరువాత మీ సమస్యలను తెలియ చేస్తే పరి ష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీకా కుళం జిల్లా అధ్యక్షులు వి రమేష్‌కుమార్ తదితర అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.



సిఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్రను అభినందిస్తున్న విఆర్‌ఓ అసోసియేషన్ నేతలు

సత్యమేవ జయతే

భారత ప్రభుత్వం
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
వికలాంగత్వంతో ఉన్న వ్యక్తులు (దివ్యాంగజనులు) యొక్క సాధికారత యొక్క విభాగం
పండిత్ దీన్‌దయాళ్ అంత్యోదయ భవన్, సిజిఒ కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూఢిల్లీ

**2024 సంవత్సరానికి వికలాంగత్వంతో ఉన్న వ్యక్తుల సాధికారత కొరకు జాతీయ అవార్డులకు 'ఆన్‌లైన్' ద్వారా దరఖాస్తులకు ఆహ్వానం**

2024 సంవత్సరానికి వికలాంగత్వంతో ఉన్న వ్యక్తుల సాధికారత కొరకు జాతీయ అవార్డులకు దరఖాస్తులు/నామినేషన్‌లు కోరబడుతున్నవి. గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే రూపొందబడిన సురక్షిత కేంద్రీకృత పోర్టల్ పాస్‌వర్డ్‌పై ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయి. (www.awards.gov.in) **15 జూన్, 2024 నుండి అది తెరువబడుతుంది. దరఖాస్తులు/నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ 31 జూలై, 2024).**

పై పోర్టల్‌పై అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లో నిర్దేశించబడిన అన్ని సంబంధిత వివరాలు నామినేషన్‌లో కలిగి ఉండవలెను. వాటిలో గుర్తింపు పొందిన, స్ఫూర్తిదాయకమైన విజయాలను స్పష్టంగా వివరణాత్మకంగా కూడా కలిగి ఉండవలెను.

డిపార్ట్ వెబ్‌సైట్ (www.depwd.gov.in) మరియు అవార్డ్ పోర్టల్ (www.awards.gov.in) పైన కూడా వికలత్వంతో ఉన్న వ్యక్తుల సాధికారత కొరకు జాతీయ అవార్డుల హేతుబద్ధమైన సరళమైన రీతిలో మార్గదర్శకాలు, అర్హతా ప్రమాణాలు మరియు ఇతర వివరాలు అందుబాటులో ఉన్నాయి.

**భౌతిక రూపంలో ఉన్న నామినేషన్‌లు/దరఖాస్తులు ఈ అవార్డులకు అంగీకరించబడవు**

జాతీయ అవార్డ్‌లు మరియు అవార్డ్ యొక్క ఒక్కొక్క కేటగిరీకి అర్హత ఈ క్రింది విధంగా:

1. వ్యక్తిగత ఉత్కృష్టతకు జాతీయ అవార్డ్‌లు

| క్ర.సం. | అవార్డ్ కేటగిరీ మరియు అర్హత | అవార్డ్‌ల సంఖ్య |
|---|---|---|
| 1 | **i) సర్వశ్రేష్ట దివ్యాంగజన్:** (ఏ రంగం లేదా కార్యకలాపానికి చెందినదైనా: విద్య/ఆరోగ్యం/ఉద్యోగం/కళ & సంస్కృతి/క్రీడలు/సృజనాత్మకత/వికలతలతో ఉన్న వ్యక్తుల సాధికారత/సామాజిక సేవ వగైరా. **ఒక రోల్ మోడల్:** RPwD చట్టం క్రింద నిర్దేశిత వికలాంగతలు 21 రకాలలో ఏదైనా ఉన్న వికలాంగతలతో అందరి వ్యక్తులకు ఓపెన్. | 06 (03 పురుషులకు మరియు 03 మహిళలకు) అవార్డ్ యొక్క నగదు రూపేణా రూ.2.00 లక్షలు ఒక్కొక్కటి |
| 2 | **ii) శ్రేష్ట దివ్యాంగజన్:** ఎ) లొకొమోటార్ వికలాంగత (లొకొమోటార్, కండరాలు, డిస్ట్రోఫీ, మరుగుజ్జుతనం, యాసిడ్ దాడి బాధితులు, కుష్టు నయమైనవారు, సెరిబ్రల్ పాల్సీ) బి) దృష్టి లోపం (గుడ్డితనం, తక్కువ చూపు) సి) వినికిడి లోపం (చెవిటితనం, వినపడటం కష్టం, మాట్లాడటం & భాషా వికలత) డి) తెలివితేటలు అశక్తత (మానసికంగా ఎదుగుదల లేమి, మానసిక ప్రవర్తన, నిర్దిష్ట నేర్చుకొనే అశక్తత, ఆటిజం (స్పెక్ట్రమ్ అస్తవ్యస్తం) ఇ) (క్ర.సం. ఎ) నుండి డి) పై అశక్తతలు తప్ప ఏవైనా ప్రత్యేక లోపాలు (ఎదుగుదల అవకతవకలు, రక్త బలహీనతల కారణంగా కలిగే లోపాలు, హెమోఫిలియా, తలస్సీమియా, సికిల్ సెల్ రోగం, క్రానిక్ నరాల రోగాలు, మల్టిపుల్ స్క్లెరోసిస్, పార్కింగ్‌సన్ రోగం, మల్టీపుల్ వికలాంగతలు) ఈ సబ్ కేటగిరీలలో ఒకటి లేదా ఎక్కువగా వ్యక్తి(లు) అర్హత గల వారు లేనట్లయితే ఆ అవార్డులు ఇతర అదనపు సబ్ కేటగిరీలలోని వ్యక్తి(లు) ఇవ్వబడతాయి. ఉద్యోగం/స్వయం ఉపాధి/ఆరోగ్యం/క్రీడలు/కళ/సంస్కృతి/డ్రాయింగ్/పెయింటింగ్/సంగీతం వికలాంగత ఉన్న వ్యక్తుల సాధికారత సృజనాత్మక పని యొక్క ఏ ఇతర రకమైనా వగైరా) | 10 (ఎ) నుంచి (ఇ) ఐదు కేటగిరీలలో ఒక్కొక్క దానిలో 1 పురుషునికి 1 స్త్రీకి నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష |
| | **iii) శ్రేష్ట దివ్యాంగ బాల/బాలిక:** (RPwD చట్టం క్రింద నిర్దేశిత వికలాంగత యొక్క ఏ కేటగిరీలో అయినా) కళ & సంస్కృతి, డ్రాయింగ్, పెయింటింగ్, మ్యూజిక్ లేదా ఏ సృజనతో కూడిన పని అయినా వగైరా రంగాలలో (18 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న వికలాంగత ఉన్న పిల్లలు) | 2 (1 బాలునికి మరియు 1 బాలికకు) నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష ఒక్కొక్కరికి |
| 3 | దివ్యాంగజనులకు కార్యరత్ సర్వ శ్రేష్ట వ్యక్తి: | 1 అవార్డ్ నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష |
| 4 | దివ్యాంగత రంగంలో సర్వ శ్రేష్ట పునరావాస పేషేవర్ | 1 అవార్డ్ నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష |
| 5 | దివ్యాంగత రంగంలో సర్వ శ్రేష్ట అనుసంధానం/నూతన ఆవిష్కరణ/ఉత్పాద వికాసం | 1 అవార్డ్ నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష |

II) వికలాంగ బాధితులైన వ్యక్తుల సాధికారత అంకితమైన సంస్థలకు జాతీయ అవార్డ్‌లు

| క్ర.సం. | అవార్డ్ కేటగిరీ | అవార్డ్‌ల సంఖ్య (ఒక్కొక్క అవార్డ్‌కి ఒక సర్టిఫికెట్ మరియు ఒక షీల్డ్) |
|---|---|---|
| 1 | దివ్యాంగజన్ సశక్తికరణ్ హేతు సర్వశ్రేష్ట సంస్థాన్: (ప్రైవేట్ సంస్థ, NGO) | 1 సమగ్ర పునరావాస సర్వీస్‌ల ఏర్పాటుకు అవార్డ్ మరియు సమ్మిళిత విద్యకు 1 అవార్డ్ (సమ్మిళిత విద్యను పెంపొందింపచేసే లేదా సమకూర్చే సంస్థలకు) |
| 2 | దివ్యాంగజనులకు సర్వశ్రేష్ట నియోక్త: (ప్రభుత్వ సంస్థ/పబ్లిక్ సెక్టార్ సంస్థలు/స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు/ప్రైవేట్ సెక్టార్) | 1 అవార్డ్ |
| 3 | దివ్యాంగజనులకు సర్వశ్రేష్ట ప్లేస్‌మెంట్ ఏజెన్సీ: ప్రభుత్వం కాకుండా/రాష్ట్ర ప్రభుత్వం/స్థానిక సంస్థలు | 1 అవార్డ్ |
| 4 | సుగమ్య భారత్ అభియాన్ యొక్క కార్యన్‌వాయన్/బాధాముక్త వాతావర యొక్క సృజనలో సర్వశ్రేష్ట రాజ్యం/యుటి/జిల్లా | 1 అవార్డ్ |
| 5 | సర్వశ్రేష్ట సుగమ్య యాతాయత్ యొక& సాధన సూచనా మరియు సంచార ప్రోద్యోగిక్ ప్రభుత్వ/ప్రైవేట్ సంస్థ | 1 అవార్డ్ |
| 6 | దివ్యాంగజనుల అధికార అధినియం/UDID మరియు దివ్యాంగ సశక్తికరణ్‌కి అన్యయోజనలకే కార్యన్‌వాయన్‌లో సర్వశ్రేష్ట యుటి/జిల్లా | రాష్ట్రం/యుటికి 1 అవార్డ్ మరియు జిల్లాకు 1 అవార్డ్ |
| 7 | అపనే రాజ్య/యుటిలో దివ్యాంగజనులకు అధికార్ అధినియం కొరకు కార్యన్వయన్‌లో సర్వశ్రేష్ట ప్రదర్శన్ కన్‌వాలే రాజ్య దివ్యాంగజన్ ఆయుక్త | 1 అవార్డ్ |
| 8 | పునరావవాస సేవల కొరకు పేషేవర్ తయార్ కరన్‌వాలీ సర్వశ్రేష్ట సంస్థాన్ | 1 అవార్డ్ |

CBC 38117/11/0002/2425

వార్త

మిత్రులు, శ్రేయోభిలాషులు చూసినట్లుగా మనల్ని మనం తరచూ చూసుకోలేం.

-ఫ్రెడరిక్ లీ

# రాక్షసత్వానికి మించిన ఉన్మాదమిది

భారతదేశ సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళల రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా భద్రత విషయంలో విఫలమవుతున్నామేమోననిపిస్తున్నది. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్పున్నా చట్టాలు కానీ, ఏ అధికారులు కానీ తమను ఏమీ చేయలేవనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ, మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ప్రేమించలేదనే నెపంతో యువతులను గొంతు కోసి చంపేసంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ఒక చెంచు మహిళను కొందరు కిరాతకులు ఓ ఇంట్లో నిర్బంధించి వివస్త్రను చేసి శరీరంపై వాతలు పెట్టి కండ్లలో, మర్మాంగాలలో కారంపెట్టి చిత్రహింసలు పెట్టిన దారణ సంఘటన నిన్న గురువారం వెలుగు చూసింది. దాదాపు వారం రోజులుపైగా ఆమెను చిత్రహింసలు పెట్టినట్లు సమాచారం. ఆలస్యంగా పోలీసులకు ఈ సమాచారం అందడంతో నిందితులపై కేసు నమోదుచేసి బాధి తురాలిని ఆస్పత్రికి తరలించారు. మొన్న ఆరేళ్ల చిన్నారి పై ఒక కామాంధుడు పాశవికంగా అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటన కలవరం కలిగిస్తుంది. తల్లిపక్కన నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను ఆ కామాంధుడు అర్ధరాత్రి ఎత్తుకెళ్లాడు. మెలుకువ వచ్చి చూసేసరికి పక్కన ఉం డాల్సిన పెద్దకుమార్తె కన్పించకపోవడంతో చుట్టుపక్కల వారిని నిద్రలేపి సమాచారం ఇచ్చింది. సిసికెమెరాల్లో ఫుటేజిని పరిశీలించడంతో ఆ చిన్నారిని ఒకవ్యక్తి ఎత్తు కెళ్లినట్లు గుర్తించారు. మరుసటిరోజు ఉదయం ఆ పరి సరప్రాంతాల్లో ఉన్నపొదల్లో చిన్నారి విగత జీవిగా కన్పించింది. నిందితుడు ఆమెను శారీరకంగా హింసించిన ఆనవాళ్లు గుర్తించారు. కాళ్లు చేతులు విరిచినట్లు పాలిపోయి ఉన్నాయి. రక్తపు మడుగులో విగతజీవిగా కన్పించిన బిడ్డను చూసి తల్లిదండ్రులు విలవిల్లాడారు. ఈ అఘాయిత్యానికి పాల్పడిన ఆ రాక్షసుడు గొంతునులిమి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.నేరాన్ని అంగీకరించడంతో అరెస్టు చేసి జైలుకు పంపారు. మొన్న తెలంగాణాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన పోలీసు స్టేషన్లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మహిళను రివాల్వార్‌తో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో విచారణ అనంతరం ఆయనను అరెస్టు చేశారు. ఆ తరువాత ఉద్యోగం నుండి తొలగించారు. అంతకు ముందు విజయవాడలో నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణ సంఘటన జరిగింది. మానసిక వికలాంగురాలైన ఒక యువతిని ఇరుకుగదిలో బంధించి దాదాపు ముప్పై గంటలకుపైగా ముగ్గురు కిరాతకులు అత్యాచారం చేశారు. ఇక తానుపోతే తన పిల్లలకు దిక్కు ఉండదనే భయాందోళనతో పిల్లలను కూడా చంపి ఆత్మహత్యలకు పాల్పడుతున్న తల్లులు కూడా ఉన్నారు. దీనికితోడు కుల, మత వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరోకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు, కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. కుట్రపన్ని లక్షలాది రూపాయలు సుపారీలు ఇచ్చి తమ కుమార్తెల పసుపుకుంకుమలను తుడిచివేసేందుకు కూడా వెనుకాడడం లేదు.మొన్న ఆ మధ్య భువనగిరి జిల్లాలో జరిగిన సంఘటన కలవరపరుస్తున్నది. తన కుమార్తె తమ అభిష్టానికి వ్యతిరేకంగా ప్రేమించి పెళ్లి చేసుకోవడం నచ్చక హంతకుల ముఠాకు సుపారిఇచ్చి హత్యచేయించిన దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది.అది మొదటిదికాదు. చివరిది కూడా కాకపోవచ్చు. హైదరాబాద్ శివారులో గతంలో జరిగిన సంఘటనలు ఇప్పటికీ మరచిపోలేకపోతున్నారు. తమ కుమార్తె తమను ఎదిరించి కులాంతర వివాహం చేసుకుందన్న ఆ తండ్రి విచక్షణ మరిచి గొంతుకోసి హత్యచేశాడు. దాదాపు నాలుగేళ్ల క్రితం వివాహం జరిగినా, రెండేళ్ల వయసు ఉన్న కుమారుడు వారికి ఉన్నా, మరోకపక్క కుమార్తె నిండుగర్భిణి అని తెలిసినా అవన్ని విస్మరించి ఆనాటి పగతో మంచిచెడులు మరచి రాక్షసుడిగా మారి గొంతుకోసి నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. అలాగే మిర్యాలగూడ ఉదంతం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది.కులాంతర ప్రేమ పెళ్లిళ్లపై జరుగుతున్న ఈ అమానుషత్వంలో ఈ పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు వందమందికిపైగా హత్యలకు, ఆత్మహత్యలకు గురై ఉంటారని చెప్తున్నారు. ఇక తమ ప్రేమ వివాహాలకు పెద్దలు అంగీకరించకపోవడంతో ఎందరో యువతీయువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.అలాగే ప్రేమవివాహాల పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. కొన్ని సందర్భాల్లో మోసపోయిన యువతులు దగా చేసినవారి ఇంటి ముందు ధర్నాలు, నిరాహార దీక్షలు చేసినా, చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ఇక వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విష సంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసు రికార్డులే అద్దం పడుతున్నాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన షీటీమ్స్ కొంతమేరకు ఫలితాలు ఇస్తున్నాయి. కానీ అవి చాలావరకు నగరాలకే పరిమితమయ్యాయి. నిర్భయ చట్టంకూడా ఏమీచేయలేకపోతున్నది.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలుచేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరువళ్లువర్

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కాంటన్

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు

అక్రమాలకు పాల్పడి విద్యార్థుల నిరుద్యోగల జీవితాలతో ఆటలాడుకొనే అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడమే కాదు క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. లీకులకు పాల్పడితే జీవితకాలం జైళ్లలోనే మగ్గిపోవాల్సి వస్తుందనే భయం లీకు వీరులకు కలిగేలా చట్టాలను రూపొందించాలి. వారి ఫోటోలను పత్రికల్లో, టీవీల్లో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రజలకుజేయాలి. ప్రభుత్వం ఇంత కఠినంగా వ్యవహరించకపోతే డబ్బుతో ప్రశ్నాపత్రాలు సంపాదించి ర్యాంకులు, ఉద్యోగాలు దక్కించుకోవాలనే ఆశపడేవారికి, ప్రశ్నపత్రాలతో వ్యాపారం చేయాలనుకునేవారికి భయం ఉండదు.

దామెర్ల సాయిబాబ

అయ్యవారు ఏం చేస్తున్నారంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారని వెనుకటికి ఎవరో అన్నారట. అలా ఉంది పరీక్షల నిర్వహణలో పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన అత్యంత కీలకమైన పరీక్షల నిర్వహణలో ప్రభుత్వాలు ఘో రంగా విఫలమవుతున్నాయి. ఫలితంగా దేశంలో కోట్లాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న వేదన, టెన్షన్, ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. కోట్లాది రూపాయల ప్రజా ధనం వెచ్చించి ఎంతో పకడ్బందీగా, కట్టుదిట్టంగా లీకులు, కాపీయింగ్‌కు అవకాశం లేకుండా నిర్వహించాల్సిన పరీక్షలు కొందరు అధికారుల అసమర్థత, అవినీతి, అలక్ష్యంతో లక్ష లాదిమంది విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. జరగాల్సిన నష్టం జరిగిన తరువాతపరీక్షల అనంతరం కళ్లు తెరిచిన పాలకులు వాటిపై విచారణలు, దర్యాప్తులంటూ కొన్నిసార్లు కాలం గడపడం, మరికొన్ని సందర్భాల్లో పరీక్ష లను రద్దుచేసి మళ్లీ నిర్వహిస్తున్నారు. రాసిన పరీక్షలు మళ్లీ రాయాలంటే ఆ విద్యార్థులు ఎంతటి మానసిక సంక్షోభానికి గురవుతారో ఈపెద్దలు పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. ఏదోఒకసారి పొరపాటుతోనో, గ్రహపాటుతోనో జరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ మళ్లీమళ్లీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు చోటు చేసుకోవడం మాత్రం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడమే కాదు, బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠ. దేశంలో ఒకవైపు నీట్ పరీక్షాపత్రం లీకైందని, పలు అక్రమాలు జరిగాయని ఆరోపణలు దేశవ్యాప్తంగా దుమారం లేపుతున్న తరుణంలో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. మంగళవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజిసినెట్ (యూనివర్సిటీ ఆఫ్ గ్రాంట్స్ కమిషన్ జాతీయ అర్హత పరీక్ష)ను రద్దుచేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బుధవారం రాత్రి ప్రకటించింది. ఈ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ అవకతవకలపై దర్యాప్తుకోసం సిబిఐకి అప్పగించారు. యుజిసినెట్ పరీక్షను మంగళవారం మూడువందల పదిహేడు నగరాల్లో పన్నెండువందల ఐదు సెంటర్లలో తొమ్మిది లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. వారంతా మళ్లీ పరీక్షలు రాయాల్సివస్తున్నది. ఇక దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాలకు మే ఐదో తేదీన నిర్వహించిన నెట్-యుజి 2024 పరీక్షాపత్రాలు లీకయ్యాయని పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ తర్వాత జరుగుతున్న ప్రవేశపరీక్షలుఎంసెట్ కానీ, మరే ఇతర పరీక్షలతోపాటు వైద్యవిద్యకు నిర్వహించే నీట్ పరీక్షలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఒకటి, రెండు మార్కుల తేడాలతో ఎందరో విద్యార్థుల జీవితాలు తారుమారు అవుతాయి. ప్రధానంగా వైద్యవిద్య పేద,బడుగు వర్గాలకే కాదు ఎగువ మధ్యతరగతి వారికి కూడా అందని ద్రాక్షపండులాగా తయారైంది. వైద్యవిద్య వ్యాపారం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే ఈ పరీక్షలను ఎంతో పకడ్బందశాతం లీక్‌ప్రూఫ్‌గా, కాపీరహితంగా నిర్వహించలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. వైద్యవిద్యకు ఉన్న ప్రాముఖ్యతను, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అవకతవకలను అధిగమించే ధ్యేయంగా జాతీయస్థాయిలో ఒకే పరీక్షను నిర్వహించే విధంగా ఆ బాధ్యతను ఎన్‌టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)కు అప్పగించారు. కానీ ఈసారి నెట్ నిర్వ

ఒక్క మాట

హించిన పరీక్షల్లో 720కి వందశాతం 720 మార్కులు ఏకంగా అరవైఏడు మంది విద్యార్థులకు రావడంతో అనుమానాలు మొదలయ్యాయి. ఇలా అత్యధిక మార్కులు వచ్చినవారిలో ఎనిమిదిమంది ఒకే పరీక్షా కేంద్రంలో ఆరుగురు ఒకే గదిలో పరీక్ష రాయడంతో ఈ అనుమానాలకు బలం చేకూరింది. పరిపాలనాపరమైన ఇబ్బందుల వల్ల 1563 మంది విద్యార్థులకు పరీక్షా సమయం తగ్గిందని, అందుకు పరిహారంగా గ్రేస్‌మార్కులు కలిపినట్లు కమిటీ వెల్లడించడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా నిరసనలు,ఆందోళనలు మొదలయ్యాయి. సమయం తగ్గితే అదనంగా సమయం కేటాయించాలే కానీ మార్కులు ఎలా కలుపుతారనే ప్రశ్నకు జవాబులేకుండాపోయింది.లీకులు వాస్తవమేనంటూ ముందు రోజే తమకు నీట్ ప్రశ్నపత్రం అందిందని బీహార్‌లో అరెస్టయిన కొందరు విద్యార్థులు పోలీసుల ముందు అంగీకరించారు. ఈ లీకుల్లో కీలక సూత్రధారైన నిందితుడు ఒక్కొక్క విద్యార్థినుండి ముప్పయి రెండులక్షలు వసూల్ చేసినట్లు వెలుగుచూసింది. ఈ లీకులు అనేవి ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చింది కాదు. చివరిది కూడా కాకపోవచ్చు. ఎంసెట్ ఆరంభం నుంచి ప్రశ్నపత్రాల్లో తప్పులు, లీకులు, మామూలుగా మారిపోయాయి. బయటపడినప్పుడు తప్పని పరిస్థితుల్లో పరీక్షలు రద్దు చేయడం, తిరిగి పరీక్షలు పెట్టడం, నిందితులపై కేసులు పెట్టడం, ఆ తర్వాత మరిచిపోవడం కేసులను అటకెక్కించడం సర్వసాధారణమైపోయింది. ఇంజినీరింగ్‌కు కొంత డిమాండ్ తగ్గినా మెడికల్ సీట్లకు రానురాను డిమాండ్ పెరుగుతూనే ఉంది. తమ పిల్లలను డాక్టర్ చేయాలనేది తల్లిదండ్రులకు ఒక స్వప్నంగా మారిపోయింది. ఎనిమిదో తరగతి నుండే శిక్షణ ఇప్పించే తల్లిదండ్రులున్నారు. అప్పటి నుండి పిల్లలకు కూడా పండుగలు, పబ్బాలు శుభకార్యాలే కాదు, కుటుంబ సభ్యులు మరణించినా రాలేని పరిస్థితి. సర్వం పరీక్షలే ధ్యేయంగా చదువుతున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉన్నారు. మరోకపక్క మెడికల్‌పై ఉన్న మోజును సొమ్ము చేసుకునేందుకు ఏనాటి నుంచో కొన్ని ముఠాలు ఒకవ్యూహం ప్రకారం ప్రశ్నపత్రాలు సంపాదించడం, కాపీయింగ్‌కు పాల్పడడం లాంటివి జరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నోసార్లు లీకై కొందరిని అరెస్టు చేసినా సిఐడి సమగ్రంగా పరిశోధిస్తుందని చెప్పుకున్నా అన్నీ కాగితాలకే పరిమితమైయ్యాయి. ఏదిఏమైనా ఈ లీక్‌లతో మళ్లీ మళ్లీ పరీక్షలు రాయాల్సిరావడంతో తమ భవిష్యత్తు ఏమవుతుందోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న మానసిక వేదన, టెన్షన్ అంతాఇంతా కాదు. ప్రస్తుత నెట్ ప్రశ్నపత్రం లీకులో కూడా లక్షలాది రూపాయలు చేతులు మారినట్టు నిందితులే ఒప్పుకుంటున్నారు. కోట్లల్లో వ్యాపారం జరిగి ఉండవచ్చు. చదువుల తల్లి సరస్వతిదేవిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరడం, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. ప్రశ్నపత్రాలు లీకై బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబును కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా ఉన్నతస్థాయికి వెళ్లిపోతుంటే సంవత్సరాల తరబడి కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో వెనుకబడిపోతున్నారు. నిత్యం అధ్యయనాలతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సినవిద్యావిధానం డబ్బుతో కొనుక్కునే అంగడి సరుకుగా మార్చడం అత్యంత విచారకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను, రెసిడెన్షియల్ కాలేజీలను దళారులను మరెవరినో నిందించి ప్రయోజనం ఉండదు. విద్యను, ఉద్యోగాలను వ్యాపార వస్తువులుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకొనే అవకాశం కల్పించిన ప్రభుత్వాలనే నిందించాలి. తప్పుపట్టాలి. అధికారంలో ఎవరు ఉన్నా తమచేష్టలు,మాటలమంత్రాలతో,విన్యాసాలతో పాలకులను మెప్పించగల సామర్థ్యం కొందరి అధికారుల్లో ఉంది.వారికి కొందరు విద్యావ్యాపారవేత్తల అండదండలున్నాయి. ఇప్పుడు ఈ రెండు సంఘటనలు కేంద్రప్రభుత్వ ప్రతిష్టకు మచ్చతెచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి లీకేజీలు బయటపడినప్పుడు సంబంధిత మంత్రులు రాజీనామా చేసిన సందర్భాలున్నాయి.గతంలో ఒకసారి ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాలు లీక్‌కు సంబంధించి అప్పటి విద్యాశాఖమంత్రి ముద్దుకృష్ణమనాయుడు రాజీనామా చేశారు. మరొకసారి పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అప్పటి మంత్రి రామచందర్‌రావును తప్పించారు.కానీ ఈ పరీక్షల నిర్వాకంలో కీలకపాత్ర వహించే అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడంలేదు.ఈ అక్రమాలకు పాల్పడి విద్యార్థుల, నిరుద్యోగల జీవితాలతో ఆటలాడుకొనే అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడమే కాదు క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. లీకులకు పాల్పడితే జీవితకాలం జైళ్లలోనే మగ్గిపోవాల్సివస్తుందనే భయం లీకు వీరులకు కలిగేలా చట్టాలను రూపొందించాలి. వారి ఫోటోలను పత్రికల్లో, టీవీల్లో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రజలకు తెలిజేయాలి. ప్రభుత్వం ఇంత కఠినంగా వ్యవహరించకపోతే డబ్బుతో ప్రశ్నపత్రాలు సంపాదించి ర్యాంకులు, ఉద్యోగాలు దక్కించుకోవాలని ఆశపడేవారికి, ప్రశ్నపత్రాలతో వ్యాపారం చేయాలనుకునేవారికి భయం ఉండదు. ఇలాగే ఈ నిర్వాకం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంటుంది. ●

# ఇవిఎంల విషయంలో శషభిషలు దేనికి?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఎన్నికల తేదీ ప్రకటన వెలువడిన నాటి నుండి ఫలితాలు వెల్లడయ్యేంత వరకు, మరో రెండు, మూడు నెలల వరకు ఇవిఎంలపై పలు అనుమానాలు వెల్లడవుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఎలెన్‌మాస్క్ ఎక్స్‌లో ఇవిఎంలపై చేసిన ప్రకటనతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా దుమారం చెలరేగింది. అయితే ఆయన ప్రస్తావించింది. మనదేశంలోని ఇవిఎంలను గురించి మాత్రం కాదు. మనదేశంలో అన్ని జాతీయ, ప్రాంతీయ స్థాయి రాజకీయ పార్టీలు ఏదో ఒక సందర్భంలో ఇవిఎంలపై స్పష్టమైన అనుమానాలు, అపనమ్మకాన్ని వ్యక్తం చేసినవే. గతంలో బిజెపి, కాంగ్రెస్ టిడిపి, బిఆర్‌ఎస్, వామపక్షాల నేతలు ఇవిఎంలపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ మొదలుకొని చంద్రబాబు వరకు వారూవీరూ అనితేడా లేదు. అందరూ ఇవిఎంలపై తప్పుపట్టినవారే. ఎలెన్‌మాక్స్ మొదలుకొని ఇతర ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ నిపుణులు పలు సందర్భాల్లో ఇవిఎంలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా, కౌంటర్ సాఫ్ట్‌వేర్ ద్వారా హ్యాక్ చేయవచ్చునని సాంకేతికంగా అది సాధ్యమేనని అంటున్నారు. ఈ ఇవిఎంలు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఆధారంగా రూపొందలేదు. బ్లూటూత్ ఆధారంగా, లేదా ఏ ఇతర రిమోట్ కంట్రోల్ డివైజ్ ఆధారంగా ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేం. ఇది క్యాలిక్యులేటర్ వేల పనిచేసే ఎలక్ట్రికల్ సర్క్యూట్ ఆధారంగా పనిచేసే ఎలక్ట్రానిక్ పరికరం. ఛార్జీ చేయబడిన బ్యాటరీ ఆధారంగా ఇవిఎంలలో విద్యుత్ ప్రవహించి పనిచేసే యంత్రం. దీనిని దూరం నుంచి గానీ, దగ్గర నుంచి గానీ రిమోట్‌ను లేదా సెల్‌ఫోన్ వంటి పరికరాలతో హ్యాక్ చేయలేం.ఏ సాఫ్ట్‌వేర్ దీనిముందు పనిచేయదు. దాదాపు ఈసిఎల్ కంపెనీ వాదనలతో ఎన్నికల సంఘం ఏకీభవించింది. ఇవిఎంలను ఏ విధంగా కూడా హ్యాక్ చేసి ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేం అని బలంగా నమ్ముతుంది. రోజురోజుకు శాస్త్ర, సాంకేతిక రంగంలో అనూహ్య మార్పులు జరుగుతున్నాయి. కలలో కూడా అసాధ్యం అనుకున్నవి, ఆచరణ



లో సుసాధ్యం అవుతున్నాయి. కనుక ప్రజాస్వామ్య దేశాలలో పలు రాజకీయ పార్టీలు, పార్టీనేతలకు పలు అనుమానాలు ఉన్నప్పుడు ఇవిఎంలను కొనసాగించడం ఎందుకు? పాత బ్యాలెట్ పత్రాల ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలి అంటున్నారు. దీనికితోడు ఆర్థికంగా, సాంకేతికంగా మన కన్నా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా, ఇతర యూరోపియన్ దేశాలు ఇవిఎం లాంటి యంత్రాల జోలికిపోకుండా బ్యాలెట్ బాక్సులనే ఉపయోగిస్తున్నారు.కనుక మనం కూడా అనుమానాలకు తావులేకుండా బ్యాలెట్ పత్రాలనే ఉపయోగించడం మేలు అంటున్నారు. చదువుకున్న వారికి, కొందరు సాంకేతిక నిపుణులకు అనుమానాలు ఉన్నప్పుడు ఇవిఎం లాంటి మెషన్లను ఎందుకు ఉపయోగించాలి? కేరళ రాష్ట్రంలో ఒక గుర్తుపై మీట నొక్కితే వేరే గుర్తుకు ఓటుపడినట్లు పోలింగ్ బూత్‌లో ఈ విషయంలో గొడవ జరిగినట్లు గతంలో రెండు, మూడుసార్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అలాంటప్పుడు పాత బ్యాలెట్ పేపర్లతో ఓట్లు వేస్తేసరి అంటున్నారు. భారత ఎన్నికలసంఘం అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో 1951 నుంచి2024 వరకు అనేక ఎన్నికలను అతి సమర్థవంతంగా క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించి, ఇరుగుపొరుగు దేశాలతోపాటు, ప్రపంచదేశాల్లో మంచి పేరు ప్రతిష్టలు పొందింది. కనుక ఎన్నికల సంఘం అనవసరంగా ప్రిస్టేజ్‌కి పోకుండా ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయానికి విలువ ఇవ్వడం ఏ వ్యక్తికైనా, వ్యవస్థలకైనా తప్పనిసరి. కనుక భారత ఎన్నికల సంఘం తలుచుకుంటే ఈ సమస్యను ఒకగంటలో పరిష్కరించవచ్చు.ఎంపిక చేసిన అధికార, విపక్షనేతల, జాతీయ విదేశీ, మీడియా సమక్షంలో సాంకేతిక నిపుణులు కోరిన ఇవిఎంలను ఇచ్చి పరీక్షించిన తరువాత సాంకేతికంగా ఫలితాలను మార్చగలిగేలా సాంకేతిక నిపుణులకు అవకాశం ఇచ్చి వారు చేసిన ఆరోపణలను రుజువు చేయమని ఛాలెంజ్ విసరాలి. వారు రుజువు చేయగలిగితే భవిష్యత్తులో ఇవిఎంలకు బదులు బ్యాలెట్ బాక్సులను ఉపయోగించాలి. హాకర్లు విఫలమైతే ఇవిఎంలను తిరిగి కొనసాగించాలి. దీనితో 'సీతమ్మ తల్లి' వలే అపవాదులను ఎదుర్కొని, భారత ఎన్నికల సంఘం అగ్నిపరీక్షకు తలొగ్గి పునీతగా విజయ గర్వంతో తలెత్తుకొని నిటారుగా నిలబడుతుంది. సాంకేతిక లోపాలుంటే సవరించుకుంటుంది. ఎన్నికల సంఘానికి పోయేదేమీ లేదు. ప్రతీదీ పారదర్శకంగా ఉండటం అన్నివిధాల మేలు. ●

# ప్రజావాక్కు



## విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

భారతదేశంలో ఉన్న పేదపిల్లలందరికీ అన్నిప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించి వారందరి నుంచి ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా విద్యను బోధించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని 2009వ సంవత్సరంలో రూపొందించింది. ప్రస్తుతం ఈ చట్టం తెలంగాణ రాష్ట్రంలో అమలుకావడం లేదు. ప్రస్తుతం అన్నిప్రైవేట్ స్కూళ్లలో విద్యావిధానంమొత్తం వ్యాపారంగామారింది.ప్రతిసంవత్సరం పాఠశాల యాజమాన్యం వారు వారి ఇష్టానుసారం ఫీజులను పెంచి లాభాలను పొందుతూకూడానాణ్యమైన విద్యనువిద్యార్థులకు అందించడం లేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వమైన విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో వెంటనే అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామ

## రైల్వే ప్రమాదాలను నివారించాలి

ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎంతో ప్రాముఖ్యత గల జంక్షన్. స్థానిక లోకల్ స్టేషన్లు ఉన్న రిజర్వేషన్ చేసేవారు, జనరల్ క్లాస్ ప్రయాణీకులు చాలాహెచ్చుగా ఉంటారు. ప్లాట్‌ఫారంలో దాదాపు మొత్తం ప్రదేశం నిండిపోతుంది. స్లీపర్ క్లాస్ వెయిటింగ్ రూంప్రదేశం ఒకచిన్న స్టేషన్‌గామాదిరిగా ఉంది. జనరల్ వెయిటింగ్ రూం కూడా విశాలంగాలేదు.అధిక రద్దీ వల్ల జరగబోయే నష్టాలుతెలిసినవే.స్టేషన్ సూపరింటెండెంట్ వారిస్థాయిలో లేకపోయినా జనరల్ మేనేజర్ స్థాయిలో ప్రత్యామ్నయం కోసం రైల్వేశాఖకి చేసిన ప్రయత్నాలను వేగవంతం చేస్తే, ప్రయాణీకుల రక్షణతోపాటు ఆదాయం కూడా పెరుగుతుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## మాతృభాషకు పెద్దపీటవేయాలి

ప్రాచీన హోదాగా గుర్తింపు పొందిన తెలుగు భాషను తెలంగాణరాజధానిలో మాట్లాడేవారేకరవయ్యారు. నామఫలకాలు,వాణిజ్య,వ్యాపార కేంద్రాలు,ఆంగ్లంలోనే పెద్దపెద్దఅక్షరాలతో నిండిఉండడం,తల్లిభాషను ఓమూల రాసి ఉండడం జీర్ణించుకోలేకున్నాం. మాతృభాషకు పెద్దపీట వేసేభాగంలో రెండుతెలుగురాష్ట్రాల్లో70శాతం తెలుగును ఉపయోగించే విధంగా చట్టంతేవాలి. ఉల్లంఘించిన వారిని కఠినంగా శిక్షించాలి.

-ఆర్ వెంకటేష్‌చరన్, బెంగళూరు

## క్షేత్రస్థాయి పరిశీలన అవశ్యం!

రాష్ట్రంలోకొత్తగా కొలువు తీరినపలువురు మంత్రులు తమతమ శాఖల అధికారులకు పాలనాపరమైన అంశాలపై ఆదేశాలు జారీచేస్తున్నారు. అయితే ఆదేశాలతో తమ కర్తవ్యం అయిపోయిందనుకుంటే భంగపాటు తప్పదు. ముఖ్యమంత్రిలా క్షేత్రస్థాయి పర్యటనలుచేస్తూ వాస్తవ పరిస్థితిని మదింపు చేసుకోవాలి. అధికారులు ఇచ్చే సమాచారాన్ని వాస్తవ పరిస్థితిని తరచు తనిఖీలు చేయాలి.ప్రజలు విన్నూతమైన,వేగవంతమైన పాలన కోరుకుంటున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రులు పాలన సామర్థ్యం కనబరచాలి. కుంటిసాకులు, సంజాయిషీలకు కాలం చెల్లింది. మంత్రులు ఆ విషయం గుర్తెరిగి ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వరికి మద్దతు నామమాత్రమే

కేంద్రం 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను పెంచింది. జాతీయ సగటు వ్యయం ఆధారంగా పంటల సాగు ఖర్చుకు ఒకటిన్నర రెట్లుఎక్కువ ఆదాయం రైతుకు అందాలనే విధానానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది.పెరిగిన మద్దతు ధర ఆయా పంటలకు రూ.117 నుంచి రూ.983 వరకు ఉంది. వరి మద్దతు ధర క్వింటాల్ రూ. 3వేలు,పత్తికి రూ.8వేలు వరకు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.అయితే వరిమద్దతు ధరను రూ.117 నామమాత్రంగా పెంచి రూ.2,300 చేశారు. మద్దతు ధరల విషయమై కేంద్రం పునరాలోచన చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు వైద్యవిద్య ప్రవేశాలకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించిన నీట్ యూజిసి 2024 పరీక్షలో అవకతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 4న వెలువడిన నీట్‌ఫలితాలు దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులనుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ని నిర్ణయించే నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు సంబంధించి నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిగేలా గౌరవ భారత రాష్ట్రపతివారు జోక్యం చేసుకుని బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలి.

-గొనప అప్పన్న విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కరవులను తరిమికొట్టడం సాధ్యమేనా?

డి.జయరామ్

సుమారు 800 కోట్ల ప్రజల ఆహార అవసరాలు, భద్రత, శ్రేయస్సు, ఆరోగ్యం, జీవనోపాధి లాంటి ప్రతీ అభివృద్ధి అంశాలు సారవంతమైన భూములపైనే ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలతోపాటు మనిషి స్వయం కృతాపరాధం వలన భూమి మీద కరవులు, నేల, ఎడారీకరణ ఎక్కువవుతుంది. ఒక ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పంటల ఉత్పత్తి తగ్గే స్థితిని కరవు అని, సారవంతమైన భూమిలో ఏరకమైన పంటలూ పండే వీలు లేకపోవడాన్ని ఎడారీకరణ అని అంటారు. ఈ రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి.ఈ రెండింటికి నేలక్షీణత ఒకకారణం.ఐక్యరాజ్య సమితి సమాచారం ప్రకారం గతదశాబ్దకాలంలో ఎడారీకరణ తీవ్రత 35 రెట్లుపెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిసెకనుకు సుమారు నాలుగు ఫుట్‌బాల్ మైదానాల విస్తీర్ణంలో సారవంతమైన భూమి క్షీణించబడుతుంది. 2040 సంవత్సరం నాటికి 25 శాతం పిల్లలు నీటి కరవును ఎదుర్కోబోతారు. 2050 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం ప్రజలు కరవులకే లోనవుతారు. మనదేశంలో 2015 నుండి 2019 మధ్యలో 30.51 మి.హె నేల క్షీణించింది. 2015 లో 4.42శాతంగా ఉన్న క్షీణత 2019 నాటికి9.45 శాతానికి పెరిగింది.25 అక్టోబర్ 2023నాటికి 25.1కోట్ల మంది భూమి క్షీణత బారినపడ్డారు. నీతి అయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 12 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం (నిమిషానికి హెక్టార్లు) కరవులు, ఎడారీకరణ కారణంగా నష్టపోతున్నాయి. దీనివలన నిమిషానికి ఇరవై మిలియన్ టన్నుల ధాన్యం కోల్పోయినట్లే. దేశవ్యాప్తంగా చూస్తే రాజస్థాన్లో 21.23 హెక్టార్ల భూమి ఎడారిగా మారగ, మహారాష్ట్ర గుజరాత్‌లో వరుసగా 14.3 మి.హె, 1.02 మి.హెభూమి క్షీణించింది. మన దేశంలో 21 శాతం ప్రాంతంలో యేటా 700 మి.మీ కంటే తక్కువ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రాంతాలు కరవు ప్రాంతాలుగా మారుతున్నాయి. మొత్తం కరవు ప్రదేశంలో విపరీతమైన కరవుగల ప్రాంతం దాదాపు 12శాతంగా ఉంది. గుజరాత్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, వాయువ్య మధ్యప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్లు ఇందులో ఉన్నాయి. తీవ్రమైన కరవు నలభైరెండు శాతంవిస్తరించి ఉంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ,మహారాష్ట్రలోని మరాఠ్‌వాడా విదర్భలోని కొన్ని ప్రాంతాలున్నాయి. దాదాపు నలభైఆరు శాతానికిపైగా మితమైన కరవుఉంది.ఉత్తరమధ్యప్రదేశ్, చోటా నాగ్‌పూర్, ఒడిశా, జమ్మూకాశ్మీర్, తూర్పు తమిళనాడులు ఇందులోకి వస్తాయి. దీని ప్రకారం దేశంలో భూసారక్షీణత, ఎడారీకరణ సుమారు 97.84 మిలియన్ హెక్టార్లుగా తేలింది.పర్యావరణ అటవీవాతావరణ మార్పులమంత్రిత్వశాఖ డేటాప్రకారం మనదేశం తనభూమిలో దాదాపు 32 శాతం క్షీణత, 25 శాతం ఎడారీకరణకు గురవుతోందని తెలిపింది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయరంగం కుదేలైపోతోంది.భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకుగాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది. రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. 2003 నుండి 2011 మధ్యలో అత్యధికంగా 1.8 మిలియన్ హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది.ఆంధ్రప్రదేశ్ 14.35 శాతం, తెలంగాణలో31.40 శాతం, భూములు నిరుపయోగంగా మారాయి. ఎపిలో అనంతపురం జిల్లా, తెలంగాణలో ఉమ్మడినల్గొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది. 1.6 బిలియన్ హెక్టార్ల పంటభూమి క్షీణత అనేది 3.2బిలియన్ల ప్రజల మీద ప్రభావం చూపుతుంది. 2050సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో మూడొంతులమంది కరవులకు లోనవుతారని తెలిపింది. 4.8 నుండి 5.7 బిలియన్ల మంది ప్రజలు యేటా ఒక నెలపాటు నీటి కొరతను ఎదుర్కొంటారు. నీటి కొరత క్షీణిస్తున్న పంట ఉత్పాదకత, సముద్ర మట్టం పెరుగుదల, అధిక జనాభావంటి ఇతర అంశాలతోపాటు కరవుకారణంగా 2050నాటికి 216 మిలియన్ల మంది ప్రజలు వలస వెళ్లవలసి వస్తుందని తెలిపింది.ఇది ఆహార అభద్రత,నీటికొరత, అనారోగ్యాలతోపాటు పేదరికం,నిరుద్యోగానికి దారితీస్తాయి. ఇవిప్రజల్లో ఆర్థికఅసమానతలను పెంచుతాయి.చాలా మంది వలసపోతారు. జీవవైవిధ్యం, నీటి వనరులు, వృక్షసంపదకు నష్టం కలిగిస్తుంది. 2040నాటికి ఆహార ధరలు 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుంది.నేటికీ ప్రపంచంలో 115 దేశాలు భూపునరుద్ధరణలో నిమగ్నమయ్యాయి. ఒక మిలియన్ హెక్టార్ల నేలఅటవీ నిర్మూలనను పునరుద్ధరణచేశారు. ఇక మన దేశంలో 1988 నాటి జాతీయ అటవీ విధానం లక్ష్యంగా మొక్కలను నాటడం,అడవుల విస్తీర్ణంపెంపుద్వారా ఎడారీకరణను ఎదుర్కోవడం జరుగుతోంది. 2021 నుండి 2022మధ్య 18.94 మి.హెక్టార్ల అటవీపెంపకం జరిగింది. సాధారణ అడవులతోపాటు మడఅడవులనూ కాపాడాలి.కొత్తగా మొక్కలను పెంచాలి.నీటి వనరులను సంరక్షించాలి. ●

# 49కి చేరిన కల్తీసారా మృతులు



**చెన్నై,జూన్ 21 :** తమిళనాడులో కల్తీసారా బారిన పడి మృత్యువాత పడుతున్న వారి సంఖ్యక్రమంగా పెరుగుతోంది. కళ్లకురిచ్చి జిల్లా కరుణాపురం కల్తీసారా ఘటనలో 49 మంది మృతి చెందారు. 25 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని చెబుతున్నారు. పలు ఆసుపత్రుల్లో 115 మంది చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. కల్తీసారా ప్రభావంతో కొందరికి కిడ్నీలు, ఇతర అవయవాలు విఫలమవడంతో నిపుణులైన వైద్యులను రంగంలోకి దింపారు. విళుపురం, తిరువ ణ్ణామలై, తిరుచ్చి,సేలం తదితర జిల్లాల పరిధి లోని వైద్యకళాశాల వైద్యుల్ని తీసుకొచ్చి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు కుటుంబం పెద్దలను కల్తీ సారా బలితీసుకోవడంతో కరుణాపురం చుట్టుపక్కల గ్రామాల్లో రోదను మిన్నంటుతు న్నాయి. నిరసనలు పెల్లుబుకుతుండటంలో శాంతి భద్రతలు అదుపు తప్పకుండా రాష్ట్ర ప్రభు త్వం 1,000 మంది పోలీసుల్ని రంగంలోకి దించింది.

**అంత్యక్రియలకు వెళ్లి మద్యపానం :** కరుణాపురంలో ఓ వ్యక్తి అత్యక్రియలకు వెళ్లిన వారు అక్కడ అందుబాలుటో ఉన్న సారాను తాగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వారిలోనే కొందరు మృత్యువాతపడి, మరికొందరు బాధితులుగా మారి ఆసుపత్రుల్లో ఉన్నారు. కల్తీసారా కలిపిన మిథనాల్ కారణం గానే ఈ మరణాలు సంభవిస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. దర్యాప్తును సీబీసీఐడీకి అప్పగించి, మద్రాస్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ జరిపించేందుకు ఏక సభ్య కమిటీని ఏర్పాటు చేసింది. కళ్లకురిచ్చి కలెక్టర్‌ను బదిలీ చేయగా ఎస్పీని సస్పెండ్ చేశారు. మరో 9 మంది ఉన్నదికారుల్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. మిథనాల్‌తో సారా అమ్ముతున్న విక్రయదారుల్ని అరెస్టుచేస్తున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ మృతులకుటుంబాలకు రూ.10లక్షలు, చికిత్స పొందుతున్న వారికి రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. కల్తీసారా వ్యవహారంపై విచారణ జరపాలని మద్రాస్ హైకోర్టులో రెండు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. కళ్లకురిచ్చి మరణాలపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నిన్న తమిళనాడు అసెంబ్లీలో సంతాపం పాటించారు. గవర్నర్ ఆర్‌ఎన్.రవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 22న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది.

# మహేశ్‌రౌత్‌కు రెండు వారాల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జూన్ 21:** ఎల్గార్ పరిషద్-మావోయిస్టు సంబంధాల కేసులో నిందితుడైన మానవ హక్కుల కార్యకర్త మహేశ్‌రౌత్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం రెండు వారాల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. మహేశ్‌రౌత్



తన బామ్మ అంత్యక్రియల తర్వాత జరిగే కార్యక్రమాలకు హాజరయ్యేందుకు గాను సుప్రీంకోర్టు ఈ వెసులుబాటు కల్పించింది. న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, ఎస్‌విఎన్ భట్టిలతో కూడిన వెకేషన్ బెంచ్.. నిందితుడు రౌత్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తూ ఈ నెల 26 నుంచి ఈ తాత్కాలిక బెయిల్ అమలులోకి వస్తుందని, వచ్చే నెల 10న కోర్టు ఎదుట లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో నిందితుడైన మహేశ్‌రౌత్ తన బామ్మ కర్మకాండ కార్యక్రమాలు ఈ నెల 29-30, జూలై 5-6 తేదీల్లో జరగనున్నాయని, ఆ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు తాత్కాలిక బెయిల్ కోరుతూ దాఖలు చేసుకున్న దరఖాస్తును పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు బెంచ్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిందితుడు మహేశ్‌రౌత్ ఈ నెల 26న జైలు నుంచి విడుదల కావాలని, అలాగే రెండు వారాల వ్యవధి పూర్తి కాగానే వచ్చే నెల 10న కోర్టులో లొంగిపోవాలని పేర్కొన్నారు.



బంగ్లా ప్రధాని షేక్ హసీనా శుక్రవారం ఢిల్లీ వచ్చిన దృశ్యం

# ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు

## ట్రయల్‌కోర్టు బెయిల్‌పై స్టే ఇచ్చిన హైకోర్టు సింగిల్ బెంచ్

**న్యూఢిల్లీ, జూన్ 21:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురయింది. ఈకేసులో ఆయనకు సాధారణ బెయిల్ మంజూరుచేస్తూ ట్రయల్‌కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఢిల్లీ హైకోర్టు నిలిపివేసింది. తమ నిర్ణయాన్ని ఈనెల 25వ తేదీ వెల్లడిస్తామని హైకోర్టు సింగిల్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ సుధీర్‌కుమార్‌జైన్ ప్రకటించారు. అప్పటివరకూ దిగువకోర్టు బెయిల్‌పై స్టే ఉత్తర్వులిస్తున్నట్లు సింగిల్‌జడ్జి హైకోర్టు బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు ముందురోజు సాయంత్రమే రెగ్యులర్ బెయిల్ లభించింది. లక్ష వ్యక్తిగత బాండు సమర్పించిన తర్వాత ఆయన్ను విడుదలచేయవచ్చని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణకు ఆటంకం కలిగించకూడదని సాక్షుల్ని ప్రభావితం చేయకూడదని కేజ్రీవాల్‌పై ఆంక్షలు విధించారు. ఎప్పుడు అవసరం అయినా కోర్టుకు హాజరయి విచారణకు సహకరించాలని ఆదేశించారు. ఈ తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేయడానికి వీలుగా 48 గంటలపాటు పక్కనపెట్టాలని ఈడీచేసిన వినతిని ట్రయల్‌కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఆయన జైలునుంచి విడుదలకావాల్సి ఉండగా ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. ట్రయల్‌కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. బెయిల్‌ను వ్యతిరేకించేందుకు మాకు సరైనఅవకాశం రాలేదని, వెకేషన్‌కోర్టు మా వాదనలు వినిపించేందుకు సరైన సమయం ఇవ్వలేదని ఈడీ తరఫున అసిస్టెంట్ జనరల్ ఎస్వీరాజు తన వాదనలు వినిపించారు. ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై స్టే విధించి తమ పిటిషన్‌పై అత్యవసర విచారణచేపట్టాలని అభ్యర్థించారు. దీనిపై శుక్రవారమే విచారిస్తామని, అప్పటివరకూ ట్రయల్ కోర్టు బెయిల్ ఉత్తర్వులను అమలు చేయవద్దని ఆదేశాలు జారీచేసింది. దీనితో కేజ్రీవాల్‌ప్రస్తుతానికి జైలునుంచి విడుదలయ్యే అవకాశం లేకుండాపోయింది. ఎఎస్‌జి రాజు తన వాదనలు వినిపిస్తూ ఈడీ ఇప్పటికే ఆప్ లిక్కర్ కుంభకోణంలో వచ్చిన ముడుపులను గోవా అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిందని, 45 కోట్లువాడినట్లు ఆధారాలు కూడా చూపించామని తెలిపారు. అయితే దిగువకోర్టు వీటిని కొట్టివేసిం



దని,100 కోట్లు కిక్‌బ్యాక్స్ డిమాండ్‌పైనా కూడా పిటిషన్ కొట్టివేసిందని చెప్పారు. రాజ్యాంగ పదవిలో ఉంటే బెయిల్‌కు అర్హత ఉన్నట్లేనా దీన్ని బట్టిప్రనతి మంత్రి కూడా బెయిల్ ఇచ్చే పరిస్థితి వస్తుందని, ఇకపై ఇలాంటి పరిస్థితి రాకుండా ఇలాంటి ఉత్తర్వులు రాకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఉందని రాజు తెలిపారు. కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్‌మను సింఘ్వి మాట్లాడుతూ ఒక్కపైసాను కూడా గుర్తించి నట్లు ఆధారాలు చూపించలేక పోయారన్నారు. ఈడీ వైఖరి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, నిందితుడిని ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలులేకుండా నిరంతరం జైలులో ఉంచకూడదని వాదించారు. వండర్‌లాండ్‌లో గ్రహాంతర వాసులున్నట్లుగా ఈడీ తన సొంత వక్రబుద్ధితో వెళుతోందన్నారు. ఈడీ తన వాదనలోని ప్రతి అంశాన్ని కూడా పక్షపాతంతోనే చూస్తోందని ఆవైఖరే దిక్కుమాలినదని వాదించారు. ఢిల్లీ సీఎం తరపున వాదించిన సీనియర్ న్యాయవాది విక్రమ్‌చౌదరి మాట్లాడుతూ ఈడీ వైఖరి అత్యంత తీవ్రంగా ఉన్నదని, ఈడీ ప్రస్తావించిన అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకున్న తర్వాతనే ట్రయల్‌కోర్టు బెయిల్ మంజూరు చేసిందని గుర్తుచేసారు.

**వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కాకుండానే అప్పీలుకు ఎలా వెళ్తారు?:** కాగా ఢిల్లీ ట్రయల్‌కోర్టు ఇచ్చినబెయిల్ ఉత్తర్వులు ఇంకా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కాకుండానే ఈడీ అధికారులు ఎలా సవాల్ చేస్తారని ప్రశ్నించారు. ట్రయల్‌కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కాకుండానే అప్పీలుచేసారని ఇది ఎలా సాధ్యమని, పూర్తి నియంతృత్వంతో హద్దులు దాటి వ్యవహరిస్తున్నారని కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ ఆరోపించారు. సీఎం స్థాయిలో ఉన్న కేజ్రీవాల్‌ను ఉగ్రవాదిలాచూస్తున్నారని, హైకోర్టు న్యాయం చేస్తుందనే ఆశిస్తున్నట్లు తెలిపారు.

# యుఎఇ చారిత్రక నిర్ణయం

## అత్యాచారం, వివాహేతర బంధాల కేసుల్లో అబార్షన్లకు ఓకే

**అబుదబి, జూన్ 21:** మహిళకు సంబంధించి కఠిన చట్టాలను అమలుచేసే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ఈ మధ్య వారికి కొన్ని సడలింపులు కల్పిస్తోంది. మహిళల హక్కులు, వారి సాధికారత కోసం పలు సంస్కరణలు తీసుకొస్తూ లింగ సమానత్వం దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఆ దేశం గర్భవిచ్ఛిత్తిపై చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అత్యాచారం, అక్రమ సంబంధం వంటి కేసుల్లో అబార్షన్లకు అనుమతించేందుకు ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు యుఎఇ అధికారిక మీడియా సంస్థ 'ది నేషనల్' కథనం వెల్లడించింది.

ఈ తీర్మానం ప్రకారం అత్యాచారం లేదా వివాహేతర సంబంధం వల్ల మహిళలు గర్భం దాల్చితే దాన్ని తొలగించుకునేందుకు అనుమతి లభిస్తుంది. అత్యాచార ఘటనను లేదా అక్రమ సంబంధంతో గర్భం దాల్చిన విషయాన్ని బాధితులు



తక్షణమే అధికారులకు చెప్పాలి. దాన్ని నిరూపించే నివేదికను పబ్లిక్ ప్రాసిక్యూషన్ నుంచి తీసుకురావాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 120 రోజుల్లోపు గర్భాన్ని మాత్రమే తొలగించేందుకు అనుమతి కల్పించారు. అది కూడా మహిళ ప్రాణానికి ఎలాంటి ముప్పు రాదని నిర్ధారించిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కాగా యుఎఇలో కనీసం సంవత్సరం నుంచి ఉంటున్న మహిళలకు మాత్రమే ఈ కొత్త నిబంధనలు వర్తించనున్నాయి.

'అత్యాచారం, అక్రమ సంబంధం వంటి కేసుల్లో దోషులను శిక్షించేందుకు అనేక చట్టాలు ఉన్నాయి. ఈ నేరాల వల్ల మహిళలకు ఎదురయ్యే గర్భధారణ సమస్యను పరిష్కరించేందుకు చట్టాలు కావాలి. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని యుఎఇ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీనిపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత ఈ కొత్త నిబంధనలు అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం యుఎఇ చట్టాల ప్రకారం.. అత్యాచార కేసుల్లో దోషిగా తేలితే జీవితఖైదు విధిస్తారు. అదే బాధితురాలు 18 యేళ్లలోపు అమ్మాయి లేదా దివ్యాంగురాలైతే నేరస్థులకు మరణశిక్ష వేస్తారు.

# మరో సమరానికి సిఇసి కసరత్తు

## జమ్మూకాశ్మీర్ సహా 3 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు



**న్యూఢిల్లీ, జూన్ 21:** జమ్మూకశ్మీర్‌తో పాటు హర్యానా, ఝార్ఖండ్, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు మొదలుపెట్టింది. ఆగస్టు 20 నాటికి ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తి చేసి తుది జాబితాను ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంత ప్రధాన ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా అవసరమైనచోట కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ జూన్ 25 నుంచి ప్రారంభమవుతుందని ఇసి వెల్లడించింది. జులై 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. జులై 25న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటిస్తామని, ఆగస్టు 9 వరకు అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 20న తుది జాబితా విడుదల చేస్తామని పేర్కొంది. 2018లో జమ్మూకశ్మీర్ అసెంబ్లీ రద్దయిన తర్వాత నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ తర్వాత అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలో జమ్మూకశ్మీర్ ఓటర్ల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ క్రమంలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని ఇసి నిర్ణయించింది. అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించింది. మరోవైపు హర్యానా అసెంబ్లీ గడువు నవంబర్ 26, ఝార్ఖండ్ అసెంబ్లీ గడువు జనవరి 5, 2025తో ముగియనుంది. ఈ నేపథ్యంలో వీటన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మరోవైపు ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల ఉన్నతాధికారులతో ఇసిఐ వారం రోజుల్లో సమావేశం కానుంది.

# అంబానీ డీప్‌ఫేక్ వీడియో వైరల్..కేటుగాళ్ల వలలో డాక్టర్



**ముంబయి,జూన్ 21:** స్టాక్ మార్కెట్ పెట్టుబడులతో పెద్ద మొత్తంలో లాభం అంటూ ఆన్‌లైన్ మోసగాళ్లు విసిరిన వలలో ఒక డాక్టర్ చిక్కుకున్నాడు. ముంబై స్టాక్ మార్కెటింగ్ ట్రేడింగ్ గురించి పెద్దగా పరిచయం లేకపోయినా.. అధిక రాబడి ఆశించి దానిలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. అందుకు కృత్రిమ మేధ సాంకేతికను వినియోగిస్తున్నారు. డీప్‌ఫేక్ వీడియోలతో అమాయకులను బుట్టలో వేసుకుంటున్నారు. ఈ తరహాలో భారత ప్రముఖ పారిశ్రామిక వేత్త ముఖేశ్ అంబానీ డీప్‌పేక్ కారణంగా ఓ వైద్యుడు మోసపోయారు. మహారాష్ట్రలోని అంధేరికి చెందిన డాక్టర్ పాటిల్‌కు ఇన్‌స్టాగ్రాం ఖాతా లక్ష్యంగా ఒక వీడియో దర్శనిమిచ్చింది. రాజీవ్ శర్మట్రేడ్ గ్రూప్, దానికి చెందిన బీఎస్‌ఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అకాడమీలో పెట్టుబడులు పెడితే భారీ రిటర్న్ వస్తాయిని పేర్కొంది. ఆన్‌లైన్‌లో ఆ సంస్థ గురించి వెతికితే ముంబయి, లండన్‌లో దాని కార్యాలయాలు ఉన్నట్లు ఆయనకు కనిపించింది. దాని గురించి ముకేశ్ అంబానీయే ప్రచారం చేసినట్టు ఉండడంతో ఆయనకేటుగాళ్ల కుట్రలో చిక్కారు. దాంతో ఆయన ఏడు లక్షల రూపాయలను 16 బ్యాంక్ ఖాతాలకు పంపించారు. చెప్పినట్టుగా ట్రెండింగ్ వెబ్‌సైట్‌లో భారీ లాభాలు కనిపించాయి. దాంతో ఆ డబ్బును విత్‌డ్రా చేసుకుందామని ప్రయత్నించగా సాధ్యం కాలేదు. అప్పటికే తాను మోసపోయాన్న విషయంపాట్‌కు అర్థం కాలేదు. పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. అప్పుడే మోసగాళ్లు డీప్‌ఫేక్ టెక్నాలజీ వాడాడని బయటపడింది. సదు ఖాతాల అక్రమ లావాదేవీలను బ్లాక్ చేసేలా బ్యాంకులకు పోలీసులు ఆదేశాలిచ్చారు. ఈమధ్యకాలంలో సెలబ్రిటీల డీప్‌పేక్ వీడియోలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ మార్ఫింగ్ వీడియోలపై ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తం మవుతోంది.

ఓ గేమింగ్ యాప్‌నకు సచిన్ తెండూల్కర్ ప్రచారం చేస్తున్నట్లు గతంలో ఒక వీడియో వైరల్ అయింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కూడా వాటి బారిన పడ్డారు. ట్రెండింగ్ యాప్‌లకు ఆయన ప్రచారం చేస్తున్నట్లు వీడియోలు చక్కర్లు కొట్టాయి. డీప్‌ఫేక్‌పై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రం దీనిపై చర్యలు చేపట్టింది. ఈ నకిలీ వీడియోల వ్యాప్తిని నిలువరించేందుకు కొత్త మార్గాలను సిద్ధం చేస్తోంది.

# యుఎస్‌లో గ్రాడ్యుయేట్ అయితే నేరుగా గ్రీన్‌కార్డు

## మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రతిపాదన

**మియామీ, జూన్ 21:** అమెరికా కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విదేశీ విద్యార్థులకు నేరుగా గ్రీన్‌కార్డు ఇవ్వాలని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు. కంపెనీలు విదేశాల నుంచి ప్రతిభావంతులను నియమించుకోవడంపై మీ ప్రణాళికలేమిటని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానమిచ్చారు. ఎన్నికల ప్రచారంలో వలస విధానంపై తరచూ విరుచుకుపడే ఆయన నోటి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. 'కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ కాగానే ఈ దేశంలో ఉండేందుకు వీలుగా డిప్లొమాతోపాటే నేరుగా గ్రీన్‌కార్డు ఇవ్వాలని అనుకుంటున్నారు. అది రెండేళ్లు.. నాలుగేళ్లు.. ఇలా విద్యాభ్యాసం వ్యవధితో సంబంధం లేదు. జూనియర్ కాలేజీలకు కూడా దీన్ని వర్తింపజేయాలని భావిస్తున్నాను' అని ట్రంప్ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తొలిరోజే దీనిపై దృష్టి సారిస్తానని వెల్లడించారు. కరోనా వైరస్ కారణంగానే గతంలో దీన్ని అమలు చేయలేకపోయానని సమర్థించుకున్నారు. వీసా సమస్యల కారణంగా భారత్, చైనా వంటి దేశాల నుంచి వస్తున్న చాలామంది అమెరికాలో ఉండలేకపోతున్నారని తెలిపారు. వారంతా సొంతదేశాలకు వెళ్లి వేలాది మందికి ఉపాధి కల్పిస్తు న్నారని పేర్కొన్నారు. రెండోసారి అధ్యక్ష పీఠం కోసం బరిలోకి దిగనున్న ట్రంప్ సాధారణంగా ప్రచార కార్యక్రమాల్లో విదేశీ వలస విధానంపై తీవ్రస్థాయిలో



విమర్శలు గుప్పిస్తుంటారు. కానీ, అందుకు భిన్నంగా ఈసారి ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అక్రమవలస దారులు దేశంలో నిరుద్యోగం, హింస, నేరాలు, వనరుల దోపిడీకి కారణమవుతున్నారని పలు సందర్భాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను అధికారంలోకి వస్తే వారందరినీ తిప్పి పంపిస్తానని హామీ ఇచ్చారు. అక్రమంగా వలస వచ్చేవారిపైనే తమ దృష్టి ఉంటుందని ట్రంప్ ప్రచార బృందం పలుమార్లు వివరణ ఇచ్చింది. కానీ, ఆయన అధికారంలో ఉన్నప్పుడు చట్టబద్ధ వలసదారులపైనా ఆంక్షలు విధించారు. కుటుంబ ఆధారిత వీసాలు, వీసా లాటరీ విధానంలో మార్పులు చేశారు. 2017లో అధికారం చేపట్టిన వెంటనే 'బై అమెరికన్, హైర్ అమెరికన్' పేరిట ఉత్తర్వులు జారీ చేశారు. అత్యంత నైపుణ్యం గల వారికి మాత్రమే బిజినెస్ వీసాలు జారీ చేసేలా సంస్కరణలు చేపట్టాలని అప్పటి కేబినెట్‌కు సూచించారు. తద్వారా అమెరికన్ల ఉపాధి అవకాశాలను రక్షించాలని పేర్కొన్నారు.

# జూన్‌టీంత్ వేడుకలపై కాల్పులు: మృతులు15 మంది

## అనేకమందికి గాయాలు


**ఆక్లాండ్, జూన్ 21:** అక్రమంగా నిర్వహిస్తున్న సైడ్‌షోలో జరిగిన ఆకస్మిక కాల్పుల్లో 15 మంది వరకూ చనిపోయినట్లు కాలిఫోర్నియా పోలీసులు తెలిపారు. గురువారం జూనెటీంత్ వేడుకల్లో ఈ కాల్పులు జరిగాయని అనేకచోట్ల 50కిపైగా ఉన్న బుల్లెట్ డొల్లలను స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఒకరికంటే ఎక్కువ మంది ఈ కాల్పుల్లో పాల్గొన్నారని అన్నారు. లేక్‌మెర్రిట్ ప్రాంతంలో జరిగిన ఈ కాల్పుల్లో 15 మంది వరకూ చనిపోగా మరికొందరు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. అయితే నిందితులకోసం గాలిస్తున్నామని, ఇప్పటివరకు ఎలాంటి అరెస్టులు లేవని పోలీసులు ధృవీకరించారు. రెండురోజులముందునుంచే సుమారు 20 వాహనాలు, అన్ని వాతావరణా ల్లోను నడిచే వాహనాలు, డర్ట్ బైకులు రాత్రి 8.15 గంటల ప్రాంతంలో అక్కడకు చేరుకు న్నాయని, ఈ సరస్సుకు ఉత్తరం వైపున సైడ్‌షో ప్రారంభించారని, జూన్‌టీంత్ వేడుకలుగా చెప్పుకునే ఈ వేడుకలకు సుమారు ఐదువేలమం దికిపైగా హాజరయ్యారు. వీధుల్లో రెచ్చిపోయి వాకోవర్లు చేయడంఈ వేడుకల్లో కీలకంగా ఉంటుంది. వందలాదిమందిప్రేక్షకులు కూడా ఉత్సాహంగా ఈ వేడుకలు చూసేందుకు వస్తారు. అన్ని



డైరెక్షన్లలోను కార్లను బ్రేక్‌చేసి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కూడా కలిగి స్తుంటారు. ఓక్లాండ్ పోలీస్ చీఫ్ ఫ్లాయిడ్ మిచెల్ మాట్లాడుతూ సైడ్‌షో వాహనం పక్కనుంచే ఒక వ్యక్తి వెళ్లాడని, వెనువెంటనే అనేకమంది అక్కడకు చేరుకుని ఆతనిపై దాడిచేసారని, ఈ దాడుల్లో పరస్పరం బాధితులకు తీవ్ర గాయాల యినట్లు తెలిపారు. అందరినీ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈగుంపులో కొందరు పోలీస్ అదికారులపైనా దాడులకు దిగారు. ఒక అధికారిపై దాడిచేస్తున్నందుకు ఒక మహిళను కస్టడీలోకి తీసుకున్నామని, తుపాకీ గాయాలు తగిలిన మరొక బాధితుడికి పోలీస్ అధికారి ఫస్ట్ ఎయిడ చేస్తుండగా దాడులుచేసారన్నారు. ఇపుడు డిటెక్టివ్‌లు సోషల్‌మీడియాలో తనిఖీద్వారా షూటర్ల గుర్తింపును రాబడుతున్నట్లు మిచేల్ తెలిపారు. తుపాకీ కాల్పుల్లో ఒక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయని, వీరంతా సుమారు 20 నుంచి 30 ఏళ్లలోపు వారేనన్నారు. కొందరికి వేళ్లు తెగిపడి తీవ్రగాయాలయ్యాయని, మరికొందరికి స్వల్పస్థాయిలో బుల్లెట్ గాయాలయ్యాయన్నారు. 1865లో బానిసలుగా ఉన్న టెక్సాస్‌లోని గాల్వెస్టాన్‌ప్రాంతంలో వీరికి విముక్తిని ప్రసాదించడంతో స్వేచ్ఛ లభించిందన్నారు. ఆనాటి అధ్యక్షుడు అబ్రహాం లింకన్ బానిసత్వానికి విముక్తిని ప్రకటించడంతో టెక్సాసల్‌లోని గాల్వెస్టన్‌నుంచి ముందుగా విడుదలయ్యారు. అందువల్లనే 19వ తేదీని ప్రతి ఏటా జూన్‌టీంత్‌గా పేర్కొంటూ వేడుకలు చేసకుంటారు. ఆరోజును అమెరికాలో 202నుంచి ఫెడరల్ హాలిడేగా ప్రకటించారు. అందరూ ఆరోజుపనులు మానేస్తారు. విద్యార్థులు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లరు. వీధుల్లో వేడుకలు జరుపకుంటారు. కచేరిలు, ఇతర నృత్య ప్రదర్శనలు, కార్లరేసింగ్‌లు, బైక్‌రేసింగ్‌లు వంటి వాటితో ఉత్సాహంగా గడుపుతారు. 2021లో ఇదే తరహా వేడుకలో లేక్ మెర్రిట్‌ప్రాంతంలోనే జరిగింది. ఆనాటి వేడుకల్లో కూడా ఇలాగే కాల్పులు జరిపారు. 22 ఏళ్ల శాన్‌ఫ్రాన్సిస్కో వ్యక్తి చనిపోయాడు.

# రెండుమూడునెలల్లోనే మణిపూర్ సమస్యకు పరిష్కారం: సిఎం బీరేన్‌సింగ్

**ఇంఫాల్, జూన్ 21:** మణిపూర్‌లో పూర్తిస్థాయిలో శాంతి నెలకొంటుందని, వచ్చే రెండు మూడు నెలల్లో సాధారణ పరిస్థితులు నెలకొం టాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నాంగ్తోంబాం బీరేన్‌సింగ్ పేర్కొన్నారు. 14నెలలుగా కొనసా గుతున్న హింసకు తెరపడుతుందని, కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో మణిపూర్‌పై ప్రత్యేక శ్రద్ధచూపిస్తోందని అన్నారు. మణిపూర్ ఇప్పటికే సాధారణ స్థాయికి చేరిందని, వ్యాపారాలు, వాణిజ్యసంస్థలు తెరుచుకుంటు న్నాయని చెప్పారు. హింస అనేది ఈరోజుల్లో అన్నిచోట్లా ఉందని, మణిపూర్‌లో కొంతమేర తగ్గిందని, 14నెలలపాటు రాష్ట్రం ఈ సంక్షోభంలో కొట్టుమిట్టాడిందని, అసలైన హింస కేవలం ఏడు నెలల్లోనే విజృంభించిందని అన్నారు. ఏడునెలలపాటు జరిపిన కృషివల్ల నేడు స్కూళ్లు, వాణిజ్యసంస్థలు తెరుచు కుంటున్నాయని సింగ్ అన్నారు. అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఇంఫాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బంది కొరత కారణంగా ఇప్పటికీ కొన్ని పాకెట్లలో హింస



కొనసాగుతున్నదన్నారు. వారిలో కొందరిని ఎన్నికల విధులకు పంపించామని వారంతా మళ్లీ తిరిగి విధుల్లోకి వస్తే కీలకప్రాంతాల్లో హింస తగ్గుతుందని అన్నారు. రెండుమూడునెలల్లోనే ఈసమస్యకు పరిష్కారం లభిస్తుందని మణిపూర్ సీఎం పేర్కొన్నారు. నరేంద్రమోడీ 3.0 ప్రభుత్వం ఈసమస్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిందని అన్నారు. ఇప్పటికే హైసెక్యూరిటీ సమావేశం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిందన్నారు. మైన్మార్‌నుంచి శరణార్థుల రాక, డ్రగ్స్ అరాచకం బయటిప్రాంతాలనుంచి వచ్చినవారే మణిపూర్‌లో అశాంతికి కారణమని తమ ప్రభుత్వం వీటన్నింటినీ కట్టడిచేస్తోందన్నారు. ఇప్పటివరకూ ఈ జాతుల వైరం వల్ల 225 మంది చనిపోయారని, 62 వేలమంది నిరాశ్రయులయినట్లు తెలిపారు. మైయిటీ, కుకీజో తెగలమధ్య గత ఏడాది మే 3వ తేదీ నుంచి ఈ హింస ప్రారంభం అయిందని, మధ్య ఇంఫాల్‌లోయనుంచి పరిసరాల్లోని కొండప్రాంతాలకు ఎగబాకిందని, అస్సాం సరిహద్దుల్లోని జిరిబాం జిల్లాలో కూడా ఈ ఘటనలు చోటు చేసుకున్నట్లుమణిపూర్‌సీఎం అన్నారు. ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని పూర్తిస్థాయిలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు.

# మధుమేహం,బరువుతగ్గేందుకు నకిలీమందుల జోరు

## ప్రపంచ దేశాలను హెచ్చరించిన డబ్ల్యుహెచ్‌ఒ

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచ వ్యాప్తంగా మధుమేహం నివారణ, బరువు తగ్గేందుకు వాడుకలోకి వస్తున్న మందులపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ఇలాంటి నకిలీ, బోగస్ మందులవల్ల ప్రాణహానికూడా ఉంటుందని అప్రమత్తం చేసింది. 2022 నుంచి కూడా అనేక రకాలుగా నకలీ మందులు వస్తున్నాయని నోవో నార్డిస్క్ వెగావీ,ఒజెంపిక్ వంటివి అన్ని భౌగోళిక ప్రాంతాలకు సైతం విస్తరించాయని, వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. టైప్‌టు డయాబెటిస్ కోసం ఎక్కువగా స్కిన్నీ జాబ్, ఒజెంపిక్ వంటివి వినియోగిస్తున్నారన్నారు. అనేక దేశాల్లో ఇలాంటి నకిలీ మందులు వినియోగంలో ఉన్నాయని డబ్ల్యు హెచ్‌ఒ హెచ్చరించింది. వీటి వినియోగంతో ప్రాణహాని తప్పదన్నారు. ఔషధ తయారీ సంస్థ ఎలి లిల్లీ అండ్‌కో కూడా ఈ మందుఎల వినియోగంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్‌మీడియా పోస్టులద్వారాను, ఆన్‌లైన్ విక్రయాలద్వారా ఈ నకిలీ మందులు విరివిగా వినియోగంలోకి వచ్చాయన్నారు. టీఇర్జేపాటైడ్, మౌన్‌జారో, జప్‌బౌండ్ వంటివి విరివిగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆఫ్‌లేబుల్ చికిత్సలు, వైద్యవిధానాలు ఆరోగ్యానికి హేతుబద్ధం కాదని ఎలీ లిల్లీ హెచ్చరించింది. ఈ మందులు తీవ్రస్థాయి వ్యాధులకు వాడేవి అయినా కాస్మెటిక్ పద్ధతిలో బరువు తగ్గేందుకు ఆమోదించలేదన్నారు. వీటికి అవసరమైన మందులు కేవలం తమ కంపెనీ మాత్రమే తయారుచేస్తోందన్నారు. అంతేకాకుండా తాముఎప్పుడూ కూడా టిరజ్జేపటైడ్ ఔషధాన్ని ఫార్మసీలు, వెల్‌నెస్ సెంటర్లు, ఆన్‌లైన్ రిటైలర్లకు పంపిణీచేయలేదని ఇండియానాపోలిస్ కేంద్రంగా ఉన్న కంపెనీ వెల్లడించింది. ఇలాంటి మందుల వినియోగం ఎప్పటికీ అనర్థమేనని స్పష్టంచేసింది. డబ్ల్యుహెచ్‌ఒ అసిస్టెంట్ డైరెక్టర్‌జనరల్ మాట్లాడుతూ హెల్త్‌కేర్ వృత్తినిపుణులు, సంబంధిత క్రమబద్ధీకరణ అధి కారయంత్రాంగం, ఇలాంటి నాసిరకం, కల్తీమం దుల బ్యాచ్‌లపైజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దు

### విద్యార్థులకు డీసీపీ మేకా సత్తిబాబు పిలుపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని వెస్ట్ జోన్ డీసీపీ మేకా సత్తిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు వెస్ట్ జోన్ పరిధిలోని విద్యార్థిని విద్యార్థులతో జరిగిన "డ్రగ్స్ నివారణ ఆంధ్ర ప్రదేశ్" అంశంపై శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ యువత గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు వ్యసనాలకు లోను కాకుండా ఉన్నత చదువులు అభ్యసించాలని ఆకాంక్షించారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు గంజాయి నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను రూపొందించామన్నారు. గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపేందుకుకృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గంజాయి వినియోగిస్తున్న కొన్ని ప్రాంతాలను గుర్తించమని ఆయా ప్రాంతాల్లో నిత్యం పోలీసు సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. అదే విధంగా డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు పలు పాఠశాలలతో పాటుగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. అందుకు సంబంధించి స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయులను సమన్వయపరుస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా పోలీసులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేస్తూ యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటుచేసి డ్రగ్స్ సరఫరా పై గట్టి నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి ప్రధాన సమస్యగా మారిందని వాటి వినియోగం వల్ల సమస్యాత్మకమైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు. అదేవిధంగా నిరంతరం ప్రతి వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు గంజాయి, మత్తు పదార్థాల నివారణకు సహకరిస్తూ గంజాయి రవాణాపై సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ఇంకా ఈ సదస్సులో ఎమ్మెల్యే గణబాబు, ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఆరిలోవ, జూన్ 21, ప్రభాతవార్త



ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్స వము (యోగ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డా॥ కె.ఎ.వి. సుబ్రమణ్యం, యోగా గురువు జి. వెంకటరమణ హాజరయ్యారు. అనంతరం వాకర్స్‌కు యోగా గురువులు పలు యోగాసనాలు వేయించారు. ఒత్తిడి తగ్గించుకోడంతో పాటు శారీరక రుగ్మతలకు యోగా దూరంగా ఉంచుతుందని అభిప్రాయపడ్డారు. అధ్యక్షులు పల్ల శ్రీనివాస్‌రావు, నాగులపల్లి రవికుమార్, కొరికాన మోహనరావు, యన్. కృష్ణంరావు. అల్లంపల్లి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువులకు సన్మానం

ఆరిలోవ, జూన్ 21, ప్రభాతవార్త



చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 12న ప్రారంభమైన ఉచిత యోగా తరగతులు 21వ తేదీ యోగా డే రోజుతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఆర్ ఏ పాత్రో యోగా గురువులు బుడ్డిగ సత్యనారాయణమూర్తి, అనంతలక్ష్మిను పుష్పగుచ్ఛాలు సాలువుతో ఘనంగా సన్మానించారు. అనంతరం శిక్షణార్థులకు ధ్రువ పత్రాలు పంపిణీ కార్యక్రమం వానపల్లి అప్పారావు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు యోగాను అనుసరిస్తే శారీరిక ఆరోగ్యంతో పాటు, మానసిక రుగ్మతలు వైదొలగతాయని తద్వారా సమాజం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నసీమ బేగం, వానపల్లి మంగరాజు, రవి సహకారం అందజేశారు.

## తృటిలో తప్పిన ప్రమాదం.. డివైడర్‌పైకి దూసుకెళ్లిన కారు

ఆరిలోవ, జూన్ 21, ప్రభాతవార్త



తోటగరువు కృష్ణుడు ఆలయం ఎదురుగా ఓ కారు బీభత్సం సృష్టిం చడంతో పాదచారులు, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే తోటగరువు కృష్ణుడు ఆలయానికి ఎదురుగా ఉన్న రోడ్డులో హుండయ్ ఎసెంట్ కారు శుక్రవారం సాయంత్రం అదుపు తప్పి ఒక్కసారిగా రోడ్డుకి మధ్యలో ఉన్న డివైడన్‌ను ఢీకొటింది. దీంతో డివైడన్ పైకి కారు రెండు చక్రలు ఉండిపోవడంతో చూసిన వారందరూ భయాందోళనకు గురయ్యారు. తృటిలో పెను ప్రమాదం తప్పిందని అటువైపుగా వెళ్ళే వారు ఊపిరి పిల్చుకున్నారు. అయితే చాలు రోజుల నుండి జీవీయంసీ అధికారులు రోడ్డు విస్తరణ పనులు సగంలో ఆపివేయడంతో అటువైపుగా వెళ్ళే వాహనాదారులు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొని తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారని, గతంలో ఇదే విధంగా వాహనాదారులు ప్రమాదాలకు గురి అయ్యారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు విస్తరణపనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తారని స్థానికులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా అరుణ్ పురోహిత్

రాజవొమ్మంగి, జూన్ 21, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అడ్డతీగల సెక్షన్ ప్రిన్సిపాల్‌గా రాజస్థాన్ నుండి వచ్చిన అరుణ్ పురోహిత్ విధుల్లోకి చేరారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ ఎన్.వి.ఫణికుమార్ నుండి బ్యాదతలను ఆయన తీసుకున్నారు. అధ్యాపక, అధ్యాపకేతరులుగా 11 మంది అన్ని రాష్ట్రాలు నుండి వచ్చి విధుల్లోకి చేరారని ప్రిన్సిపాల్ పణికుమార్ అన్నారు. తాను కర్నూలు సమీప తుగ్గల్ ఎపిఆర్ స్కూల్‌కు బదిలీ కావడం జరిగిందని పణికుమార్ అన్నారు. ఆరోతరగతి ప్రవేశానికి కౌన్సిలింగ్ జరుగాలని పణికుమార్ తెలిపారు. ఆరోతరగతి నుండి తొమ్మిదో తరగతి వరకూ 240 మంది విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర సిలబస్‌తో బోధన జరుగుతుందన్నారు. రాజవొమ్మంగి సెక్షన్‌లో ఆరోతరగతి నుండి పదోతరగతి వరకూ 300 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసం జరుగుతుందని ప్రిన్సిపాల్ కృష్ణారావు అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో యంపిసి, బైపిసి, హెచ్ఇ పొలటిక్స్ గ్రూపులు ఉన్నాయన్నారు. 90 సీట్లులో 40 మంది విద్యార్థులు, 40 మంది విద్యార్థినులకు కేటాయింపు జరిగిందన్నారు. రాజవొమ్మంగి సెక్షన్‌కు కూడా 11 మంది అన్ని రాష్ట్రాలు నుండి వచ్చారు. తాను కూడా అనంతపురం బదిలీ జరిగిందనిప్రిన్సిపాల్ కృష్ణారావు అన్నారు. ఈకార్యక్రమంలో అనిల్‌కుమార్ యాదవ్, కపిల్‌దేవ్, విశాల్, కేదార్‌మాల్‌గుర్‌జావ్, సంజయ్‌కుమార్ చౌదరి, సాయినాద్ కందుల, జోగేంద్ర, ముత్యాల రవికిషోర్ పాల్గొన్నారు.

## ఎపిఆర్‌లో యోగా డే కార్యక్రమం

రాజవొమ్మంగి, జూన్ 21, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా డే సందర్భంగా శుక్రవారం రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అధ్యక్షతన పిడి పి.అచ్చియ్యమ్మ విద్యార్థినులతో యోగా చేయించారు. యోగా ఆవశ్యకతను అచ్చియ్యమ్మ వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, సింహాచలం, రమేష్, రాజేష్, రవి, లోవకుమారి, శివరామలక్ష్మి, రమణమ్మ విద్యార్థినులు పాల్గొన్నారు,

## మంత్రిని కలిసి ఎమ్మెల్యే దంపతులు

రాజవొమ్మంగి, జూన్ 21, ప్రభాతవార్త



శుక్రవారం ప్రమాణ స్వీకారం అయిన తరువాత రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్‌బాస్కర్‌లు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, రాష్ట్ర గిరిజన శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణిని మర్యాద పూర్వకంగా కలిసారు. మంత్రికి పుష్పగుచ్చాలను ఇచ్చి అభినందనలను తెలిపారు.

## అనిత అనే నేను.. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనితమ్మ

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఎన్డీఏ అభ్యర్థిగా టీడీపీ తరపున శాసనసభ్యురాలుగా విజయం సాధించిన వంగలపూడి అనిత శాసనసభ్యురాలుగా శుక్రవారం అసెంబ్లీలో ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. అనితమ్మకు ప్రమాణ స్వీకారంలో కూడా వరుస క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరువాత మూడో వ్యక్తిగా ప్రమాణ స్వీకారం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అనితమ్మకు మెజారిటీ కాకుండా ఊహించిన విధంగా హోం మంత్రి పెట్టడం పాయకరావుపేట నియోజకవర్గం రాష్ట్ర చరిత్రలో లిఖించేటట్లు చేయడం ఒక భాగం అయితే మరో ప్రక్క ప్రమాణ స్వీకారంలో కూడా మూడో వ్యక్తిగా ఉండడం పెద్దఎత్తున చర్చించుకున్నారు.

## వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. నారా లోకేష్ హామీ

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఐటీ ఉన్నత విద్యాశాఖ మాత్యులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న వీఆర్ఏలు వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై నారా లోకేష్‌ను మర్యాదపూర్వ కలిసి విన్నవించుకున్నారు. వారి సమస్యలు విన్న ఆయన తప్పనిసరిగా న్యాయం చేస్తామని రాష్ట్రస్థాయిలో అధికారులతో చర్చించి ఏ విధంగా న్యాయం చేయాలి వారి జీతభత్యాలు విషయం ప్రమోషన్ విషయం చేయవచ్చు అనేది మాట్లాడుతామని చెప్పినట్లు బోడపాటి తెలిపారు. బోడపాటి శివ దత్తోపాటు రాష్ట్ర స్థాయి వీఆర్ఏ సంఘ నాయకులు ఉన్నారు.

## గాయత్రీలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

పీఎం పాలెం, జూన్21, ప్రభాతవార్త



స్థానిక ఎం.వి.పి. కోలనీలో ఉన్న గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ, పి.జి. కళాశాల (అటానమస్) సమావేశ మందిరంలో ఈరోజు 'అంతర్జాతీయ' యోగ 'దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నగరంలో యోగశిక్షణలో విశేషమైన అనుభవం కలిగిన ధవళ సత్య నారాయణ, వేదుల సరోజని విచ్చేసి డిగ్రీ విద్యార్థులకు నిత్యజీవితంలో యోగసాధన అన్నివయసుల వారికి అందున ముఖ్యంగా యువతరానికి అత్యంత ఆవశ్యకమైనదని పేర్కొన్నారు. సత్యము, అహింస, ప్రాణాయామం, సద్బుధి, సమయపాలన, ధారణా శక్తి క్రమశిక్షణ, మానసికశాంతి యోగ అభ్యాసం వలన సాధ్యమవుతుందని దీనిని విద్యార్థులు నిజజీవితంలో నిరంతర అభ్యాసం ప్రక్రియగా చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథుల శిక్షణతో విద్యార్థులు యోగాసనాలు, ప్రాణాయామం సాధన చేశారు. జ్యోతిప్రజ్వలనం అనంతరం శ్రీయుతులు డి.గిరిధర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఆనందకరంగా జీవితాన్ని విజయవంతంగా నిర్వహించగానికి ప్రముఖ దార్శనికులు నరేంద్రమోదీ, ప్రపం చంలో ప్రచారంలోకి తెచ్చిన గురువుల ద్వారా యోగవిద్యను అభ్యసించి సత్ఫలితాలు పొందాలన్నారు. ముఖ్యఅతిధి పరిచయం డా.యు.వి.ఎస్.ఎస్. శాస్త్రి చేయగా డా.వారణాసి వేంకటేశ్వర శర్మ వందన సమర్పణ చేశారు. సభాసంచాలకత్వం కె.శంకర్ చేయగా అన్నివిభాగాల అధ్యాప కబృందం. సహాయ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యారులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ

డుంబ్రిగుడ రూరల్, జూన్ 21, ప్రభాతవార్త

మండలంలోని పోతంగి పంచాయితీ బలియగూడ గ్రామంలో గిరిజన పేద వృద్ధులకు, శుక్రవారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి ఆర్థిక సాయంతో గ్రామంలో ఉన్న నిరుపేద గిరిజనులకు నిత్యవసర సరుకులు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ గిరిజన పేద కుటుంబాలకు నా వంతు సహాయంగా కాదు కావడమే లక్ష్యంగా మా సంఘం ఎంతో కృషి చేస్తుందని ఆమె అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే దిశగా సంఘం పనిచేస్తుందని అన్నారు. తనవంతు సహాయంగా ప్రతి పేదవాడికి ఆదుకునే విధంగా కృషి చేస్తున్నామని ఆమె అన్నారు. దీంతో వృద్ధులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

డుంబ్రిగుడ, జూన్ 21, ప్రభాతవార్త



కొర్రాయి పంచాయితీ పరిధిలో గల చిన్న అంజోడ గ్రామంలో ఎంపీపీ స్కూల్ పాఠ్య పుస్తకాలు, స్కూల్ పిల్లలకు బట్టలు కొర్రాయి గ్రామ పంచాయితీ సర్పంచ్ పూజారి కొములు ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయుడు పూజారి పురుషోత్తం స్కూల్ చైర్మన్ బురిడీ సహాదేవ్, పూజారి అలెక్, వంతల మోహనదాస్, గ్రామ పెద్దలు స్కూల్ హెడ్ మాస్టర్ పి.హుస్సేన, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మీ కొర్రాయి సర్పంచ్ పూజారి కొములు చేతులు మీదుగా అందజేశారు.

## జూలై 1 నుండి డయేరియా నియంత్రణపై రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమం

పాడేరు, జూన్21, ప్రభాతవార్త



డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన ఈ అంశంపై సంబంధిత శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎంటి.కృష్ణబాబు, అనిల్ కుమార్ సింఘాల్, ముఖ్య కార్యదర్శులు శశి భూషణ్ కుమార్, జి.జయలక్ష్మి, పిఆర్ అండ్ ఆర్డి కమీషనర్ కె.కన్న బాబు, వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ డా.వెంక టేశ్వర్, సిడిఎంఏ శ్రీధర్, ఇఎన్సిలు కృష్ణారెడ్డి, ఆనందరావు తదితర అధికారులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 1228 మలేరియా కేసులు నమోదైనందున సంబంధిత శాఖ ద్వారా యాంటి మలేరియా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.

**డయేరియాపై అప్రమత్తంగా ఉండండి.. ప్రజలను చైతన్యం చేయండి : జిల్లా కలెక్టర్ ఎం. విజయసునీత**

అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత అధికారులతో మాట్లాడుతూ డయేరియాపై అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను చైతన్యం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు సుమారు లక్ష మంది ఉన్నందున వారికి డయేరియా సోకకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా మాట్లాడుతూ డయేరియాకి సంబంధించి మందులు కొరత లేదని స్పష్టం చేశారు. 3.75 లక్షల ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయని, 7,500 జింక్ ఫ్లూయిడ్స్, వంద బ్లీచింగ్ పౌడర్ బ్యాగ్స్, మెట్రోజిల్, ఫ్యురజిలోడైన్, సిఫ్రాన్ మాత్రలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు, డిఎంఓ ప్రసాద రావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.విశ్వామిత్ర, ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ పి.లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం యోగాతోనే దినచర్య ప్రారంభం కావాలి

గొలుగొండ, జూన్ 21, ప్రభాతవార్త



ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలలో విద్యార్థులు యోగ డే నిర్వహించారు. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని చోద్యం ప్రధాన ఉపాధ్యాయులు రత్నాజీ అన్నారు. గొలుగొండ పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.కృష్ణారావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి యోగ డే నిర్వహించారు. ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలని తద్వారా నిత్య కృత్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జీవించవచ్చు అన్నారు.

## తల్లి..కూతురు అదృశ్యంపై కేసు నమోదు

గొలుగొండ, జూన్ 21, ప్రభాతవార్త




మండలంలో లింగంపేట గ్రామానికి చెందిన తల్లి కూతురు అదృశ్యంపై అందిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు కృష్ణాదేవి పేట ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. లింగంపేట గ్రామానికి చెందిన సందిపర్తి వెంకటలక్ష్మి 26, సంవత్సరాలు, కుమార్తె శశి రత్నం 8సం.లు గురువారం తప్పిపోయినట్లు నంది పట్టి శ్రీను క్రియేట్ చేశారన్నారు. గురువారం ఉదయం 10గంటల ప్రాంతం నుండి ఇద్దరు కనిపించకుండా పోయారని ఉన్నారన్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యోగా ప్రాధాన్యతను తెలుసుకుందాం

### శారీరక, ఆరోగ్య ప్రయోజనాలను పొందుదాం : జిల్లా ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



ప్రతిరోజు యోగా అభ్యసించడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం గవర పాలెం, పార్కు సెంటర్, బీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో ఆయుష్ విభాగం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగా దినోత్సవ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కేవీ మురళి కృష్ణతో కలిసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా విశిష్టతను, ప్రాధాన్యతను అందరూ తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజూ యోగాను అభ్యసించాలని హితవు పలికారు. నేటి పరిస్థితులలో యోగాకు మరింత ప్రాధాన్యత ఇస్తూ రోజువారీ దినచర్యగా పాటించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. యోగ ద్వారా ఎన్నో మంచి ఫలితాలు ఉన్నాయని, మనుషులకు శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. పాశ్చత్య పోకడల ప్రభావం నుంచి సమాజం బయట పడాలంటే యోగా ఒక్కటే సరైన మార్గమని, దాన్ని అందరూ అనుసరించాలని పేర్కొన్నారు. మందులు కూడా ఇవ్వని అద్భుత ఫలితాలను యోగా, ధ్యానం ఇస్తాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు, యోగ సంఘ సభ్యులు, బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు, విద్యార్థులు, ప్రజలు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, డీఈవో వెంకటలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంతలక్ష్మి, ఆయుష్ శాఖ సిబ్బంది, బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు, పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు "పోలీస్ గ్రీవెన్స్ డే" : జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనకాపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ జిల్లా పోలీసు కార్యాలయంలో వినతులు స్వీకరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 15 మంది పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి వారి అనారొగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యల ను జిల్లా ఎస్పీకి విన్నవించుకోగా, ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా సుందరపు ప్రమాణ స్వీకారోత్సవం

### క్యాంప్ ఆఫీసులో కేక్ కట్ చేసి సందడి చేసిన అభిమానులు కార్యకర్తలు

మునగపాక, జూన్ 21, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యునిగా ఎన్నికల్లో సుమారు 49,000 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శుక్రవారం అసెంబ్లీ సమా వేశాల్లో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనంగా కేక్ కటింగ్ జరిగింది. ఈ సందర్భంగా పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 23న ఆదివారం పదవి స్వీకరణతో మొట్టమొదటిసారిగా నియోజక వర్గానికి వస్తున్న సుందరపుకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని అన్నారు. 23న నియోజక వర్గంలోని యలమంచిలి, అచ్చుతాపురం, రాంబిల్లి, మునగపాక మండలాల పరిధిలోని ఉమ్మడి పార్టీలైన జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి ఉదయం 8గంటలకు ప్రారంభమయ్యే బైక్ ర్యాలీలో పాల్గొని అచ్యుతాపురం మండలం పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న భారీ గ్రౌండ్లో విజయ్ కుమార్ ప్రసంగించే సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆడారి శ్రీకాంత్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాలపిని రాము,ఒంపోలు సర్పంచ్ సూర్యనారాయణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎల్లపు భాస్కరరావు, ఆడారి సత్యనారాయణ, బొడ్డెడ అప్పలనాయుడు, జిల్లా సహాయ కన్వీనర్ ఆడారి ఉదయ్, మండల కన్వీనర్ చందు, టిడిపి సీనియర్ నాయకులు దాడి ముసలి నాయుడు, భీమరశెట్టి శ్రీనివాసరావు, రాజశేఖర్, విల్లూరి నూక నర్సింగరావు, దాడి శివ, దాడి అప్పలనాయుడు, సూరిశెట్టి అప్పలనాయుడు, మళ్ల వరహ నరసింగరావు, వీర మహిళలు సరోజినీ, సరస్వతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీషదేవి భాస్కర్ దంపతులకు జ్ఞాపిక అందజేత

వి.ఆర్.పురం, జూన్ 21,ప్రభాతవార్త



రంపచోడవరం ఎమ్మెల్యేగా శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన మిరియాల శిరీషాదేవి, ఆమె భర్త రంపచోడవరం తెలుగు యువత అధ్యక్షులు మటం విజయ్ భాస్కర్‌లను, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ, వి.ఆర్.పురం టిడిపి నాయకులు బొర్రా నరేష్ జ్ఞాపిక అందజేసి, అభినందనలు తెలిపారు. రంపచోడవరం వైసిపీ కంచుకోటను భూస్థాపితం చేసి, నియోజక వర్గంలో టిడిపి జెండాను రెప రెపలాడించారని నరేష్ ఈ సందర్భంగా అన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 15.ఏళ్ల తర్వాత టిడిపి జండా ఎగురవేసి, చరిత్ర సృష్టించారని నరేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేష్ స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఇది కూటమి విజయం మాత్రమే కాదని, ప్రజల విజయమన్నారు. ఎమ్మెల్యే శిరీషాదేవి ఆధ్వర్యంలో నియోజక వర్గం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ అంతా అభివృద్ధి పథంలో దూసుకు వెళ్ళబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పల్లా శ్రీనివాసురావు అనే నేను..

### -పల్లా ప్రమాణస్వీకారం... కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపిన మంత్రులు ఎమ్మెల్యేలు

గాజువాక, జూన్ 21,ప్రభాతవార్త

గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసురావు ప్రమాణస్వీకారం చేశారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి ఆయన చేత ప్రమాణం చేయించారు. కాగా ఆయన ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పై 1లక్ష 94వేల 235 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. రాష్ట్రంలో అత్య ధిక మెజార్టీ సాధించిన ఆయన ప్రమాణస్వీకారం చేసే సమయంలో మిగతా శాసన సభ్యులు,మంత్రులు కరతాళ ధ్వనులతో అభినందించారు. తెదేపా కు విధేయుడుగా ఉంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,స్థానిక సమస్యలు, ప్రధానంగా స్టీల్ ప్లాంట్ ప్రయివేటికరణ,ఉక్కు నిర్వాసితుల, అగనంపూడి టోల్ గేట్ సమస్యల పై అలుపెరుగని పోరాటం చేసి స్థానికంగా మంచి పేరును సంపాదించుకున్నారు. దింతో పాటు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏపీ లోనే అత్యధిక ఓట్లతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. దీనిని గుర్తించిన తెదేపా అధిష్టానం ఏపీ పార్టీ అధ్యక్షులుగా కీలక భాద్యతలు కట్టబెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ నెల 28తేదీన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు భోగట్ట.

### విద్యార్థులకు మాదకద్రవ్యాలు వాడటం వలన వచ్చే

## నష్టాలను తెలియజేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో

భీమునిపట్నం, జూన్ 21, ప్రభాతవార్త



భీమిని పట్నం మండలం మంగమారిపేట గవర్నమెంట్ హైస్కూల్ నందు ఎస్డీపిఎస్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు గంజాయి, హెరైయిన్, కోకైన్ వంటి మాదకద్రవ్యాలు వాడటం వలన వచ్చే నష్టాలు, వాటి దుష్ప్రభావాలు గురించి భీమునిపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సబ్ ఇన్‌స్పెక్టర్ చిన్నమనాయుడు, సిబ్బంది వివరించడం జరిగింది. విద్యార్థుల్లో అవగాహన కల్పించడం జరిగింది. పి.చిన్నంనాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్, సెబ్ స్టేషన్, భీమునిపట్నం. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి వ్యవసాయ పనులను చేపట్టిన మాజీ మంత్రి మణికుమారి

పాడేరు,జూన్21,ప్రభాతవార్త



ఏరువాక పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి మత్సరాస మణికుమారి పాడేరు మండలం తుంపాడ గ్రామ సమీపంలో ఉన్న తన వ్యవసాయ భూములకు భూమి పూజ నిర్వహించి ఎద్దులకు సంప్రదాయ పద్ధతిలో ఎద్దులకు పసుపు కుంకుమ పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి ఏరువాక కార్యక్రమాన్ని మాజీ మంత్రి మణికుమారి వ్యవసాయ పనులను ప్రారంభించారు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 22 జూన్, 2024




తాడేపల్లిలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, ఆయన కుమారుడు శివనందీష్ బాబు - విశాఖపట్నం, ప్రభాతవార్త



అసెంబ్లీ స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్, మనోహార్ - విశాఖపట్నం, ప్రభాతవార్త



అమరావతిలోని అసెంబ్లీలో శనివారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

# అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్న ఏకగ్రీవం



- పార్టీ స్థాపించిన నాటి నుంచి విధేయుడిగా ఎనలేని సేవలు
- గుర్తించిన అధిష్టానం
- ఉత్తరాంధ్రకు దక్కిన అరుదైన గౌరవం
- శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు

# పల్లా శ్రీనివాస్ అనే నేను..

- ప్రమాణ స్వీకారం చేసిన గాజువాక ఎమ్మెల్యే
- కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు



6లో

## నేడు శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో

# పౌర్ణమి వేడుకలు

**విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త**

విశాఖపట్నం కేజీహెచ్ వద్ద గల ఇసుకకొండపై వేంచేసి ఉన్న శ్రీరమా సహిత శ్రీసత్యనారాయణ స్వామి దేవస్థానంలో వేలాది మంది భక _లకు పౌర్ణమి ముఖ్యమైన కార్యక్రమం పంచాంగం అనుసరించి 21వ తేదీ శుక్రవారం పౌర్ణమి అని భావనలో ఉదయం నుంచి పలువురు కాల్ చేస్తున్నారు. కానీ శనివారం 22వ తారీఖున పౌర్ణమి వేడుకలు అని గ్రహించగలరు. అంతేకాక గుడికి వచ్చేవారు ఇది వరకులా కేజీహెచ్ లోపలి నుంచి కాకుండా పూర్ణమార్కెట్ వద్ద దయారామ్ స్వీట్ షాప్ పక్క నుంచి కొత్త ఘాట్ రోడ్డు వద్ద నుంచి వచ్చుటకు అవకాశం ఉన్నతి భక్తులు గ్రహించాలి అని ఆలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, ప్రధాన అర్చకులు ఫణిహారం నరసింహామూర్తి అచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

- బ్రహ్మకుమారీస్ రైల్వే న్యూకాలనీ ఇన్‌చార్జి బీకె శశకళ



8లో

# తీరంలో గోవిందనామ స్మరణ

- శోభాయమానంగా వెంకన్న తెప్పోత్సవం - పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు



8లో

## గాజువాకలో..

# ఘోర రోడ్డు ప్రమాదం

- బైకును ఢీ కొట్టిన లారీ - పదేళ్ల బాలుడి దుర్మరణం



8లో



## రక్తదానం... మరొకరికి ప్రాణదానం

- నగర సిపి రవిశంకర్ అయ్యన్నార్



8లో

# నీటిని అడ్డంగా తోడేస్తున్న వాటర్ మాఫియా



8లో

- కాపులుప్పాడ, తిమ్మాపురం ప్రాంతాల్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు
- అడుగంటుతున్న భూగర్భజలాలు
-ఆ ఇద్దరు అధికారుల అండదండలే కారణం..!
-అనుమతుల్లేని బోర్లపై చర్యలేవి
-కలెక్టర్, జివిఎంసి కమిషనర్ ఏం చేస్తారో..?

## వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

6లో

- నారా లోకేష్ హామీ

# యోగా ప్రాధాన్యత తెలుసుకుందాం... ఆరోగ్య విశాఖను నిర్మిద్దాం

- విశాఖ ప్రజలకు పిలుపునిచ్చిన ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్ - ఘనంగా ప్రపంచ యోగా డే





8లో














అసెంబ్లీలో శనివారం ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేసిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు
- విశాఖపట్నం, ప్రభాతవార్త





## శోభాయమానంగా వెంకటేశ్వరస్వామి తెప్పోత్సవం

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

విశాఖ పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వేంచేసిన యున్న శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీవెంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం శోభాయమానంగా నిర్వహించారు. మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో స్వామి వారిని పల్లకీలో ఊరేగింపుగా మెట్ల మార్గం గుండా కిందకు తీసుకువచ్చారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి పల్లకీలో వేంచేయగా వేద పండితులు, అర్చక స్వాములు ఎదురు సన్నాహం కొట్నాల ఉత్సవామును అత్యంత ఆసక్తిగా నిర్వహించి రక్తి కట్టించారు. ఆ తరువాత స్వామివారిని పల్లకీలో ఊరేగింపుగా సముద్ర తీరానికి తీసుకువెళ్లారు. పూలతో నేత్రపరంగా అలంకరించిన లాంచీలో స్వామివారిని వేంచేయించారు. పోర్టు సమాకూర్చిన లాంచీలు స్వామివారి విహరించిన లాంచీలను అనుసరించాయి. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద పంఖ్యలో పాల్గొన్నారు. గోవిందా గోవిందా అంటూ భక్తులు చేసిన హరినామస్మరణతో సాగరం మారుమోగింది. ఈ వేడుకల్లో దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కె .శిరీష అలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వేద పండితులు అర్చకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా ప్రాధాన్యతను తెలుసుకుందాం... ఆరోగ్య విశాఖను నిర్మిద్దాం

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

ప్రపంచ దేశాల మన్నన పొందిన యోగా విశిష్టతనను ప్రాధాన్యతను అందరూ తెలుసుకోవాలని ఆరోగ్య విశాఖ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ పిలుపునిచ్చారు. రోజువారీ దినచర్యగా భావిస్తూ ప్రతిరోజూ యోగాను అభ్యసించాలని హితవు పలికారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం ఎంవీపీ కాలనీ పరిధిలోని జీవీఎంసీ ఇండోర్ స్పోర్ట్స్ ఏరీనాలో ఆయుష్ విభాగం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగా దినోత్సవం జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ శ్రీభరత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన ప్రారంభోపాన్యాసం చేశారు. పాశ్యాత్య పోకడల ప్రభావం రోజు రోజుకూ ఎక్కువైపోతుందన్న ఇస్తూ రోజువారీ దినచర్యగా పాటించాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీ పేర్కొన్నారు. బ్రహ్మకుమారి శివలీల ధ్యానం ప్రాధాన్యతను తెలుపుతూ అందరి చేతా కాసేపు ధ్యానం చేయించారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం లైట్ హౌస్ ఆఫీస్ అయిన దీదప్ భవన్ డైరెక్టర్ ఆఫ్ లైట్ హౌస్ అండ్ స్మాల్ షిప్స్‌లో బ్రహ్మకుమారీస్ రైల్వే న్యూ కాలనీ ఇంచార్జి బికె శశికళ సోదరి మాట్లాడుతూ మనము శారిక మైన అసనాలు ద్వారా శారిక స్థితి సమతుల్యం ఎలా చేసకుంటమో అలాగే మానసిక స్థిరత కోసం మానసికమైన ఎక్సైర్సి జె మెడిటేషన్ అని చెపుతూ మెడిటేషన్ చేయడం ద్వారా లాభాలు వర్ణించారు. మెడిటేషన్ చేయటం ద్వారా లాబాలు వర్ణించారు. మెడిటషన్ స్వయాని అనుభవం చేసుకోవటం అని చెప్తూ స్వయం ఒక చైతన్యం శక్తి ఈ శరీరం నడిపించే శక్తి 7గుణాలతో ఇమిడి ఉంటుంది. అవి జ్ఞానం ప్రేమ, పవిత్రత సుఖము శాంతి ఆనందం శక్తి అనే ఏడు గుణాలు తో ఏర్పడి ఉన్నదే ఒక చైతన్య శక్తి ఈ శరీరం నడిపేదే ప్రాణ శక్తి ఈ శరీరం నడిపేదే ప్రాణశక్తి కాబట్టి ఆ 7గుణాలను జాగృతి పరచి ఆ స్వరూపంలో మనము స్థితులు అయ్యే లాగా మెడిటేషన్ నేర్పుకుందామని ఆ థాట్స్ ఎలా మెడిటేషన్ లో మనం క్రియేట్ చేసుకోవటం స్వయం యొక్క ఈసడుగుల స్వరూపాన్ని రియలైజేషన్ చేస్తూ తమ జీవితంలో ని వాటిని జాగృతిలో తేవాలి అని చెప్తూ చివరిగా మెడిటేషన్ లోని చైతన్య శక్తి అయిన మనము భృకుటి స్థానం లో ఉండి జ్ఞాన స్వరూపం ప్రేమ స్వరూపం శాంతి స్వరూపం ప్రేమ స్వరూపం పవిత్ర స్వరూపం ఆనందస్వరూపం శక్తి స్వరూపమే మన భ్రు మధ్యస్థానంలో ఉండి అనంతమైన ఈ గుణాల కిరణాలు చుట్టు తరంగాల రూపంలో వాయుమండలంలో వ్యాప్తింపజేస్తూ వాయుమండలంలో వ్యాపింపజేస్తూ వాయుమండలంలో శక్తి శాలిగా చేయగలమనేది ప్రతిశాల్ గా చేసి అక్కడ పాల్గొన్న వారందరికి అనుభూతి చేయించారు.

## ఎమ్మెల్యేగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు ప్రమాణం

పాడేరు,జూన్21,ప్రభాతవార్త:




వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన మత్స్యరాస విశ్వేశ్వరరాజుతో శుక్రవారం జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాడేరు ఎమ్మెల్యేగా మత్స్యరాస విశ్వేశ్వరరాజుతో ప్రమాణ స్వీకారం చేయించారు.మత్స్యరాస విశ్వేశ్వరరాజు అనే నేను శాసనసభ సభ్యునిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం..విధేయత చూపుతానని దేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతను కాపాడుతానని నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నానని..ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడైన మత్స్యరాస విశ్వేశ్వరరాజు అనే నేను సభా నియమాలకు కట్టుబడి ఉంటానని వాటిని అనుసరిస్తానని సభా మర్యాదలను పాటిస్తానని సాంప్రదాయాలను గౌరవిస్తానని ధవసాక్షిగా ప్రమాణం చేస్తున్నానని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అసెంబ్లీ సాక్షిగా సభ్యుల ముందు ప్రమాణం చేసారు.అనంతరం తనచే ప్రమాణ స్వీకారం చేయించిన అసెంబ్లీ శాసనసభ ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి వద్దకు వెళ్లి గౌరవ ప్రధంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు నమస్కరించారు.కొత్తగా ఏర్పడిన అసెంబ్లీ శాసన సభలో కుప్పం ఎమ్మెల్యే రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి చేయించారు చివరిగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ప్రమాణస్వీకారం చేయించడంతో శాసనసభ సభ్యుల ప్రమాణం పూర్తి అయిందని ఈనెల 22వ తేదీ శనివారానికి వాయిదా వేసారు.

## పాడేరు ఘాట్‌లో ఆవులను తరలిస్తున్న వ్యాన్ బోల్తా

పాడేరు, జూన్ 21, ప్రభాతవార్త:



పాడేరు ఘాట్ రోడ్డు యేసుప్రభు విగ్రహం సమీపం మలుపులో ఆవులను మైదాన ప్రాంతం నుంచి తరలిస్తున్నవ్యాన్ అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది.వివరాల్లోకి వెళితే..అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నుంచి ఎపి 35 వై0456 నంబరుగల వ్యాన్‌లో మైదాన ప్రాంతానికి ఆవులతో వెళుతుండగా పాడేరు ఘాట్ ఏసుప్రభు విగ్రహ మలుపు సమీపంలో వ్యాన్ అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న ఆవులన్నీ లోయలోకి తుళ్లిపోవడంతో కొని ఆవులు మృతి చెందగా కొన్ని ఆవులు సురక్షితంగా ఉండటంతో వ్యాన్ యజమాని అక్కడ నుంచి వేరే వాహనంలో మైదాన ప్రాంతానికి తరలించినట్లు తెలిసింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో యోగా దినోత్సవం



అరకులోయ, జూన్ 21, ప్రభాతవార్త:

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల్లో శుక్రవారం అంత ర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం మరియు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యోగ శిక్షకులు వై విజయలక్ష్మి పర్యవేక్షణలో విద్యార్థులు యోగా పై వివిధ ఆసనాలను, ధ్యానాన్ని చేసారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చున్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ పి నాగబాబు మాట్లాడుతూ యోగ అనేది మన కోసం మన సమాజం కోసమని తెలియజేసారు. ఎన్ఎస్ఎస్ పిఓ యం అనిల కుమారి, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కె పుష్పరాజు, పట్నాసి చలపతిరావు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు ఎల్ ఎస్ గణేష్, పి సుందరి రాణి, బి లక్ష్మన్న, ఎస్ రాజు, ఎస్ లీలా కుమారి, రోజా, అన్నపూర్ణ, కామేష్, అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మత్స్యలింగంకు శుభాకాంక్షల వెల్లువ



అరకులోయ, జూన్ 21, ప్రభాతవార్త:

అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం శాసన సభ్యునిగా శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన రేగం మత్స్యలింగంకు నియో జకవర్గ ప్రజలు, వైసిపి ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు తమ శుభాకాంక్షలు తెలియ జేసారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ తమ శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభావం చూపించినప్పటికీ, అరకు, పాడేరు నియోజకవర్గాల్లో మాత్రం వైసిపి విజయం సాధించిన సంగతి విదితమే.

## గాజువాకలో ఘోర రోడ్డు ప్రమాదం

### -బైక్‌ను ఢీ కొట్టిన లారీ -పదేళ్ల బాలుడుని మింగేసిన మృత్యువు

గాజువాక, జూన్21,ప్రభాతవార్త

గాజువాక పోలిస్టేషన్ పరిధి చినగంట్యాడ జాతీయ రహదారి వద్ద శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో 10 ఏళ్ల బాలుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు, గాజువాక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గాజువాక దుర్గానగర్‌కు చెందిన సనపల అప్పలనాయుడు తన పదేళ్ల కుమారుడు సనపాల తరుణ్‌ను వెంటపెట్టుకొని గాజువాక రైతు బజార్లో మార్కెట్ చేసుకొని తన ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వెళ్తుండగా గాజువాక అర్.కే ఆసుపత్రి వద్ద ఝూర్కండ్ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్కు వెళ్తున్న జెహెచ్ 10 సిఇ 5444 నంబర్ గల లారి శ్రీనగర్ వైపు వెళ్తున్నా ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న సనాపాల అప్పలనాయుడు తన కుమారుడు సనపాల తరుణ్ (10)కింద పడిపోయారు. తరుణ్ లారీ టైర్ కింద పడిపోవడంతో తరుణ్ అక్కడికిక్కడే దుర్మరణం చెందాడు. గాజువాక భాష్యం పాఠశాలలో తరుణ్ ఐదవ తరగతి చదువుతున్నాడు. తండ్రి సనపాల అప్పలనాయుడు గాజువాకలో తాపీ మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అప్పలనాయుడు సొంత ఊరు శ్రీకాకుళం అని స్థానికలు తెలిపారు. విషయం తెలుసుకున్న గాజువాక ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కెజిహెచ్ కుపోస్టుమార్టంనిమిత్తం తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు గాజువాక ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు తెలిపారు.

## నీటిని అడ్డంగా తోడేస్తున్న వాటర్ మాఫియా

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



తిమ్మాపురం దరి విజ్ఞాన్ స్కూల్ దగ్గర వాటర్ మాఫియా

మహా విశాఖ పరిధిలో భూగర్భ జలాలను అడ్డంగా దోచేస్తున్నారు. ఎటువంటి అనుమ తులు లేకుండానే అక్రమ నీటి దందాను సాగిస్తున్నారు. కాసులకు కక్కుర్తి పడుతున్న జీవీఎంసీ, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సైతం అక్రమార్కులకు సహకరిస్తుండడం తో సానికుల అవసరాలను ఆసరాగా చేసుకున్న నీటి వ్యాపారులు చట్టాలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా నీటిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా స్థానిక ప్రజాప్రతి నిధుల సైతం సహకరిస్తుండడంతో కేటుగాళ్లు ధైర్యంగా నీటి దందాను జోరుగా సాగిస్తున్నారు.

### కాపులుప్పాడ, తిమ్మాపురం ప్రాంతాల్లో నీటి దందా..



కాపులుప్పాడ ప్రాంతంలో అక్రమంగా నీటిని తరలిస్తున్న ట్యాంకర్లు

రోజువారీ అవసరాలకు సామాన్య ప్రజలు, వాణిజ్య కార్యకలాపాలకు వ్యాపారులు భూగర్భ జలాలపై ఆధారపడుతున్నారు. ఇదే అదును చూసుకొని కేటుగాళ్లు ఎటువంటి అనుమతులు లేకుండా వందల మీటర్ల లోతులకు బోర్లు వేసి నీటిని తోడి విక్రయిస్తున్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, జోన్-1 పరిధిలోని తిమ్మాపురం, కాపులుప్పాడ ప్రాంతాలల్లో విచ్చలవిడిగా బోర్లను వేసి నీటిని తోడేస్తున్నారు.. తిమ్మాపురం విజ్ఞాన్ స్కూల్ రోడ్డులో మూడు అక్రమ వాటర్ కేంద్రాలు అలాగే కాపులుప్పాడ ప్రాంతంలోని రెండు వాటర్ కేంద్రాలను అనధికారికంగా నడుపుతున్నారు. రోజుకు వందలాది ట్యాంకర్ల ద్వారా నీటిని వివిధ వాణిజ్య కేంద్రాలు, హేచరీస్‌కు తరలించడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటుతుండడం ఆందోళన కలిగించే విషయం. చట్టాలను ఉల్లంఘిస్తూ నీటి వ్యాపారం జోరుగా సాగిస్తున్న అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదు. పైగా వాటర్ మాఫియాపై ఫిర్యాదులు అందుతున్నా అరకొర తనిఖీలు నిర్వహిస్తూ చర్యలను గాలికి వదిలేసి నోటీసులతో సరిపెడుతూ చేతులు దులుపు కుంటుండడం పలు అనుమానాలకు తావిస్తుందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

### ఈ ఇద్దరు అధికారుల అండదండలే..!



కాపులుప్పాడ డంపింగ్ యార్డు దగ్గర నీటి దందా...

వాటా చట్టం 2002 ప్రకారం నీటి బోర్లు వేయాలంటే స్థానిక రెవెన్యూ తహశీల్దార్ అనుమతి తప్పనిసరి, బోరుకు బోరుకు మధ్య 100 మీటర్ల దూరం పాటించాల్సి ఉంటుంది తిమ్మాపురం, కాపులుప్పాడ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, వ్యవసాయ పొలాలను అడ్డాగా చేసుకొని అనుమతి లేని బోర్లు వేసి అడగోలుగా నీటి దందా కొనసాగిస్తున్న చర్యలు తీసుకోవడం లో అధికారులు వెనకడుగు వేస్తున్న తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కాసులకు కక్కుర్తి పడుతున్న రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు అక్రమ మార్కులకు పరోక్షంగా సహకరిస్తున్నారన్న విమర్శలు విని పిస్తున్నాయి. ముఖ్యంగా జీవీఎంసీ, జోన్-1 వాటర్ విభాగంలో విధులు నిర్వహించే ఇద్దరు అధికారుల అండదండలతోనే వాటర్ మాఫియా పేట్రిగిపోతుందని తెలుస్తుంది. అక్రమ నీటి వ్యాపారం పై ఎవరైనా సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే నోటీసులతో సరిపెడుతూ పరోక్షంగా నీటి వ్యాపారులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అందరు చూస్తుండగానే సాగుతున్న వాటర్ దందా వెనుక ఆ ఇద్దరు అధికారుల కరుణ పుష్కలంగా ఉండడంతో విచ్చలవిడిగా అక్రమ నీటి దందాను సాగిస్తూ లక్షలు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు

### జీవీఎంసీ, రెవెన్యూ ఉన్నతాధికారుల జాడేది..!

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ జోన్-1 పరిధిలో విచ్చలవిడిగా వాటర్ మాఫియా చెలరేగిపోతున్నా జివిఎంసి ఉన్నతాధికారులు జాడేది ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే వందల మీటర్ల లోతుల్లో బోర్లను వేసి అక్రమణగా వాటర్‌ను తోడి సొమ్ము చేసుకొంటున్న కేటుగాళ్లపై సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంభందిత ఉన్నతాధికారులు వాటర్ మాఫియా ఆగడాలపై దృష్టి సారించి చర్యలకు ఉపక్రమించాలని ప్రజలు కోరుకొంటున్నారు.

### జిల్లా కలెక్టర్.. జీవీఎంసీ కమిషనర్ ఏం చేస్తారో..?

మహా విశాఖ నగర పరిదిలో భూగర్భ జలాలు అడుగంటడానికి కారకులుగా నిలుస్తున్న వాటర్ మాఫియాపై ఇప్పటి వరకు ఎవరూ కూడా వ్యత్యాలు తీసుకోలేదు. నేరుగా ఇద్దరు అధికారుల అండ, స్థానిక ప్రజాప్రతినిధుల సపోర్ట్ ఉండడంతో రోజుకు వందలాది ట్యాంకర్ల నీటి విక్రయిస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించి చర్యలు చేపడతారో..? లేదో..? వేచి చూడాల్సిందే..

## గంజాయి రవాణా నియంత్రణకు పార్సిల్ సర్వీస్ ఆఫీసు మేనేజర్లకు అవగాహన సదస్సు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



గంజాయి ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పోలీస్ కమిషనర్ రవి శంకర్ ఆదేశాలతో నగర పోలీసు కాన్ఫరెన్స్‌లో నగర వ్యాప్తంగా ఉన్న అన్ని పార్సిల్ సర్వీస్ ఆఫీసు మేనేజర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. నగరం మీదుగా కొన్ని పార్సిల్ సర్వీస్ సంస్థల ద్వారా గంజాయి అక్రమ రవాణా అవుతున్నట్టు సమాచారం ఉందనీ కావున గంజాయి అక్రమ రవాణా నేరమనీ తెలిపారు. తెలిసినా తెలియక పోయినా పార్సెల్స్‌లో డ్రగ్స్, గంజాయి పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆయా కేసులు పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అవగాహన చేసారు. ఈ కార్యక్రమంలో ఏ.డీ.సీ.పీ(సెబ్) బి.శ్రీనివాసరావు, ఏ.సి.పి(సెబ్) సుబ్బారావు, ఇన్స్‌పెక్టర్(సెబ్) రాజుల నాయుడు, పార్సిల్ సంస్థల ప్రతినిధులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం అంటే మరొకరికి ప్రాణం పోయడమే

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అన్నారు. నగర ఆర్మ్‌డ్ రిజర్వ్ ఆవరణలో పోలీసు రీజనల్ ఆసుపత్రిలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహిం చారు. నగర పోలీసు శాఖ తమ సమాజ సేవా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ఈ రక్త దాన కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఏ.రవిశంకర్ ముందుగా రక్తదానం చేసి, నగర పోలీసు శాఖకు, ప్రజలకు రక్తదానం చేయడంలో ఆదర్శప్రాయంగా నిలిచారు. ఏ.ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్, కే.జి.హెచ్ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన ఈ రక్త దాన శిబిరంలో నగర పోలీసు కమిషనర్‌తో పాటుగా నగర పోలీసు శాఖకు చెందిన మొత్తం 75 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, మహిళలలో సిజేరియన్, కేన్సర్ వంటి పలు రకాల వ్యాధులకు, కొన్ని మేజర్ ఆపరేషన్లు చేసేటప్పుడు రక్తం ప్రాధాన్యం అన్నిటికన్నా ఎక్కువ.. ప్రతీ ఒక్కరూ 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, ఈ విషయం అందరికి తెలియజేయమని తెలిపారు. అటు వంటి రక్త దానం చేయుటకు ముందుకు వచ్చిన అందరికీ తన అభినందనలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫక్కిరప్ప, డా.కే.కల్యాణి, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్, డా.ఎ.సుగంధి, ఎం.డి, పెథలజిస్ట్, డా.పద్మజ, డా.ఎస్. విజయ్ కుమార్, ఏడి, డా.ఎం. శ్రీనివాసరావు, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్, నగర పోలీసు ఉన్నతాధికారులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

గాజువాక, జూన్ 21,ప్రభాతవార్త



యోగాతో ఒత్తిడి తగ్గుతుందని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తీరైన శరీరాకృతి ఏర్పడుతుందని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి,యోగ శిక్షకురాలు ఎ.సంధ్యారాణి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో యోగా దినోత్సవ సందర్భంగా శుక్రవారం విద్యార్థినులకు యోగ శిక్షణను ఇస్తూ- యోగా వల్ల ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. అనంతరం సెయింట్ ఆన్స్ కళాశాల జూనియర్, డిగ్రీ విద్యార్థినులకు జాతీయ సేవా పథకం వాలంటీర్లకు ఎన్. సి.సి. క్యాడెట్స్‌కు ఆమె యోగాసనాలు తెలిపారు. కార్యక్రమానికి శిక్షకులుగా సంధ్యారాణితో పాటు ఎ.ఆదిలక్ష్మి, శివరంజని వ్యవహరించారు. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన శిక్షకులను, యోగా అభ్యసనం చేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సి పల్ డా.సిస్టర్ ప్రేమ కుమారి, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వై.అనసూయా దేవి, నదియా, అంజలీదేవి, అధ్యాపకులు జయశ్రీ, తులసి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం మానసిక ప్రశాంతత

గాజువాక, జూన్21,ప్రభాతవార్త



యోగా చేయడం వలన ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కల్గుతుందని పెదగంట్యాడ మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, కె.రమణజీ అన్నారు. శుక్రవారం పెదగంట్యాడ భవిత కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి కారులు ఇ.శ్రీనివాసరావు, కె.రమణజీలు పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు. భవిత కేంద్రం విద్యార్థులచే వివిధ భంగిమల్లో యోగా చేయించారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో యోగా దినోత్స వాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగసనాలు వేశారన్నారు. యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిత కేంద్రం ఉపాధ్యాయులు ఎం. సూర్యనారా యణ, బి.విజయభారతి, లక్ష్మి, ఎపి వికలాంగుల నెట్ వర్క్ కన్వీనర్ జీలకర్ర రమణ, భువనేశ్వరిదేవి, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం..

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం లారీని తప్పించే ప్రయత్నంలో స్కూటీని ఢీకొట్టిన ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని జానకయ్యపేట గ్రామానికి చెందిన కురందాసు కృష్ణ నక్కపల్లి ప్రాంతానికి పని మీద వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే ప్రయత్నంలో అనకాపల్లి నుంచి తుని వైపు వస్తుండగా లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయాలు అవ్వడం సంఘటన స్థలానికి హుటాహుటిన హైవే పోలీసు సిబ్బంది చేరుకొని ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఏఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## స్కూల్ బస్సును ఢీకొన్న ఐసర్ వ్యాన్..

### తృటిలో తప్పిన ప్రమాదం... ఇరువురి విద్యార్థులకు గాయాలు..

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు జాతీయ రహదారిపై అదుపుతప్పిన ఐచర్ వ్యాన్ విద్యార్థులతో వెళుతున్న శ్రీ చైతన్య పాయకరావుపేటకు చెందిన స్కూల్ బస్సును ఢీ కొట్టింది శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో ఇరువురు విద్యార్థులు గాయపడ్డారు. వేంపాడు జంక్షన్ వద్ద ఆగి ఉన్న చైతన్య స్కూల్ బస్సు కాకినాడ జిల్లా తుని వైపు నుంచి వస్తున్న ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది.! అదే సమయంలో వెనుకున్న వస్తున్న లారీ వ్యాన్ ను పక్కకు మళ్ళించడంతో పెద్ద ప్రమాదం తప్పింది స్కూల్ బస్ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించకపోతే పెద్ద ప్రమాదం చోటు చేసుకుండేది విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్కు పోలీసులు స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన విద్యార్థులకు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

## అనాథ పిల్లలకు పుస్తకాలు పంపిణీ..

నక్కపల్లి/ పాయకరావుపేట, జూన్ 21, ప్రభాతవార్త



ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభతో పాటు ముఖ్యమంత్రిగా నాలుగోసారి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం, అసెంబ్లీలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అడుగు పెట్టడం, హోం మంత్రిగా వంగలపూడి అనితకు అవకాశం దక్కడం వీటిని పరిష్కరించుకొని శుక్రవారం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ చేతుల మీదుగా అనాథ పిల్లలకు స్వీట్లు పుస్తకాలు పంపిణీ చేశారు. బిజేఆర్ ఫౌండేషన్ అధినేత స్వర్గీయ వరుపుల రాజాను గుర్తు చేసుకుంటూ తన భార్య సత్య ప్రభ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయడం ఆనందాన్ని కలిగించిందని నగేష్ అన్నారు. సమతా ఫౌండేషన్ విద్యార్థులకు ఈ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, టిడిపి నాయకులు ఉన్నారు.

## డబ్ల్యూఎన్ఎస్ కంపెనీ ఉద్యోగులకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన సదస్సు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




పోలీస్‌ఏ కమిషనర్ రవి శంకర్, ఆదేశాలతో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫక్కిరప్ప శుక్రవారం నగరంలోని ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలోని ఉద్యోగులకు డ్రగ్స్, గంజాయి దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పలు కళాశాలలు, యువత ఎక్కువగా ఉన్న సంస్థలకు వెళ్లి అవగాహన సదస్సులు నిర్వహించి, యువతలో డ్రగ్స్, గంజాయి ఇతర చెడు అలవాట్లు యొక్క దుష్పరిణామాలను వివరిస్తున్న విషయం విధితమే. ఈ మేరకు నగర పోలీసు జాయింట్ కమిషనర్ స్వయంగా డబ్ల్యూఎన్ఎస్ కంపెనీను సందర్శించి యువతకు డ్రగ్స్, గంజాయి దుష్పరిణామాలపై, ట్రాఫిక్ నిబంధనలపై, సైబర్ క్రైమ్‌పై, మహిళపై నేరాలపై, ఇతర అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్, వీడియోల రూపంలో ప్రత్యక్షంగా వివరిస్తూ అవగాహన కలిగించారు.

## పోలీసు సిబ్బంది గ్రీవెన్స్‌కి 30 వినతులు

### వినతులను పరిశీలించిన సీపీ రవిశంకర్ అయ్యనార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్ తమ కార్యాలయంలో నగర పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నగర ఎల్ అండ్ ఓ, ట్రాఫిక్, క్రైమ్, ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బంది శాఖా పరంగా ఉన్న తమ సమస్యలను నేరుగా సిపి రవిశంకర్‌కి వినతులుగా ఇచ్చేందుకు ప్రతీ నెలా మూడవ శుక్రవారం ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలి సిందే. తాజాగా శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 30 మంది సిబ్బంది తమ వినతులను సిపి రవిశంకర్‌కి తెలిపారు. వీటిలో ఇంక్రిమెంట్ రావడంలో జాప్యం జరిగిందని, డిప్యూటేషన్‌పై ఇతర వింగ్‌లకు వెళ్ళడానికి, ఆరోగ్య సమస్యలు, ప్రమోషన్‌లకు సంబంధించిన వినతులు అందజేశారు. సి.పి వినతులను పరిశీలించి అవసరమైన వాటికి తక్షణమే పరిష్కరించవలసినదిగా సంబంధిత సిబ్బందిని అదేశించారు.

## యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అరకు ఎంపి

అరకులోయ, జూన్ 21, ప్రభాతవార్త:



తనువును, ఆత్మను, మనసును ఏకం చేసే మహత్తర సాధనమే యోగా అని అరకు ఎంపి డాక్టర్ గుమ్మ తనూజరాణి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ దినోత్సవ శుభాకాంక్షలను ఎంపి డా.తనూజారాణి తెలియజేసారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునన్నారు. యోగా వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ యోగా చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసారు.

# యోగా నిర్వహించిన ఎన్‌సీసీ(నేవి)విద్యార్థులు

## యోగా ప్రపంచ వ్యాప్తమైందన్న ప్రకాష్ మండల్



జ్ఞానాపురం, జూన్21, ప్రభాతవార్త

ఎన్‌సిసి (13ఎ, నేవీ) యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్‌సిసి నేవీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు కల్నల్ ప్రకాష్ మండల్ నేతృత్వంలో పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులకు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగర్‌నగర్ బీచ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కేడిట్‌లు పాల్గొని యోగాసనాలు పాటించారు. ఆంధ్రా యూనివర్సిటీ ఆచార్యులు మదన్ మోహన్ విద్యార్థులకు యోగాసనాలు, వాటి నిర్వహణ వంటి అంశాలను తెలియజేశారు. అలాగే భారత ప్రధాని మోది యోగా దినాన్ని అంతర్జాతీయ స్థాయిలో పేరు తెవడంతో నేడు అంతార్జతీయ యోగ దినోత్సవంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో తొలిగా గురువందనం, వజ్రాసనం, పద్మాసనం వంటి ఆసనాలు కేడిట్‌లతో చేయించారు. విద్య, ఆరోగ్యం, మల బద్ధకం లేకుండా చేయడం, వంటి వాటిపై శ్రద్ధ వచ్చేలా ఉన్న ఆసనాలు విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రదానంగా ఒత్తిడి తగ్గించడంపై ప్రత్యేకంగా విద్యార్థులకు ఆసనాలు ఎలా ఉపయో గపడతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్, సుబేదర్ అనిల్ కుమార్, సుబేదర్ మేజర్ శ్రీనివాసులు, సిహెచ్ రఘువరెడ్డి తదితరులు కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన వందేభారత్ రైలులో డొల్లతనం బట్టబయలు అవుతుంది. క్రిందస్థాయి అధికారుల నిర్లక్ష్యం వలన రైలు ప్రయాణికులతో నిందలు తప్పడం లేదు. తాజాగా బోపాల్ నుంచి ఆగ్రాకు వందే భారత్‌లో ప్రయాణిస్తూన్న దంపతులకు ఇచ్చే భోజనం ప్యాక్‌లో పప్పు లో బొదింక వచ్చింది. దీంతో ప్రయాణికులు ఆందోళన చెంది రైల్వే టీటీ కి సమాచారం అందించారు.

# వందేభారత్ భోజనంలో బొద్దింక

విశాఖపట్నం, జూన్ 21ప్రభాతవార్త



సాధారణ రైళ్లలో పోలిస్తే వందేభారత్ రైలులో కాస్త టికెట్ ధర ఎక్కువగా ఉన్నప్పటికీ చాలా మంది దీనిలోనే ప్రయాణించేందుకు మక్కువ చూపుతున్నారు. తొందరగా గమ్యస్థానం చేరుకోవడమే కాకుండా ప్రయాణం సౌకర్యంగా ఉండటమే అందుకు కారణం కానీ ఈ రైళ్లలోని అందించే భోజన సదుపాయాలపై తరచ్చూ ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికైన ఉన్నస్థాయి అధికారులు వీటిపై దృష్టి సారించి

## ఈ నెల 24 నుండి 30 వరకు బిజినెస్ వేల్యూ డేస్‌ను ప్రకటించిన అమేజాన్

ఆరిలోవ, జూన్ 21, ప్రభాతవార్త

అమేజాన్ బిజినెస్ వ్యాపార కస్టమర్స్ కోసం జూన్ 24 నుండి 30 వరకు కొనసాగే తమ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం, బిజినెస్ వేల్యూ డేస్ ని ప్రకటిస్తున్నట్లు మీడియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం వ్యాపార కస్టమర్స్‌కు అదనపు ప్రయోజనాలు కేటాయిస్తుంది. కస్టమర్స్ స్మార్ట్ వాచెస్, హూమ్ అండ్ కిచెన్ ఉపకరణాలు, ల్యాప్ టాప్స్, ఆఫీస్ ఫర్నిచర్ , సెక్యూరిటీ కెమెరాలు, స్మార్ట్ టీవీలు, వంటి ఉత్పత్తులపై సాటిలేని డీల్స్ మరియు ఆఫర్స్‌ను ఆనందించవచ్చు. స్మార్ట్ ఆఫీస్ ఇంప్రూవ్‌మెంట్ ఉత్పత్తులలో 70 శాతం వరకు డిస్కౌంట్ ను ఆనందించవచ్చు. బిజినెస్ కస్టమర్స్ అదనపు క్యాష్ బాక్స్ 10 శాతంను 9999 వరకు ఈ ఉత్పత్తులపై పొందవచ్చు. డీల్స్ మరియు ఆఫర్స్‌కు అదనంగా, బిజినెస్ కస్టమర్స్ ఉచిత ప్రైమ్ సబ్ స్క్రిప్షన్ కోసం కూడా సైన అప్ చేయవచ్చు, వేగవంతమైన మరియు ఉచిత షిప్పింగ్‌ను ఆనందించవచ్చు, తమ అకౌంట్ కింద వారికి బహుళ టీమ్ సభ్యులను చేర్చడానికి అనుమతి ఇస్తుంది, ప్రతి టీమ్ కోస ం ఆమోదించబడిన పాలసీలు, బడ్జెట్ గార్డ్ రైల్స్‌ను వేరుగా ఏర్పాటు చేయవచ్చు, అమేజాన్ పే లేటర్ ద్వారా తక్షణ క్రెడిట్ ను నమోదు చేయడానికి బిజినెస్ కస్టమర్స్ తమ అర్హతను తనిఖీ చేయవచ్చు, బిజినెస్ వూల్యూ డేస్ సమయంలో తమ నగదు ప్రవాహాన్ని, అమేజాన్ బిజినెస్ బిల్ టు షిప్పు ఫీచర్‌తో జీఎస్టీ ఇన్ ఫుట్ క్రెడిట్ పై ఎలాంటి రాజీ లేకుండా వారు ఒక ప్రదేశం నుండి కొనుగోలు చేయవచ్చు మరియు వేరొక ప్రదేశానికి షిప్ చేయవచ్చు.

# నేడు ఎఎఫ్ 17వ రాష్ట్రస్థాయి సమావేశానికి సిద్దపాటు

## -రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్

జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త



అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ (అఆఫౌండేషన్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటి సమావేశంను ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు బిఎకె చాంబ ర్‌లో నిర్వహిస్తు న్నామని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్ర వారం నగరంలోని సాయిబాబా వీధిలో గల బిఎకె చాంబ ర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ కాకి నాడలో జరగనున్న 17వ రాష్ట్ర స్థాయి సమావేశానికి అఆ ఫౌండేషన్ న్యాయవా దులంతా హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.ఇది రాష్ట్ర సదస్సుకు సిద్దపాటు సమావేశం అని తెలిపారు. న్యాయవాదులు డా.తిగురుపల్లి బోసుబాబు, వాగుపల్లిచిన్నారావు, బొంటుకృష్ణారావు,పి.చలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రామోహన్‌నాయుడిని కలిసిన వెలమసంఘనాయకులు

విశాఖపట్నం, జూన్ 21 ప్రభాతవార్త



ఎంపీగా దేశంలోనే మంచి పేరుతెచ్చుకున్న ఎంపీ రామోహన్‌నాయుడుని ఆల్‌వెలమ సమన్వయకర్త అల్లు శంకరరావు కలసి శాలువాకప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలమ కలంలో ఒక మంచి ఆణిముత్యం గా పేరు తెచ్చుకున్నారని ఆయన తండ్రి యర్రంనాయుడు తనదైన శైలిలో ఢిల్లీ లో ప్రతిభచూపించి కేంద్ర మంత్రిగా కూడా పదవులు అలంకరించారని గుర్తు చేసుకున్నారు. పులి కడుపున పులే పుడుతుందని అని మరోసారి నిరూపిం చారని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలలో మరెన్ని మన్ననలు పొందాలని ఆయన సేవలు ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి తోర్పటు అందించాలని ఆక్షాంక్షించారు. కార్యక్రమం లో మాదిరెడ్డి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వాట్సాప్ గ్రూప్‌ల మోసాలపై హెచ్‌డిఎఫ్‌సి పలు సూచనలు

జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త

మభ్యపెట్టే నకిలీ వాట్సాప్ గ్రూప్‌లు మోసాలకు పాల్పడుతున్న ఉదంతాలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కస్టమర్లకు హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ లిమిటెడ్ సూచిస్తోంది. ఇలాంటి విషయాల్లో అత్యంత జాగ్రత్త వహించాలని సంస్థ పేర్కొంది.అలాడే ఎవరైనా వ్యక్తిలేదా సంస్థ స్టాక్ మార్కెట్లో సూచనాత్మకంగా, ఖచ్చితమైన రాబడులు ఇపి స్తామంటు ఆఫర్ చేసే స్కీములు లేదా రపోడక్టులను సబ్‌స్క్రయిబ్ చేయవద్దని, ఇలాంటివన్నీ చట్టవిరుద్దమని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు పేర్కొంది.తమ బ్యాంకుకు అనుబంధ కంపెనీగాను, దిగ్గజ బ్రోకింగ్ కంపెనీగాను హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ లిమిటెడ్ కార్యకలాపాలు సాగిస్తోంది.

# యోగాతో పరిపూర్ణమైన ఆరోగ్యం

జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త



యోగాతో పరిపూర్ణమైన ఆరోగ్యం చేకూరుతుం దని యోగా గురువు సొర్లపూడి గణేష్ పేర్కొ న్నారు. యోగా దినోత్స వంను పురస్కరించుకుని అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో భారత్ వికాష్‌పరిషత్ విశాఖపట్నంశాఖ ఝా న్సీ లక్ష్మిబాయి మహిళా శృాఖ సంయుక్తఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని బివిపి జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్‌చంద్‌జైన్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు.యెగాసనాలను వేసేవారు యోగ ప్రక్రియను ఆచరించేవారు తప్పనిసరిగా శాస్త్రీపద్దతిలో ఆహారాన్ని స్వీకరించాలని తెలియచేసి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈకార్యక్రమంలో బివిపి ప్రాంతీయస్థాయి ప్రతినిధి ఎంవివి సత్యనారాయణ, రాష్ట్రస్థాయి మీడియా ఇన్‌చార్జి ఎంవిరాజశేఖర్, బివిపి ప్రతినిధులు సిహెచ్‌వి సత్యనారా యణ, పి.శర్మిల, ఎంఎస్‌ఎల్‌శైలజ,పి.భాస్కరరావు,జిఎస్‌విమాణిక్యాల రావు, పి.వెంకటేశ్వరరావు. ఎస్.కృష్ణారావు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం యోగా గురువు సొర్లపూడి గణేష్‌ను ఘనంగా సత్కరించారు.

# ఎగుమతుల మార్కెట్ విశాఖదే ప్రశంసనీయ పాత్ర

విశాఖపట్నం, జూన్ 21ప్రభాతవార్త



భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సిద్ధంగా ఉందని ఎగుమతుల మార్కెట్లో విశాఖ ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తుందని విశాఖ ఎస్బీఐ డిప్యూటీ జనరల మేనేజర్ పంకజ్ కుమార్ అన్నారు ఓ హోటల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓవర్సీస్ శాఖ ఆధ్వ ర్యంలో ఎగుమతిదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ అమరావతి సర్కిల్‌కుమార్ మోహిత్లు మాట్లాడుతూ వినియోగదారులకు అతు యత్తమ సేవలు సరసమైనక్రెడిట్, పోటీ ట్రజరీ రేట్లు అందిస్తున్నట్లు తెలిపారు. విశాఖ లోని ఈ బ్రాంచ్ ఎంతో మంది పెద్ద మధ్యతరగతి సంస్థల అవసరాలను తీరుస్తుందని అనేక ఉత్పత్తులను సేవలను అందిస్తుందన్నారు. చిన్న, మధ్యతరగతి పరిశ్రమల నిర్వహించే వారికి సైతం ట్రేడ్ రీసివబుల్స్ ఎలక్ట్రానిక్ డిస్కౌటింగ్ సిస్టమ్ స ఇటీవలే కార్య కలా పాలను ప్రారంభించామన్నారు. ఈసమావేశంలో పాల్గొన్న ఎక్స్‌పోర్టర్ కస్టమర్లకు వినియోగదారులకు అంది స్తున్న క్రెడిట్ అండ్ ఫారిన్ ఎకెరేంజ్ వివిధ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సిఐఐ ప్రతి నిధులు సంబందిత పథకాలు విధానాలపై ప్రదర్శనలు కూడా చేశారు. విశాఖ రీజనల్ మేనే జర్లు సంజీవ్ కుమార్, దెబ్బాద్‌బాల సుబ్రహ్మణ్యం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఓవర్సీస్ బ్రాంచ్ చక్రధర్ గారపటి పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ఉమాచంద్రమౌళీశ్వరస్వామి వారి కళ్యాణం

జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త



డాబాగార్డెన్‌లో గల దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీఉమా చంద్రమౌళీశ్వరస్వామి వారి దేవాలయంలో స్వామివారి వార్షిక కళ్యాణమహోత్సవం ఆలయ ఇఒ జివి రమాబాయి సారథ్యం లో అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు జి.భార్గ వశర్మ శైవాగమ సంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రాలతో శ్రీఉమా చంద్రమౌళీశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహిం చారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రాలు, పాల్గొన్నవారికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో పూజ్యగురుదేవులు బ్రహ్మశ్రీ అక్కక్షష్యుల రమేష్ శర్మ, ప్రముఖ ఆధ్యాత్వికవేత్త ఎంవిరాజశేఖర్, సుకు మార్, కెపిరెడ్డి, ఆలయ సిబ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోజువారి ఆహారంలో పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

విశాఖపట్నం, జూన్ 21ప్రభాతవార్త

రోజు తీసుకునే ఆహారంలో పోషకాలు కలిగిన పదార్ధాలకి ప్రాధాన్యత ఇవ్వాలని వాటిని రోజువారి ఆహారంలో భాగంగా చేసుకోవాల్సి ఉందని నటి సోహా అలీఖాన్ మాక్స హెల్త కేర్‌లో రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దర్ న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ మెరుగైన శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం కోసం యోగాను రోజువారీ జీవితంలో చేర్చడం ఎంత ముఖ్యమో పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం కుడా అంతేముఖ్యం కాల్షియం, విటమిన్, ఇ వంటి 15ముఖ్యమైన పోషకాలు ఉన్నాయన్నారు. బాదంపప్పులు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి బరువు కొలెస్ట్రాల్ స్థాయిలనున నిర్వహించడంలో సహాయపడతాయన్నారు రోగనిరోధక శక్తిని మద్దతు అందిస్తామయనీ ఆల్మండ్ బోర్డ ఆఫ్ కాలిఫోర్నియా నిదులతో ఇటీవల విడుదల చేసిన విటార్డ అధ్యయనం వెల్లడించినదాని ప్రకారం బాదంపప్పులు కండరాల నొప్పులను తగ్గించడానికి వ్యాయామాల అనంతరం రికవరీని మెరుగుపరచడంలో సహాయ పడతాయనీ చెప్పారు.

# సినిమాలు సమాజానికి మేలు చేసేదిశగా పనిచేస్తాయి

జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త



నగరంలో ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన సినీ తారలు అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల విద్యా ర్థులతో సినీ తారలు కాసేపు సందడి చేసారు. సమాజంపై సినిమాల ప్రభావం ఏవిధంగా ఉందో విద్యా ర్థులకు తెలిపారు. ప్రస్తుతం సినిమాల ద్వారా కల్గు తున్న ప్రయోజనాలను వివరించారు. ఈసందర్భంగా దర్శకుడు వి.సముద్ర మాట్లాడుతూ సినిమా కేవలం వినోదంకాదని, సమాజానికి మేలుచేసే దిశగా కూడా ఇది పనిచేస్తుందని ఈ విషయాన్ని ప్రతిఒక్కరు గమనించాలన్నారు.ఈకార్యక్రమంలో సందేశాత్మక చిత్రాలు నిర్మించిన దర్శకుడు వి.సుముద్ర, సంగీత దర్శ కుడు డాక్టర్ రవిశంకర్, హీరోయిన్స్ అవ్యక్త, హానీబి,గాయకులు రాము, పియూష్ అంబోర్, శుభప్రదం నిర్మాత తిలక్, టిడిపి నాయకులు సతివాడ శంకర్రావు, స్కూలు ప్రిన్సిపాల్ ఎంవివి సత్యనా రాణవైస్‌ప్రిన్సిపాల్ ఎంఎస్‌ఎల్ శైలజ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 21ప్రభాతవార్త



డా. వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ప్రపంచ యోగా దినొత్సవం ప్రిన్సిపాల్ డా.ఐ విజయ్ బాబు ఆధ్వర్యంలో అత్యంత వైభ వంగా జరిగిది. ఆంధ్రవిశ్వ విద్యాలయం యోగ విలేజ్ నుంచి విచ్చేసిన మురళీకృష్ణ రామచంద్ర మిషన్‌కు సంబంధించి పద్మలీల రమ్య ఈ కార్యక్రమంలో యోగా శిక్షణ ఇచ్చారు. కళాశాల యోగా కోఆర్డినేటర్ డాక్టర్ ఎ వి రమేష్ జాతీయ సేవా పధఖం అధికారులు డా. పోలా ఉమామహేశ్వరరావు డా.లక్ష్మి డా.జి విజయప్రతాప్, ఉన్నత భారత్ అభియాన్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ వి రమారావు, రామకృష్ణ లక్ష్మణరావు, రెడ్ రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ కే సంధ్యారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ భరత్‌ను కలిసిన విశాఖ జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఎన్నికల్లో విశాఖపట్నం పార్లమెంట్ ఎన్డీఎ కూటమి అభ్యర్థి మతుకుమిల్లి శ్రీభరత్ విజయం సాధిం చడంతో లాసెన్స్‌బే కాలనీ విశాఖపట్నం పార్లమెంట్ ఆఫీలో మర్యాద పూర్వకంగా విశాఖ జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, విశాఖజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు నల్లబిల్లి సత్యనారా యణ, పొట్నూరు శంకర్, మీసాల రామారావు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయలంలో మాన్యూసూక్త హోమం

విశాఖపట్నం, జూన్ 21ప్రభాతవార్త



విశాఖ మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో వైశాఖ పౌర్ణమినాడు ఉదయం 9గంటల నుంచి మాన్యుసూక్త హోమం జరిగింది. ఈ హోమం రుసుము 516/- రూపాయలు గాను సదరు హోమం ప్రతి నెల పౌర్ణమి తిధినాడు జరుగును. ఈ హోమం ఫలితం నరగోషా శుత్రుగోషా ఋణబాధ గ్రహదోషానివారణ, కార్యసిద్ధి కలుగును అని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

# పంచాయితీ కార్యాయలంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలు

ఆనందపురం, జూన్ 21ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అదికారులు మండలంలోని గంభీరం పంచాయితీ కార్యాలయంలో శు క్రవారం ముఖ్యమంత్రి చం ద్రబాబు నా యుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళా యణ్ ఫోటోలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ వానపల్లి లక్ష్మీ మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు పంచాయితీల సమస్యలపై అవ గాహన ఉన్న పవన్‌కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. వైసీపీ పాలన లో నిర్వీర్యం అయిపోయిన సంచాయితీలు పూర్వవైభవం సంతరించు కొనున్నాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ అప్పలనాయుడు మాజీ సర్పంచ్ వానపల్లి ముత్యాలరావు, కార్యదర్శి చలపతి, ఉప సర్పంచ్ బొట్టా శ్రీను, దల్లి రాంబాబు ధర్మావతి తదితరులు పాల్గొన్నారు.

# యోగాసనాలతో మానసిక ఒత్తిడి దూరం

ఆనందపురం, జూన్ 21ప్రభాతవార్త



యోగాసనాలతో మానిసిక ఒత్తిడిని జయంచడానికి యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయిని ఆనందపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైధ్యాధికారి ఎం గంగునాయుడు చెప్పారు. ప్రపంచ యోగాదినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆరోగ్య కేంద్రం లో యోగా శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ యోగా వలన ఆరోగ్యకరమైన జీవన విధానం అలవాటు అవుతుందని చెప్పారు. యోగాను ప్రజలు వారి జీవన విధానంలో ఒక భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షహనాజ్ సాధియా సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు. కుసులవాడ పంచాయితీ గుండం చెరువు వద్ద ఉపాధి హామీ కూలీలు నిర్వహించిన యోగా దినోత్సవం కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీ పాల్గొని యోగసనాలు వేశారు. యోగా వల్ల మానిసిక పరిపక్వత పెరుగుతుందని ఆమె చెప్పారు. కార్యదర్శి జీవనలత, విఆర్‌పి సూర్యనారాయణ కూలీలు పాల్గొన్నారు. అలాగే ఆనందపురం భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దివ్యాంగులు విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు కలమట శ్రీనివాసరావు నాగమణి పాల్గొన్నారు.

# ఐప్రొటెక్ట్ స్మార్ట్ టర్మ్ ప్లాన్‌పై 15శాతం లైఫ్‌టైమ్ డిస్కౌంట్

విశాఖపట్నం, జూన్ 21ప్రభాతవార్త

అత్యధిక అమ్ముడవుతున్న తమ టర్ మ ఇన్సూరెన్ స పాలసీ ఐప్రొటెక్ట స్మార్ట కోసం చెల్లించే మొత్తం ప్రీమియం లపై మహిళలకు ప్రతే ్యంగా 15శాతం లైఫ్‌టైమ్ డిస్కౌంటు ను అందిస్తున్నట్లు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. అంతేగాకుండా ఉద్యోగం చేసే మహిళలకు తొలి ఏడాది ప్రీమియం పై అదనంగా 15శాతం డిస్కౌంటు ను అందిస్తున్నట్లు తెలిపింది తమకు తాము ఎంతగానో ప్రీమియంచే కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రతను అందించడంలో మహిళలకు సాధికారత కల్పించేందుకు ఇది తొడ్పడగలదని సంస్థ పేర్కొంది. ఒక్కసారి ఆసుపత్రిలో చేరితే పట్టణ ప్రాంతాల్లోని ప్రవేటు ఆసుప త్రిల్లో ఖర్చులు రూ. 1లక్ష పైగానే ఉంటున్నాయి కాబట్టే ఇటువంటి తీవ్ర అనారోగ్య సమస్యలకు చికితస పొందేందుకు అవసరమైన ఆర్థిక వనరుల గురించి మహిళలు ముందుగానే ప్లాన్ చేసుకోవడం కీలకంగా ఉంటోంది. కుటుంబ శ్రేయస్సు కొసం జాగ్రత్తలు తీసుకుంటూ సంరక్షకులుగా ఉంటూ మహిళలు అనేక త్యాగాలు చేస్తారు. అలా స్ఫూర్తిమంతగా నిల్చే మహిళలకు గుర్తింపుగా మేము అత్యధిక ప్రజాదరణ పొందిన మా బీమా పాలసీకి సంబందించి అన్ని ప్రీమియంపై 15శాతం లైఫ్‌టైమ్ డిస్కౌంటు నుప్రకటించడం గర్వకారణంగా భావిస్తున్నాం కుటుంబ ఆర్థిక వయ్యవహారాల్లో వర్కింగ్ ఉమెన్ కూడా సమాన బాధ్యతలు తీసుకుంటున్నారు. ఒక ప్రకటనలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పల్టా తెలిపారు.

# లోవోల్టేజ్ సమస్య పరిష్కరించండి

అగనంపూడి, జూన్ 21, ప్రభాతవార్త



అగనంపూడి పరిసర ప్రాంతాల్లో లో వెల్టేజ్ సమస్య పరిష్కరించాలని వార్డ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ఏపీఈపీడీసీఎల్ కసింకోట అసిస్టెంట్ ఇంజనీర్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అగనంపూడి గ్రామాల్లో వోల్టేజ్ వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. టోల్గేట్ విద్యుత్ కలెక్షన్ పై ఎంక్వయిరీ చేసి నిబందనలకు విరుద్ధంగా ఇచ్చిన కలెక్షన్ తొలగించాలని ఈ వినతిపత్రంలో కోరారు. ఆయన వెంట పళ్ళ నాగేశ్వరరావు మాడిష కనకరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అగనంపూడి జూనియర్ కళాశాలలో

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

అగనంపూడి, జూన్ 21ప్రభాతవార్త



అంతర్జాతీయ జాతీయ యోగా దినో త్సవం సందర్భంగా అగనంపూడి హోమి యోపతి మెడికల్ ఆఫీసర్ డా. కె కళావతి ఆధ్వర్యంలో స్థానిక ప్రభు త్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార యక్రమంలో ఆమె మాట్లా డుతూ ఆయుష కమిషనర్ ఆదేశాల మేరకు యోగ డే నిర్వహిస్తున్నామని యోగ వల్ల మనిషి మానసిక ఒత్తులు లేకుండా శరీరవ్యాయము వలన ఆరోగ్యంగా వుంటారని ప్రతిరోజజు నిర్వహిం చాలని ప్రపంచ వ్యాప్తంగా జూన్ 21వ తేదీన యోగ డే నిర్ణయించారని అన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ జి సుధాకర్ బాబు మాట్లాడుతూ యోగ వలన కేవలం శరీరక మానసిక ఆరోగ్యమే కాకుండా మనలో క్రమశిక్షణ కూడా అలవాటువుంతుంద సూర్యాదయానికి ముందు మేలుకోవడం దిన చర్యలో భాగమైపోతుంది ప్రస్తుత విద్యార్ది దశలో ఉన్న యువత యువకులకు యోగ ఎంతో దోహదపడుతుందని అన్నారు.రాజయోగి బి కే చంద్రశేఖర్ బాయ్ విద్యార్థులకు వివిధ రకాలైన యోగ ఆసనాలు నేర్పడం జరిగింది. అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించకొని మెడిటేషన్ చేసిన బికే సోమేశ్వరుని యోగ ఆసనాలు నేర్పిన పీకే చంద్రశేఖరబాయ్ ని ఘనంగా సన్మానించారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ సభ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో విశాఖ జిల్లా లైనస క్లబ్ చైర్‌పర్సన్ కడిమి హనుమంతరావు అగనంపూడి దివ్యజ్యోతి భవన ఇంచార్జి బీకే రామకోటి అగనంపూడి జోన్ శ్రీసత్యసాయి భజన మండలి కోకన్వీనర్ విందుల వరహాలు కొండయ్య వలస మరిడిమాంబ ఆలయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లా రవిప్రసాద్, డా. కే జె నాయుడు, కాలేజీ లెక్చరర్స్ రత్నం శివ దయాల్ దివ్య ఎం శ్రీదేవి ఆదినారాయణ నాగేశ్వరరావు, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# బెజవాడలో శ్రీకనకదుర్గమ్మని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



మాధవధార, జూన్21, ప్రభాతవార్త

విజయవాడలో ఇంద్రకీలాద్రిపై కొలువైవున్న కనకదుర్గ అమ్మవారిని విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు ,దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ దర్శించుకున్నారు. శాసనసభలో సమావేశాల్లో భాగంగా అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సాయంత్రం అమ్మవారి దర్శనం తదనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఈరోజునుంచి ప్రజాపాలన కొనసాగుతుందని నియంత పాలనకు చరమ గీతం పాడిన ప్రజల తీర్పు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజులలో సంక్షేమంతో పాటు అభివృద్ధిలో రాష్ట్రం పరుగులు తీస్తుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దలు వేణు ,సునీల్, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రభాత వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాడుగుల, చోడవరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 24-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెంబర్ 9848306312

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు



శృంగవరపుకోట, జూన్ 21, ప్రభాతవార్త
విజయవాడలోని రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాల యంలో ఆయనను ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్య నారాయణ (సత్తిబాబు) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



గరివిడి, జూన్ 21, ప్రభాతవార్త
గరివిడి వాసవి నగర్‌లో గల వాసవీ యోగా పీఠంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గత రెండు దశాబ్దాలుగా ఉచితంగా యోగా విద్యను అందిస్తున్న యోగా గురువు అల్లం కనకేశ్వరరావుకి సభ్యులు ఘనంగా సత్కరించి సేవలను కీర్తించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు యోగా ప్రాధాన్యత, ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు ప్రదర్శించిన పలు విన్యాసాలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వాసవి యోగా పీఠం వ్యవస్థాపకులు వి.వి.ఎస్.ఎస్.ఎస్ గుప్తా, ఎ.సత్యశ్రీనివాస్, ఓంశాంతి లత, మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకటరావు, సర్పంచ్ పి.ప్రమీల, పి.కుమార్, రిటైర్డ్ ఎంఈఓ జమ్ము మహలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు. తనకు సత్కరించిటం పట్ల యోగా గురువు కనకేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గరివిడి పశువైద్య కళాశాల, కాపు శంబాం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. పశు వైద్య కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను నేతృత్వంలో జరిగిన యోగా వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాపుశంభాం ఉన్నత పాఠశాల ప్రదనోపాధ్యాయులు డి.రాము ఆధ్వర్యంలో జరిగిన యోగా వేడుకల్లో చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన యోగా విన్యాసాలు అబ్బురపరిచాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ యాక్ట్‌ను పక్కాగా అమలు చేయాలి...



విజయనగరం, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి
ప్రతీ నెలలో ఏదో ఒకరోజు కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాలు జరిపి (ఆర్టీఐ) సమాచారాన్ని అడిగిన వారికి పక్కాగా సకాలంలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిలా కన్వీనర్ బంకురు జోగినాయుడు ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ముఖ్య సమాచార కమిషనర్, న్యూఢిల్లీ వారి మానవ హక్కుల వేదిక నుంచి ఒక ప్రాతినిధ్యాన్ని ఇస్తూ ఆర్టీఐ యాక్ట్‌ను పక్కాగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవం

విజయనగరం, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచ, భారత దేశ వ్యాప్తంగా ఈ యోగా దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో బిజెపి అసెంబ్లీ పరిధిలో పట్టణంలో కొత్తపేట మండలం జంక్షన్ దగ్గరలో ఉన్న శ్రీమన్నార్ రాజ్‌గోపాల్‌స్వామి ఆలయ ప్రాంగణంలో యోగా గురువు కాంతారావు, కరణం కొండలరావు సారథ్యంలో ఎన్డీఏ కూటమి బిజెపి, టీడీపీ, జనసేన సభ్యులు ఆధ్వర్యంలో యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బారతీయ జనతాపార్టీ కన్వీనర్ ఇమంది సుదీర్ మాట్లాడుతూ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన భారత ప్రదాని నరేంద్రమోడీ దేశంలో ఉద్భవించిన అనేక భారీయ సనాతన వైదిక కళలను ప్రదానమైన యోగా విద్య కళను విశ్వవ్యాప్తంగా ఆదరణ, ప్రాచుర్యం పొందే విధంగా చేశారన్నారు. బిజెపి, టీడీపీ, జనసేన నాయకులు మజ్జి రమేష్, లడ్లూ రాజకుమార్, పేరి రామయ్య, పడగల శ్రీను, చక్రవర్తి, కుప్పిలి మోహనరావు, పాల్గొన్నారు.

# వరి విత్తనాలు పంపిణీ



వేపాడ, జూన్ 21, ప్రభాతవార్త
వేపాడ మండల నీలకంఠరాజపురం గ్రామంలోని రైతులకు తెలుగుదేశం, వైఎస్సార్ సిపి నేతలు శుక్రవారం మధ్యాహ్నం వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ రాజపురం సర్పంచ్ గొటివాడ దేవి, చినగుడి పాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, తెలుగుదేశం, వైసీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం వైద్యాధికారి రవిచందర్



పాచిపెంట, జూన్ 21, ప్రభాతవార్త
యోగాతోనే ఆరోగ్య ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి 2 ఎం.రవిచంద్ర అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ప్రపంచ యోగ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వైద్యాధికారి ఎం.రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రవిచంద్ర మాట్లాడుతూ యోగా శరీరానికి చాలా అవసరమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే యోగా చేయడం వల్ల శారీరకంగా మానసికంగా యోగ ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పిహెచ్‌సి ఆవరణలో వివిధ రకాలు యోగాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శోభారాణి, పిహెచ్ఎస్, పిఎస్ఎంలు ఆసుపత్రి సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

# యోగా సాధనతో శారీరక మానసిక దృఢత్వం



చీపురుపల్లి, జూన్ 21, ప్రభాతవార్త
యోగా సాధనతోనే ప్రతి ఒక్కరికి మానసిక శారీరక దృఢత్వం కలుగుతుందని చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముఖరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం చీపురుపల్లి సర్కిల్ కార్యాలయ పరిధిలో డిఎస్పీ చక్రవర్తి ఆదేశాల మేరకు చీపురుపల్లి పోలీస్టేషన్ ఆవరణలో యోగా క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకించి పోలీసు వృత్తి పట్ల శారీరక మానసిక వత్తిడిలు పెట్టుకోవడానికి యోగా సాదన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎస్.ఐ కె.కిరణ్‌కుమార్ నాయుడు, గరివిడి బుదరాయవలస ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# 30 లక్షలతో హార్టికల్చర్ అభివృద్ధికి ప్రణాళికలు

రామభద్రపురం, జూన్ 21, ప్రభాతవార్త
మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వంద ఎకరాలు హార్టికల్చర్ అభివృద్ధికి ప్రణాళిక నిర్వహించామని ఎంపిడిఓ ఈశ్వరమ్మ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది 30 ఎకరాల్లో హార్టికల్చర్ అభిశృద్ధి చేస్తున్నామని అన్నారు. ఎకరాకు లక్షా 13 వేల రూపాయలు ఖర్చు చేయనున్నామని ఆమె తెలిపారు. అలాగే వంద రోజులు పని పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీవో గొలగాన త్రినాధరావు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, శేఖర్ పాల్గొన్నారు.

# యోగాతోనే అందరికీ ఆరోగ్యం : ఏఓ పార్వతి

సాలూరు, జూన్ 21, ప్రభాతవార్త



ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం అధికారులు, సిబ్బంది ప్రత్యేక కార్యక్ర మాలను నిర్వహించారు. శుక్రవారం ఉదయం కార్యాలయం ఆవరణలో అధికారులు సిబ్బంది యోగాసనాలు వేసి ప్రతిరోజూ యోగా చేస్తే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ గొలపల్లి పార్వతి, జూనియర్ అసిస్టెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొలతలు ప్రకారం రోడ్డు పనులు చేపట్టాం...



దత్తిరాజేరు, జూన్ 21, ప్రభాతవార్త
తారురోడ్డు పనులు టోల్‌గేట్ పనులు రెవెన్యూ కొలతలు ప్రకారం రోడ్డు పనులు చేపట్టామని ఆర్అండ్‌బి ఏఈ సురేష్ కుమార్ అన్నారు. టోల్‌గేట్ పనులు చేసేటప్పుడు పక్కనే సాగునీరు కాలువలోకి కొంత మట్టి పడిపోవడంతో కాలువ కప్పుడి పోయింది. ఏడొంపులు గెడ్డ నుంచి ఇరిగేషన్ చానల్ నిమ్మాది కట్టు కాలువ నీరు జగ్గరాజు చెరువుకు నీరు వచ్చి చెరువు నిండుతుందని రైతులు అన్నారు. ఈ చెరువు నుంచి 10 అనుబంద చెరువులకు నీరు వెళుతుందని దాని ద్వారా సుమారు వెయ్యి ఎకరాల వరకు పంటలు పడుతాయన్నారు. రోడ్డు విస్తీర్ణపనులలో కలువ కప్పి పోవడంతో చెరువుకు నీరు రాకపోవడంతో రైతులు ఇరిగేషన్ అర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేశారు. రైతులు ఫిర్యాదు మేరకు అదికారులు స్పందించి శుక్రవారం కాలువకు పరిశీలించారు. ఇప్పుడు పోయిన కాలువలను జెసిబితో తవ్వించి చెరువుకు నీరు వచ్చేలా కాలువపనులు చేయిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సర్వేయరు గ్రామ పెద్దలు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# కళాశాలలో అంతర్ జాతీయ యోగ దినోత్సవ ర్యాలీ



గుర్ల, జూన్ 21, ప్రభాతవార్త
స్థానిక జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్.సి.ఎస్ పిఓ ప్రసాద్ మాస్టారు గుర్ల కళాశాల నుంచి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పలు అసనాలు వేసి వాటి ప్రాముఖ్యతపై విశ్లేషించారు. కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కమార్ మాట్లాడుతూ యోగాసనాల వేస్తే మానసిక ఆరోగ్యం లభించి శరీర రుగత్మతలు తొలుగుతాయని తెలిపారు. కాబట్టి యోగ డే రోజునే మాత్రమే కాకుండా ప్రతి నత్యం వ్యవహారిక చింతనను పక్కన పెట్టి పది నిముషాల పాటు అబ్యానం చేయడం ల్ల మానసిక శారీరక, ఆరోగ్యాలను ప్రసాదిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సిబ్బంది ఉండాలి...




గరుగుబిల్లి, జూన్ 21, ప్రభాతవార్త
గ్రామ సచివాలంలో మండల తహశీల్దార్ కొర్ర జయ ఆధ్వర్యంలో రెవెన్యూ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో రెవెన్యూ సమస్యలు ప్రజలకు అత్యంత అవసరమైనవని వాటిని సకాంలో పరిష్కరించి రైతులకు సంతోషాన్ని కలిగించాలని అంతేగాని వాటిని నిర్లక్ష్యం చేసి సమస్యలను పరిష్కరించినచో ఆ సిబ్బందిపై చర్యలు తీసుంటామని ఆమె హెచ్చరించారు. ఉప తహశీల్దార్ పి.ఎస్.లక్ష్మి కుమార్ మాట్లాడుతూ సమాజంలో రెవెన్యూ అత్యంత పాత్ర పోషిస్తోందని, రైతుల సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్రాంతి రెవెన్యూ సిబ్బంది ముదిలి సత్యనారాయణ, అలజంగి గౌర్నాయుడు, తెంటు బీముడు, ఏ. సుబ్రహ్మణ్యం, జి.బాలబాబులను రెవెన్యూ డే సందర్భంగా వారిని సన్మానించారు. వీరితో పాటు రావుపల్లి సర్పంచ్ బి.మహేష్ పాల్గొన్నారు.

# ఆడపిల్లలను చదివించండి..



కురుపాం, జూన్ 21, ప్రభాతవార్త
నీలకంఠాపురం, టోంపలపాడు, గుమ్మ, మొండెంఖల్లు, గుమ్మడిగూడ, కురుపాం గ్రామాలలో జిల్లా కలెక్టర్, ఐసిడిఎస్ పి.డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆడపిల్లలను చదివించడి రక్షించండి అనే కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ కె.విజయగౌరి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆడపిల్లలను చదివిస్తే సమాజంలో నిలదొక్కుకుంటారని అన్నారు. అలాగే బాల్య వివాహాలు చేయకూడదని లింగ వివక్షత చూపకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



కొత్తవలస, జూన్ 21, ప్రభాతవార్త
మండల కేంద్రంలో ఉన్న వాగ్దేవి కళాశాల, ఎస్టీ ఆన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కోటిన మహేశ్వరరావు ఉపాధ్యాయులైన పాఠశాల ఎన్‌సిసి ఎఎస్ఓ ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ కోటిన మహేశ్వరరావు, సిస్టర్ సుధారాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



పార్వతీపురం, జూన్ 21, ప్రభాతవార్త
అంతర్జాతీయ యోగా దినోత్సవం పార్వతీపురంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో సూర్య యోగ కేంద్రం, పతంజలి యోగా కేంద్రం, బ్రహ్మకుమారి సంస్థ, ఇతర శిక్షణా కేంద్రాల సౌజన్యంతో యోగా దినోత్సవం జరిగింది. ఈ కార్యమంలో ముఖ్య అతిధిగా పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచలో ప్రతి రంగంలో తీవ్ర పోటీ నెలకొందని,దాంతో మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. శారీరక శ్రమ తగ్గిందని అందువల్ల చిన్న వయస్సులోనే ఉబకాయం, మదుమేహం, రక్తపోట వంటి వ్యాధులకు గురవుతున్నారని, మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యానికి యోగ ఎంతగానో దోహపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ నోడన్ అధికారి డాక్టర్ బి.సుశీల, జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో పండ్లు పంపిణీ




బలిజిపేట, జూన్ 21, ప్రభాతవార్త
తమరాడ గ్రామానికి చెందిన జనసేన నాయకుడు పడాల జయరాం కుమారె తేజస్విని పుట్టినరోజు సందర్భంగా పార్వతీపురం ఆశా జ్యోతి అనాధాశ్రమంలో పండ్లను పంపిణీ చేశారు. కాగా గ్రామంలో పేద ప్రజలకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరితో పాటు వీరి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. వీరితో పాటు స్నేహితులు చిలకపలి మురళి, వై.మురళి పాల్గొన్నారు. ఇలా చేయడంలో ఎంతో సంతృప్తినస్తుందని వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యేగా కోళ్ల ప్రమాణ స్వీకారం



శృంగవరపుకోట, జూన్ 21, ప్రభాతవార్త
తాడేపల్లిలోని శాసనసభలో ఎస్.కోట నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేగా గెలు పొందిన కోళ్ళ లలితకుమారి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. కోళ్ళ లలిత కుమారి ఎస్.కోట నియోజకవర్గ నుంచి 2009-2014లో వరుసగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో కోళ్ళ ఓటమి చెందగా 2024లో బారీ మెజారిటీతో ఆమె గెలు పొందారు. ఆమె ప్రమాణ స్వీకారం చేసినందుకు ఎస్.కోటలో ఉన్న గ్రామీణ పట్టణ టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# అసెంబ్లీలో ప్రమాణ శ్రీకారం చేసిన బేబినాయన



బొబ్బిలి, జూన్ 21, ప్రభాతవార్త
అసెంబ్లీలో బొబ్బిలి ఎమ్మెల్యేగా ఆర్‌వి ఎస్‌కె కె రంగారావు (బేబినాయన) ప్రమాణస్వీకారం చేసారు. అనంతరం ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడును, మంత్రి నారాలోకేషను కలసి ఆలింగనం చేసుకొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి బేబినాయనను ఆతీ మ్రయ సంభాషణతో అభివందనం చేసి సరైన సమయంలో సము చిత స్థానం కల్పిస్థామని అభయ హాస్తాలు అందజేసారు. నాయన ప్రమాణ శ్రీకారం చేయడంతో కోటలో బొబ్బిలి నియోజకర్గంలో అభిమానులు ఉత్సాహంకు హద్దులు లేవు.భాణ సంచాపేల్చి అభిమానులు స్వీట్లు పంచుకొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# అదును చూసి వరినాట్లు వేయాలి



పాచిపెంట, జూన్ 21, ప్రభాతవార్త
రుతుపవనాలు ఇంకా పూర్తిగా వ్యాప్తి చెందని నేపథ్యంలో రైతులు అదును చూసుకుని మాత్రమే వరి విత్తనాలు నారు పోసుకోవాలని వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. ముదురు నారు నాటు కోవాల్సిన పరిస్థితి ఏర్పడి 20 శాతం దాకా దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు. మండలంలోని విశ్వనాధపురం, పనువలస, కర్రివలస, కూనం, బందవలస రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు, విత్తన సరఫరాను ఆయన పరిశీలించిన తరువాత పత్తి పంట క్షేత్ర సందర్శన చేసిన సందర్భంగా రైతులతో మాట్లాడుతూ 20 రోజుల నారు నాటుకున్నట్లయితే వరి పంట దిగుబడి బాగుంటుందని కాబట్టి తొందపడి నారు పోసుకోవద్దని అదను చూసుకుని మాత్రమే నాట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎఎలు మోహన్, అశ్విని, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మా డబ్బులు మాకు ఇప్పించండి ... ఎన్నికల సిబ్బంది ఆవేదన



చీపురుపల్లి, జూన్ 21, ప్రభాతవార్త
మా డబ్బులు ఇప్పించండి ఎన్నికల సిబ్బంది ఆవేదన చీపురుపల్లి ప్రభాకర్ జూన్ 21 గడచిన సార్వత్రిక ఎన్నికలలో చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో ఎన్నికల సిబ్బందిగా వీఆర్ఓలుగా పలు రకాల విధులు నిర్వహించిన తమకు రావాల్సిన డబ్బులను ఇంతవరకు ఎన్నికల అధికారులు చెల్లించకపోవడం పట్ల చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయం వద్ద ఎన్నికల విధులు నిర్వహించిన పలువురు ఆందోళన చేపట్టారు. ఎన్నికలలో విధులు నిర్వహించడంతో పాటు తమ సొంత డబ్బులను సైతం ఖర్చు పెట్టుకుని బాద్యతగా తమ ఉద్యోగ నిర్వహించినప్పటికీ అరకొరగా విధులు చెలి ంచి అధికారులు చేతులు దులుపేసుకోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు గడచి పోయి పాలకవర్గం సైతం ఏర్పాటు అయిపోతున్నప్పటికీ తమకు రావాలి ్సన నిదులు ఇంతవరకు రాకపోవడం విచిత్రంగా ఉందంటున్నారు. జిల్లా ఎన్నికల అధికారులు సమస్యపై దృసి సారించి తమకు రావాల్సిన బకాయలను చెల్లించాలని వారు కోరుతున్నారు.

# ఫ్రై డే - డ్రై డే కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి

## జిల్లా మలేరియా అధికారిణి మణి



నెల్లిమర్ల, జూన్ 21, ప్రభాతవార్త
'ఫ్రై డే డ్రై డే' కార్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారిణి వై.మణి సిబ్బందికి సూచించారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఆమె శుక్రవారం పర్యటించారు. ఇంటింటి పరిశీలన చేశారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా కుటుంబీకులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఇళ్లల్లో కుళాయిల వద్ద, ఫ్రిడ్జిల వద్ద నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కొన్ని చోట్ల పేరుకుపోయిన లార్వాను గుర్తించి వాటిని సంహరించే రసాయనిక మందుల వినియోగంపై ఆమె సూచించారు. రానున ్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా కుండ పెంకులు, కొబ్బరి బొండాలు, వాహనాల టైర్లలో నీరు నిల్వ ఉండేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని, అలా ఉండకుండా వాటిని బోర్ల ్లంచే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ప్రజల్లో ఈ విషయంపై అవగాహన పెరగాల్సి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సురేష్‌తో పాటు అర్బన్ ఫైలేరియా యూనిట్ ఇన్‌చార ్జ్ ఎం.శ్రీనివాసరావు, ఫైలేరియా సిబ్బంది ఆరిపాక బాబూవిశ్వేశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు , ఆశ వర్కర్ల్లు పాల్గొన్నారు

# జరజాపుపేటలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ



నెల్లిమర్ల, జూన్ 21, ప్రభాతవార్త
మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్డులతో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియా దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. పలు నినాదాలతో ప్రజలను, విద్యార్డులను అప్రమత్తంచేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సబ్ యూనిట్ అధికారి సురేష్, అర్బన్ ఫైలేరియా యూనిట్ ఇన్‌చార్జ్ ఎం.శ్రీనివాసరావు, ఫైలేరియా సిబ్బంది ఆరిపాక బాబూ విశ్వేశ్వరరావు,ఎస్.శ్రీనివాసరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రేవళ్ల ఆదినారాయణ, తెలుగు ఉపాధ్యాయుడు గంగాధర్,ఫిజికల్ డైరెక్టర్ నడిపేన సూర్యనారాయణ, విద్యార్డులు పాల్గొన్నారు.

# ఎన్నికలు అందరి కృషి ఫలితమే :ఆర్‌డిఓ సాయిశ్రీ

బొబ్బిలి, జూన్ 21, ప్రభాతవార్త
సాధారణ ఎన్నికలు బొబ్బిలి నియోజకర్గంలో సజావుగా జరగడానికి కారణం అందరు కృష్టి ఫలితమేఅని బొబ్బిలి అసెంబ్లీనియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి సాయిశ్రీ అభివర్ణించారు. నాలుగు మండలాకు చెంది అధికార్లు, స్బ్బంది రాత్రిం బవల్లు విదులు నిర్వహించారని దీనితో ఎక్కడ ఏవిదమైన చిన్న తప్పు జరగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించిన ప్రతీ ఒక్కరకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు. అందరకు ఘణంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో తాహశీల్దార్ ఎన్నికల డీటి సాయి కృష్ణ, మున్సిపల్‌కమీనర్ రామలక్ష్మి,పోలీస్ డివిజనల్ పోలీసు అధికారి శ్రీనివాసరావు, సిఐ నాగేశ్వరరావు ఎస్పైలు సిబ్బంది పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందజేసారని అన్నారు. ఎంపిడిఓలు, రవికుమార్, డివిజనల్ వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌కి ఆర్‌డిఓ అభినందించారు.


# డివిఎల్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



శృంగవరపుకోట, జూన్ 21, ప్రభాతవార్త
భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఐదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని భవాని నగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం ఘనంగా విద్యార్థులతో యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక యోగ గురువులు షీలా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగ, సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ ప్రదానోపాధ్యాయులు జానకి దేవి మాట్లాడుతూ విద్యార్థులు తమ దైనందిన ప్రక్రియలో బాగంగా యోగాను చేర్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగ

రామభద్రపురం, జూన్ 21, ప్రభాతవార్త



స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులచే ఐఈఆర్పీలు చింతల రాజేశ్వరి తేజస్విని వివిధ రకాల యోగాసనాలు వేయించి ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు తిరుమల ప్రసాద్, పెంటయ్యలు మాట్లాడుతూ యోగా అందరితో పాటుగా దివ్యాంగుల విద్యార్థులకు మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయిని కళావతి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# నడుకుదిటి ఈశ్వరరావు అనే నేను...
## శాసనసభ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన ఎన్ఇఆర్



రణస్థలం, జూన్ 21, ప్రభాతవార్త

ఎచ్చెర్ల నియోజకవర్గ శాసనసభ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన నడుకుదిటి ఈశ్వరరావు శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెమ్ స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన ప్రారంభమైన 16వ శాసనసభ సమావేశాల్లో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సభ్యుల హర్షధ్వానాల నడుమ ఎన్ఇఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం స్పీకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎన్ఇఆర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్‌కళ్యాణ్, నారా లోకేష్, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తదితరులు అభినందించారు.

# తెదేపా రాష్ట్ర అధ్యక్షులను కలిసిన పైడి భీమవరం సర్పంచ్ ప్రతినిధి

రణస్థలం, జూన్ 21, ప్రభాతవార్త



నూతనంగా నియమితులైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును శుక్రవారం విజయవాడలో పైడిభీమవరం సర్పంచ్ ప్రతినిధి, రౌతు శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈయనతో పాటు పలువురు తెదేపా రాష్ట్ర అధ్యక్షులును కలిసిన వారిలో ఉన్నారు.



# తాగునీటి బోరు పని చేస్తుందోచ్...

రణస్థలం, జూన్ 21, ప్రభాతవార్త

మండలంలోని తిరుపతిపాలేం గ్రామంలో తాగునీటి బోరుకు సర్పంచ్ ఆకుల రవి ఆధ్వర్యంలో శుక్రవారం మరమ్మత్తులు చేపట్టారు. గత కొంతకాలంగా తాగునీటి బోరు పని చేయకపోవడంతో గ్రామస్తులు తాగునీటి కొరకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్పంచ్ శ్రద్ధతో బోరుకు మరమ్మత్తులు చేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బెందాళం అశోక్ అను నేను..

ఇచ్ఛాపురం, జూన్ 21, ప్రభాతవార్త



బెందాళం అశోక్ అను నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విధేయత, విశ్వసనీయత చూపుతానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ అసెంబ్లీలో వరుసగా మూడవసారి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెమ్ స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎదుట ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, కింజరాపు అచ్చెన్నాయుడులను మర్యాదపూర్వకంగా కలిశారు. అశోక్ ప్రమాణ స్వీకారం నియోజకవర్గంలో తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లైవ్‌లో వీక్షించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జూన్ 21, ప్రభాతవార్త



స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కెసిపూరి, సురేఖ, తనూజ, యశోద, మీన తదితరులు పాల్గొన్నారు. అలాగే జ్ఞానభారతి సిబిఎస్ఇ సీనియర్ సెకండరీ స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు సామూహిక సూర్యనమస్కారాలు, యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ రమణమూర్తి, ప్రిన్సిపాల్ బబి పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, అలీంఖాన్, పీఈటీలు క్రైలాస్ పండా, దూడ రాము, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు జనతాపార్టీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. యోగా శిక్షకులు కర్రి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆశి సత్యం రెడ్డి, బర్రి రామ్మూర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.

# ఫుల్ బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్



టెక్కలి, జూన్ 21, ప్రభాతవార్త

పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాల వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్ బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. అమెజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరాం మాట్లాడుతూ అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు, కూరగాయలను 11వేలకు పైగా రైతుల నుంచి సేకరిస్తారన్నారు. 4 స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్‌పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్‌ను రూపొందిస్తున్నప్పుడు అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుంచి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమెజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్‌ను పునః రూపు దిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తామన్నారు. న్యాయం చేయాలని వివిధ కళ్యాణ మిత్రలు జనసేన నాయకులు దాసరి రాజును కోరారు. కంచిలి నుంచి జి.లక్ష్మీశ, బి.రోహిణి, ఇచ్ఛాపురం నుంచి ఎం.అరుణ, జి.హేమలత, కవిటి నుంచి ఎం.రేణుక, పుష్ప, సోంపేట నుంచి ఎల్.వాణి, ఎల్.పూజ తదితర పది మంది కళ్యాణ మిత్రలు పని చేశారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా 18 నెలలు కొనసాగించి ఇన్సెంటివ్ ఇవ్వకుండా తొలగించారు. ప్రస్తుత ప్రభుత్వం చంద్రన్న పెళ్లికానుక పథకం పునరుద్ధరించడంతో కళ్యాణమిత్రలుగా కొనసాగించాలని కోరారు.

# కిరాణా, ఇతర నిత్యావసర ఉత్పత్తులు వేగవంతమైన డెలివరీకి ప్రణాళికలు

ఇచ్ఛాపురం, జూన్ 21, ప్రభాతవార్త

పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాల వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్ బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. అమెజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరాం మాట్లాడుతూ అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు, కూరగాయలను 11వేలకు పైగా రైతుల నుంచి సేకరిస్తారన్నారు. 4 స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్‌పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్‌ను రూపొందిస్తున్నప్పుడు అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుంచి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమెజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్‌ను పునః రూపు దిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తామన్నారు.

# ఈ స్తంభాన్ని తొలగించండి గురూ!

రాజాం, జూన్ 21, ప్రభాతవార్త



రాజాం పురపాలక సంఘం పరిధి శ్రీకాకుళం రోడ్‌లో గల చైతన్య కళాశాల దగ్గరలో టెలిఫోన్ స్తంభం ప్రమాదకరంగా ఒరిగి ఉండడంతో అటుగా వెళ్తున్న విద్యార్థులు, స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఒరిగి ఉన్న టెలిఫోన్ స్తంభాన్ని తొలగించవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# సంతబొమ్మాళిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

సంతబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త



సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు మరియు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కె.చిన్నవాడు పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి యోగ ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు చాలా అవసరమని యోగా ద్వారా విద్యార్థుల మానసిక వికాసం పెరుగుతుందని సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, మయూరి, భవాని, రోజారమణి, పావని, రజిని మరియు ఎల్.వి.రమణ పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత యోగాతోనే సాధ్యం

వీరఘట్టం, జూన్ 21, ప్రభాతవార్త



మానసిక ప్రశాంతత యోగాతోనే సాధ్యమని ఎంపీడీఓ ఎం.వి.బాల సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని నడుకూరు, విక్రమపురం గ్రామాల్లో ఉపాధిహామీ పథకం వేతనదారులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. యోగాతో మనస్సు, శరీరం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. యోగా ప్రాముఖ్యతను తెలిపేందుకు 2015 నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మనస్సు ప్రశాంతంగా ఆరోగ్యకరమైన శరీరం కలిగి ఉండాలంటే ప్రతి ఒక్కరు రోజూ కనీసం గంటసేపైనా యోగా చేయాలని సూచించారు. నీరజం, ఒత్తిడి, వ్యాధుల నుంచి బయట పడటానికి రోజూ యోగాను చేయాలని ఆయన అన్నారు. జీవితంలో ఆందోళన, శారీరక ఒత్తిడిని జయించాలంటే యోగా ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యంనాయుడు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# యోగా ద్వారానే మానసిక, శారీరక ఆరోగ్యం : జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త




యోగా ద్వారా ప్రతి ఒక్కరూ మానసిక, శారీరక ఆరోగ్యంను పొందుతారని, ఒత్తిడి నుంచి సులభంగా విముక్తి పొందవచ్చని మండల న్యాయసేవాస ఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఉత్తర్వుల మేరకు కోటబొమ్మాళి జూనియర్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో ఆమె ప్రాణాయామాలతో పాటు వివిధ ఆసనాలను వేశారు. యోగా ప్రాణాయమం సరైన ఎక్సర్సైజ్‌లు చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంతో పాటు మనస్సు కూడా అంటే మైండ్ కూడా మానసికంగా కూడా అందరూ చక్కగా ఆలోచించి మంచి ఆరోగ్యాన్ని పొందడం ద్వారా ప్రతి వ్యక్తికి తనకు తానుగా ఆరోగ్యం, సమాజానికి కూడా ఉపయోగపడతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసరావు మండల న్యాయ సేవా సంఘం మెంబర్ వెలమల అప్పల నాయుడు, సీనియర్ న్యాయవాది మన్మధరావు, కోర్టు సూపరిటెండెంట్ వెంకటరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

కోటబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త



ప్రస్తుత కాలంలో మానవుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పనిసరి అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా హరిశ్చంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని స్కూల్ విద్యార్థులతో సూర్యనమస్కారాలతో పాటు పలు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ద్వారా మధుమేహం, మోకాళ్ల నొప్పులు నివారించవచ్చని, ప్రతి రోజు యోగా చేయడం వల్ల ఏ జబ్బులు దరి చేరవని, మీరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు సైతం యోగాభ్యాసం చేయడం వల్ల వారికి సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరి చదువు పట్ల ఏకాగ్రత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూక లక్ష్మణరావు, యోగ ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు ఉన్నారు.

# బదరీనాథ్ యాత్రలో నడగాం వాసి అనంతలోకాలకు..



నరసన్నపేట, జూన్ 21, ప్రభాతవార్త

నరసన్నపేట మండలం నడగాం గ్రామానికి చెందిన రిటైర్డ్ పంచాయతీ సెక్రటరీ దొంపాక సుధాకరరావు అయోధ్య కేదర్నాథ్ ఆలయాలు దర్శించుకుని బద్రీనాథ్ యాత్రలో శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య అప్పల నరసమ్మ, ఇంజనీరింగ్ చదువుతున్న కుమారుడు పవన్ ఉన్నారు. తీర్ధయాత్రలో ఆకస్మాత్తుగా ఆయాసానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లి ప్రాణాలు కోల్పోవడంపై కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# ఒలింపియాడ్ ప్రతిభా పరీక్షలో బోరుభద్ర విద్యార్థుల ర్యాంకుల జోరు



సంతబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త

జాతీయ స్థాయి ప్రతిభా పరీక్ష సెమ్స్ ఒలింపియాడ్‌లో బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన పట్నాన శ్రీమృదుల రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంకు సాధించి పాఠశాల పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేశారని ఆయన ప్రశంసించారు. అదే విధంగా పాఠశాలకు చెందిన పొట్నూరు హరేంద్ర జోనల్ స్థాయిలో 5వ ర్యాంకు, జవ్వాది జాహ్నవి 9వ ర్యాంకు, సార ఇందు జోనల్‌స్థాయి 16వ ర్యాంకు, మార్పు కీర్తిక 17వ ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. 8వ తరగతి విభాగంలో రాష్ట్ర 10వ ర్యాంకు కొన్ని విజేంద్ర, 24వ ర్యాంకు బైరి మనీష్‌కుమార్, 34వ ర్యాంకు గన్నవరపు సూర్య సాధించారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు బహుకరించనున్నట్లు సెమ్స్ ఒలింపియాడ్ సంస్థ నుంచి వర్తమానం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, ఎ.వెంకటరెడ్డి, కె.త్రినాధరావు, బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయ, లక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, జి.జగదాంబ, బి.రజిని, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, ఎ.శంకరరావు, బి.కమలకుమారి, గోపాలరెడ్డి, సుశీలదేవి, కృష్ణసాయి, శివాని, త్రివేణి అభినందించారు.

# ఎమ్మెల్యే కూన స్వాగతానికి ప్రజలు తరలిరండి
## మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రతినిధి తమ్మినేని




ఆముదాలవలస, జూన్ 21, ప్రభాతవార్త

ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యేకు స్వాగతం చెప్పడానికి జిల్లా ప్రజలంతా తరలి రావాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ 23వ తేదీ ఉదయం 8 గంటలకు విశాఖపట్నం ఎయిర్ పోర్టులో బయలుదేరి నేరుగా పైడి భీమవరం మీదుగా సింహద్వారం నుంచి భారీ ర్యాలీ నిర్వహించబడునని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రముఖుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తారని, అనంతరం కొత్తరోడ్డు మీదుగా ఆముదాలవలసలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తారని అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కృష్ణాపురం దగ్గర భారీ బహిరంగ సభలో కూన రవికుమార్‌కు అభినందన సభ నిర్వహించబడునని తెలిపారు. ఈ కార ్యక్రమానికి జిల్లాలో ఉన్న ప్రజలతో పాటు నియోజకవర్గం ప్రజలందరూ హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లీశ్వరరావు, ఎస్.మురళీరావు, మొదలవలస రమేష్, వండాన ఉదయ్‌కుమార్, ఎండ అప్పలనాయుడు, గోండు రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ఆముదాలవలస, జూన్ 21, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జాతీయ సేవా పథకం అధికారి, రెడ్‌క్రాస్ నోడల్ ఆఫీసర్, రోటరీ ఉపాధ్యక్షుడు జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో యోగా గురువు లగుడు అప్పన్న, లగుడు లక్ష్మీ యోగభా ్యసాలు నిర్వహించారు. సుమారుగా వంద మంది యోగాభ్యసకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అప ్పన్న ప్రసంగిస్తూ యోగ అభ్యసించడం వలన దీర్ఘకాలిక సమస్యలు నయం అవుతాయని, విద్యార్థులకు నాడీ వ్యవస్థ చురుకుగా పని చేసి మంచి ఫలితాలు సాధిస్తారని, మాదక ద్రవ్యాలకు లోనైన వారికి కూడా యోగ ఒక అమృతం అని చెప్పారు. వాలంటీర్లు, విద్యార్థి, విద్యార్థినులు పలు ఆసనాలతో, నాట్య ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. అనంతరం యోగా గురువు లాగుడు అప్పన్న, లక్ష్మిలను రోటరీ అధ్యక్షులు కె.సంజీవరావు, శిల్ల రవి, దుంపల శ్యామలరావు, రోటరీ ఉపాధ్యక్షులు, జాతీయ సేవాపథకం అధికారి జలుమూరు రవిబాబు దుశ్శాలువతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, యోగ ఆర్గనైజేషన్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# డిప్యూటీ సీఎం, పలు మంత్రులకు వినతిపత్రం అందించిన ఎంటిఎస్ ఉపాధ్యాయులు



నరసన్నపేట, జూన్ 21, ప్రభాతవార్త

నరసన్నపేటకు చెందిన పలువురు ఎంటిఎస్ ఉపాధ్యాయులు నూతనంగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వ మంత్రులకు తమ వినతిపత్రాన్ని అందజేశారు. మొదటగా డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ని తర్వాత మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఇంకా పలువురు మంత్రులను కలిసి తమ యొక్క వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు పలువురు ఎంటిఎస్ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

రాజాం, జూన్ 21, ప్రభాతవార్త



రాజాం పట్టణం చీపురుపల్లి రోడ్డులో ఓ కళ్యాణ మండపంలో రాజాం నియోజకవర్గం తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో విజయనగరం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గురువాన నారాయణరావు మాట్లాడుతూ గడచిన ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలో ఉంటూ తెదేపా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడమే కాకుండాపార్టీ సిద్దాంతాలు ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా వైసీపీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే తలే రాజేష్ గెలుపు కోసం పాటుపడిన తెదేపా మాజీ ఎమ్మెల్యే కిమిడి గణపతిరావు, మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణనాయుడు, రేగిడి సర్పంచ్ కిమిడి రవి వినయ్‌కుమార్, పొనుగుటివలస మాజీ సర్పంచ్ శాసపు కేశవనాయుడు, పలువురు బాసటగా నగదు పంపిణీ చేసే క్రమంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారంటూ తగిన ఆధారాలు ఉన్నాయంటూ అలాంటి వ్యక్తులపై పార్టీ అధినేత క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంది సూర్యప్రకాశరావు, వెంకట మన్మధరావు, కిమిడి అశోక్‌కుమార్, దూబ కూర్మారావు, ఉషారాణి, శాసపు రమేష్‌కుమార్, అధినేతచ చంద్రబాబునాయుడుకు మిగతా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తూ బహిరంగ లేఖను విడుదల చేశారు. వీరందరూ కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌కు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు సంతకాలు చేసిన లేఖను అధిష్టానానికి పంపి వారిపై చర్యలు తీసుకుని పార్టీ నుంచి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.

# నిరంతర యోగాతో ఆరోగ్యం

బూర్జ, జూన్ 21, ప్రభాతవార్త



నిరంతరం యోగ సాధన ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుందని బూర్జ మండలం ఓవైపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల మైదానంలో యోగాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ శరీరంలోని అవయవాలు యోగ సాధన ద్వారా ఉత్తేజపడి జీవన పరిణామాన్ని పెంపొందింపజేస్తుంది. ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చన్నారు. మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలోయువకులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. అలాగే ప్రతిరోజు యోగా చేయడం వ్యాయామం లాంటిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో మంచి ఆరోగ్యం సిద్ధిస్తుంది
## సెంచూరియన్ విసి ప్రొ.ప్రశాంత్‌కుమార్ మహంతి

నెల్లిమర్ల, జూన్ 21, ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి యోగా ప్రాముఖ్యత వివరించారు. యోగా అనేది ఏడాదికోసారి కాకుండా ప్రతి రోజు అర్ధగంట పాటు చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఆరోగ్య వంతంగా ఉండటమే కాకుండా చురుగ్గా పనిచేసేందుకు యోగా తోడ్పడుతుందని అన్నారు. రోగం రాక ముందే మేల్కొనడం ఉత్తమమని అనాఉ. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్.ఎస్.వర్మ మాట్టాడుతూ క్రీస్తు పూర్వం నుంచి మనదేశంలో యోగులు,సన్యాసులు ఈ విద్యను పాటించేవారని అన్నారు. మంచి ఆరోగ్యానికి యోగా తోడ్పడుతుందని అన్నారు. డీన్‌లతో పాటు సిబ్బంది, విద్యార్దులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, డీన్‌లు సన్నిడియోల్, ప్రొఫెసర్ మురళీ, డాక్టర్ లక్ష్మణరావుతో స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ, కోచ్ అర్జున్,మణికంఠ,గౌరీ తదితరులు యోగాలో పాల్గొన్నారు.

### పలుచోట్ల యోగా దినోత్సవం

నెలిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాదినోత్సవం జరిగింది. యోగా గురించి ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు చంద్రశేఖర్ వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పిఓలు లెంక సంధ్య, ఎన్.అప్పారావు,సిబ్బంది విద్యార్దులుపాల్గొన్నారు. నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డి.రామగణేష్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం జరిగింది. తాను యోగాసనాలు వేస్తూ సిబ్బందితో కూడా యోగాసనాలు వేయించారు.పలు ఉన్నత పాఠశాలల్లో కూడా యోగా దినోత్సవం జరిగింది.

# విపత్తు నిర్వహణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : ఇన్‌చార్జి డిఇఓ గౌరీశంకర్



నెల్లిమర్ల, జూన్ 21, ప్రభాతవార్త

విపత్తు నిర్వహణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇన్‌చార్జ్ డిఇఓ గౌరీశంకర్ సూచించారు. స్తానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం విపత్తు నిర్వహణపై ఎన్‌డిఆర్ఎఫ్, ఫైర్ సర్వీస్ సిబ్బందితో ప్రయోగాత్మకంగా విపత్తు నిర్వహణలోని పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ , రెవెన్యూ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో జనరల్ డ్యూటీ ఇనస్పెక్టర్ సుశాంత్‌కుమార్ బెహ్రాత పాటు 15 నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సభ్యులు, విజయనగరం అగ్ని మాపక దళ సిబ్బంది సంతోష్‌కుమార్ తదితరులు ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, తుఫానలు తదితర విపత్తులు సంభవించినప్పుఉ ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయంపై విద్యార్దులకు అవగాహన కల్పించారు. ప్రకృతి, మానవ తప్పిదాల వల్ల జరిగే విపత్తుల గురించి వివరించారు. ఇన్‌చార్ ్జ డిఇఓ గౌరీశంకర్‌తో తహసీల్దార్ డి.ధర్మరాజు,డిప్యూటీ తహసీల్దార్ డి.శైలజ, ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారి బి.ఉమ,ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

లక్కవరపుకోట, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పీహెచ్ స్కూల్‌లో కొట్యాడలో హెచ్ఎం పద్మావతి ఆధ్వర్యంలో జో ్యతి రావుపూలే బాలికలు పాఠశాల జమ్మాదేవి పేటలో హెచ్.ఎం విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు సూచనమేరకు వివిధ యోగసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుల సూచనమేరకు వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగా ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొట్యాడలో కొత్తగా పాఠశాలలో జాయిన్ అయిన విద్యార్థులకు హెచ్ఎం పద్మావతి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

22-6pg10.qxd:22-6pg10.qxd 1/1/02 6:08 AM Page 1



# ఆస్ట్రేలియాకు వరుణుడి లక్




## బంగ్లాదేశ్‌పై 28 పరుగుల తేడాతో గెలుపు
## సూపర్ 8లో డక్‌వర్త్ పద్ధతిన అంపైర్ల నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టి20-2024 సూపర్ మ్యాచ్‌ల్లో వరుణుడి కటాక్షం ఆస్ట్రేలియాకు కలిసొచ్చింది. సూపర్-8 మ్యాచ్‌లో భాగంగా నార్త్ సౌండ్‌లోని వివైన్ రిచర్డ్స్ స్టేడియంలో శుక్రవారంజరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆస్ట్రేలియా 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వరుణుడు అడ్డు తగలడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన ఆసిస్‌ను విజేతగా ప్రకటించారు. వర్షం మొదలయ్యే సమయానికి ఆస్ట్రేలియా స్కోరు 11.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 100 పరుగులుగా ఉంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 140 పరుగులు స్కోరు చేసింది. బంగ్లాన ఇన్నింగ్స్‌లో ఆజట్టు కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో 36 బంతుల్లో 41 పరుగులు,5 ఫోర్లు, 1 సిక్స్, తౌహిద్ హ్రిదోయ్ 28 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించారు. మిగిలిన వారంతా తమ పేలవఫామ్ వల్ల జట్టు అంతంత మాత్రంగానే స్కోర్ చేయగలిగింది.
తంజిద్ హసన్ 0, లిటన్ దాస్ 16 పరుగులు, రిషద్ హోసేన్ 2 పరుగులు, షకీబ్ 8 పరుగులు, మహ్మదుల్లా 2 పరుగులు, మెహిది హసన్0 పరుగులకు ఔటయ్యారు. తస్కిన్ అహ్మద్ 13 పరుగులు, తంజిమ్ హసన్ సకీబ్ 4 పరుగులతో అజేయంగా నిలిచారు. ఇక ఆస్ట్రేలియా జట్టులో కమిన్స్ (4-0-29-3), ఆడమ్ జంపా(4-0-24-2), మిచెల్‌స్టార్క్ (4-0-21-1), మ్యాక్స్‌వెల్ (2-0-14-1) ధాటికి నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 140 పరుగులకే పరిమితమైంది. 141 పరుగుల లక్ష్యన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు కాసేపటి వరకూ ఆడినప్పటికీ వరుణుడు అంతరాయం కలిగించడంవల్ల ఆటకు బ్రేక్ పడింది. వర్షం మొదలయ్యే సమయానికి ఆసిస్ 11.2 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 100 పరుగులు చేసింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 35 బంతుల్లో 53 పరుగులు, 5ఫోర్లు, 3 సిక్సులతో నాటౌట్‌గాను, మ్యాక్స్‌వెల్ 6 బంతుల్లో 14 పరుగులు, 1 ఫోరు, 1సిక్స్‌తో నాటౌట్‌గా క్రీజ్‌లో ఉన్నారు. వార్నర్, ట్రవిస్ హెడ్ 31 పరుగులతో ఆస్ట్రేలియాకు మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ కలిసి పవర్ ప్లేలో 59 పరుగులు జోడించారు. ఈ సమయంలో వర్షం ప్రారంభం కావడంతో స్ట్రేలియాను విజేతగా ప్రకటిస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆస్ట్రేలియా 28 పరుగులతేడాతో బంగ్లాపైవిజయం చేజిక్కించుకుంది.



## వరల్డ్ కప్‌లో నిరాశపర్చిన ఇండియా రికర్వ్ ఆర్చర్లు

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ స్టేజ్-3లో ఇండియా రికర్వ్ ఆర్చర్లు నిరాశపరిచారు. ఒక్కరు కూడా మెడల్ సాధించ లేకపోయారు. అయినా పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్‌కు చేరువగానే ఉన్నారు. టర్కీలోని అంటాల్యాలో జరిగిన వరల్డ్ కప్ సెమీస్‌లో భజన్ కౌర్, కుమారి దీపికా, అంకితా భాకట్‌తో కూడిన ఇండియా త్రయం 4-5తో ఫ్రాన్స్ చేతిలో ఓడింది. అంతకు ముందు జరిగిన క్వార్టర్స్‌లో ఇండియా 5-3తో ఉక్రెయిన్‌ను ఓడించి సెమీస్‌లోకి అడుగుపెట్టింది. ఇక బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌లోనూ ఇండియా 0-6తో జపాన్ చేతిలో చిత్తయ్యారు. ధీరజ్, తరుణ్ దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్‌తో కూడిన ఇండియా మెన్స్ టీమ్ కూడా 1-5తో నెదర్లాండ్స్ చేతిలో కంగు తిన్నది. స్టేజ్-3 పూర్తయ్యేసరికి ఇండియా మహిళల టీమ్ 4వ స్థానంలో నిలిచింది. కాగా దీనికి సంబంధించి ఈ నెల 24వ తేదీన పారిస్ ఒలింపిక్స్ కటాఫ్ ర్యాంకింగ్స్ వరల్డ్ ఆర్చరీ ప్రకటించనుంది. కొత్త నిబంధనల ప్రకారం ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో కోటాను సాధించ లేక పోయిన తొలి 2 దేశాలకు పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్‌లను కేటాయించనున్నారు.



## ఫుట్‌బాల్ టోర్నీలో ఇంగ్లండ్ ఖాతాలో తొలి డ్రా

**న్యూఢిల్లీ:** యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో గత రన్నరప్ ఇంగ్లండ్ జట్టు ఖాతాలో తొలి డ్రా చేరింది. డెన్మార్క్‌లో జరిగిన గ్రూప్ సి లీగ్ మ్యాచ్‌ను ఇంగ్లండ్ 1-1 గోల్స్‌తో డ్రాగా ముగించింది. ఇంగ్లండ్ తరఫున ఆట 18వ నిముషంలో హ్యారీ కేన్ గోల్ చేయగా, 34వ నిముషంలో హిజుల్ మండ్ చేసిన గోల్‌తో డెన్మార్క్ జట్టు స్కోరును సమం చేసింది. ఆ తర్వాత రెండు జట్లు మరో గోల్ చేయలేకపోయాయి. ఇక గ్రూప్ ఎలో స్కాట్లాండ్, స్విట్జర్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో, గ్రూప్ సిలో స్లోవేనియా, సెర్బియా మధ్య జరిగిన మ్యాచ్ కూడా 1-1తో డ్రాగా ముగిశాయి.

## దక్షిణాఫ్రికాతో టీమిండియా టి20 సిరీస్
## నవంబరు 8 నుండి మ్యాచ్‌ల షెడ్యూల్ ఖరారు




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో భారత్ క్రికెట్ జట్టు పర్యటన ఖరారైంది. ఈ ఏడాది నవంబరులో దక్షిణాఫ్రికా పర్యటనకు టీమిండియా వెళ్లనుంది. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు సంయుక్తంగా శుక్రవారం షెడ్యూల్ విడదల చేశాయి. ఈ టూర్‌లో భాగంగా సఫారీ గడ్డపై భారత్ 4 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడనుంది. ఇరు జట్ల మధ్య నవంబరు 8వ తేదీన దర్బన్ వేదికగా తొలి టి20తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. రెండో టీ 20 మ్యాచ్ 10వ తేదీన సెయింట్ జార్జ్ పార్క్‌లోను, మూడో టీ 20 ఇదే నెల 13వ తేదీన సెంచూరియన్‌లో, నాలుగో టి 20 నవంబరు 15న జోహాన్స్‌బర్గ్‌లోనూ దక్షిణాఫ్రికా, భారత్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగనున్నాయి.
ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఛైర్పన్ లాసన్ నైడూ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా క్రికెట్‌ఉ ఎల్లపుపడూ మద్దతుగా నిలుస్తున్న భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఈ సిరీస్ క్రికెట్ అభిమాను లకు ఎంతో అనుభూతి కల్పిస్తుందన్నారు. అలాగే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జైషా మాట్లాడుతూ భారత్, దక్షిణాఫ్రికా మధ్య టీ 20 సిరీస్‌పై హర్షం వ్యక్తం చేశారు. ఇరు జట్ల మధ్య పోటీ ఎప్పుడూ ఉత్కంఠ భరింతంగా ఉంటుందని చెప్పారు.

## టీమిండియా మహిళా జట్టులో షబ్నమ్
## దక్షిణాఫ్రికాతో 23న మూడో వన్డే




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరుగుతున్న మహిళల వన్డే క్రికెట్ సిరీస్‌ల్లో పాల్గొంటున్న టీమిండియా మహిళా జట్టులో అదనంగా మరో ప్లేయర్‌ను చేర్చారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 17 ఏళ్ల మీడియం పేస్ బౌలర్ షబ్నమ్ షకీల్‌ను తొలిసారి భారత్ సీనియర్ జట్టులోకి ఎంపిక చేశారు. మూడు ఫార్మాట్‌లలోని వన్డే, టెస్టు, టీ20లలో టిమిండియాలో షబ్నమ్‌కు చోటు దక్కడం విశేషం. విశాఖపట్నంకు చెందిన షబ్నమ్ గత ఏడాది జనవరిలో జరిగిన అండర్-19 మహిళల టి 20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత్ జట్టులో సభ్యురాలిగా ఉంది. అలాగే ఈ ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) గుజరాత్ జెయింట్స్ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడిన షబ్నమ్ 4 వికెట్లు పడగొట్టింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టుతో జరుగుతున్న సిరీస్‌లో బెంగళూరు వేదికగా జరిగిన తొలి రెండు వన్డేల్లో భారత్ జట్టు గెలిచింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. కాగా ఈ రెండు జట్ల మధ్య చివరిదైన మూడో వన్డే ఆదివారం బెంగళూరులోనే జరుతుంది.

# వాణిజ్యం

## ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్ భారత్

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్యాసింజర్‌వాహనాలకు సంబంధించి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ ఎదిగింది. స్పోర్ట్ యుటిలిటీ వాహనాల (ఎస్‌యువి) వాటా ఇందులో దాదాపు సగం స్థాయిలో ఉంటోంది. దేశీయంగా గత ఆర్థిక సంవత్సరం నాటికి 60లక్షలకు చేరొచ్చని, ఇందులో 20-21శాతం వాటా ఎలక్ట్రిక్ వాహనాలదేఉండొచ్చనే అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలోనే వాహనాల డిమాండ్‌కి అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకోవడం, పర్యావరణ అనుకూల కొత్త టెక్నాలజీలను వినియోగంలోకి తేవడంపై ఆటోమొబైల్ కంపెనీలు మరింతగా దృష్టి పెడుతున్నాయి. వచ్చే కొన్నేళ్లలో ఇందుకోసం దాదాపు రూ.2 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. మారుతి సుజుకి ఎస్‌యువి కేటగిరీలో తొలి ఈవీని గతేడాదే ఆవి ష్కరించనున్నట్లు తొలుత ప్రకటించినా అది ఈ ర్థిక సంవత్సరానికి వాయిదా పడింది. 2029-30 నాటికి మొత్తం ఆరు ఈవీలను భారత్‌లో ప్రవేశ పెట్టాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. 50శాతం మార్కెట్ వాటాను తిరిగి దక్కించుకునే క్రమంలో సామర్థ్యాల పెంపు, కొత్త మోడళ్ల అభివృద్ధి మొదలైన వాటిపై 2024-25లో రూ.10వేల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో సింహభాగం వాటా హరియాణాలోని ఖార్ఖోడా ప్లాంటుపైనే వెచ్చించనుంది. 2025 నాటికి ఇందులో ఉత్పత్తి ప్రారంభం కానుండగా, సంస్థకు యేటా 2,50,000 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం జతకానుంది. ఎంఎస్ఐఎల్ ప్రస్తుతం గురుగావ్, మానెసర్, హన్సల్‌పూర్ ప్లాంట్లలో యేటా 23.5 లక్షల యూనిట్లను ఉత్పత్తి చేస్తోంది. వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 40 లక్షల యూనిట్లకు, మోడళ్ల శ్రేణిని 28కి పెంచుకునేందుకు 2023-31 నాటికి రూ.1.25 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేసే ప్రణాళికల్లో కంపెనీ ఉంది. టాటా మోటార్స్ 2030 ఆర్థిక సంవత్సరం నాటికి ఈవీలపై రూ.16,000-18,000 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది. ప్రస్తుతం నాలుగు ఎలక్ట్రిక్ కార్ల మోడల్స్ విక్రయిస్తున్న కంపెనీ 2026 మార్చి నాటికి మరో ఆరు ఈవీలను ఆవిష్కరించాలని నిర్దేశించుకుంది. 2030 నాటికి పివి మార్కెట్లో 20 శాతం వాటాను లక్ష్యంగా పెట్టుకుంది.



ఈవీల విభాగం మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్‌పై వచ్చే మూడేళ్లలో రూ.12వేల కోట్లు ఇన్వెస్ట్ చేసే ప్రతిపాదనకు ఎంఅండ్ఎం బోర్డు ఆమోదముద్ర వేసింది. 2025 తొలి త్రైమాసికంలో కంపెనీ తమ తొలి 'బార్న్ ఈవీ) శ్రేణిని ప్రవేశ పెట్టే యోచనలో ఉంది. 2027 నాటికి ఎంఅండ్ఎం అమ్మకాల్లో ఈవీల వాటా 20-30శాతం ఉంటుందని అంచనా. 2030 నాటికి తొమ్మిది ఎస్‌యువిలను, ఏడు బార్న్ ఎలక్ట్రిక్ వాహనాలను, ఏడు తేలికపాటి వాణిజ్య వాహనాలను ప్రవేశపెట్టేందుకు 2024-25 నుంచి 2026-27 మధ్య కాలంలో రూ.27వేల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు కంపెనీ గతంలో తెలిపింది. ఇందులో ఐసిఇ వాహనాల కోసం రూ.8,500 కోట్లు వెచ్చించనుంది.

## బడ్జెట్‌లో వేతన జీవులకు ఊరట!

**న్యూఢిల్లీ, జూన్ 21:** మూడోసారి ప్రధాని మోడీ అధికారంలోకి రావడంతో జులైలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే బడ్జెట్‌లో తక్కువ ఆదాయం గల వ్యక్తులకు పన్ను తగ్గించేలా నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం రూ.5 లక్షల నుంచి




రూ.15 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి 5 నుంచి 20శాతం మధ్య పన్ను విధిస్తుండగా, వాటిలో మార్పులు తేవాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త పన్ను శ్లాబ్‌ల గురించి ప్రస్తుతం ఆర్థిక శాఖ చర్చలు జరుపుతుందని సంబంధిత వర్గాల వారు తెలిపారు. పన్ను రేట్లను తగ్గించడం ద్వారా వినియోగం పెరిగి జీఎస్‌టి రూపంలో ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతుందని కేంద్రం భావిస్తోంది. దాదాపు రూ.50 వేల కోట్ల అంటే 6 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన వినియోగాన్ని పెంచే చర్యలను పరిశీలిస్తున్నారు. అలాగే రాబోయే బడ్జెట్ వేతన జీవులకు మాత్రమే కాకుండా ఇతర వర్గాలకు సైతం మేలు కలిగేలా పలు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కనీస ఉపాధి హామీ పథకం కింద వార్షిక చెల్లింపును పెంచడం, మహిళా రైతులకు ఆర్థిక సహాయాన్ని విస్తృతం చేయడంపై కూడా చర్చలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వారం నుంచి ఆర్థికవేత్తలు, ట్రేడ్ యూనియన్లు, పరిశ్రమల ఛాంబర్‌లతో సహా వాటాదారులతో ముందస్తు బడ్జెట్ సంప్రదింపులు జరుపుతున్నారు.

## ఫుడ్ డెలివరీకి ప్లాస్టిక్ కంటైనర్‌లు ప్రమాదం
### జొమాటో సిఇఒ

**ముంబై, జూన్ 21:** ప్లాస్టిక్ వినియోగం పెరగడంపై చాలాకాలంగా ఆందోళనలు మొదలయ్యాయి. ప్రపంచాన్ని కలవర పెడుతున్న ఈ ప్లాస్టిక్ భూతం గురించి ఎందరో నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇటీవలే ప్రముఖ న్యూట్రిషనిస్ట్, లైఫ్‌స్టైల్ ఎక్స్‌పర్ట్ 'ల్యూక్ కౌటిన్హో' తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫుడ్ డెలివరీ సర్వీస్ అండ్ రెస్టారెంట్‌ల ద్వారా ప్లాస్టిక్ కంటైనర్‌లను ఉపయోగించడం గురించి తన భయాన్ని తెలియచేశారు. వేడి ఆహారాన్ని ప్యాక్ చేయడానికి ప్లాస్టిక్ కంటైనర్ల వాడకం అనారోగ్యానికి కారణమవుతుందని పేర్కొన్నారు. బయోడిగ్రేడబుల్ మెటీరియల్‌లను ఫుడ్ డెలివరీ చేయడానికి ఉపయోగించాలని ప్లాట్‌ఫామ్‌లను కోరారు. స్విగ్గీ, జొమాటో, రెస్టారెంట్‌లు బయోడిగ్రేడబుల్ నాన్ ప్లాస్టిక్ కంటైనర్‌లలో ఫుడ్ డెలివరీలు జరిగేలా చూడాలని విన్నవించారు. మంచి ఆహారాన్ని మాత్రమే కాకుండా ప్లాస్టిక్ వాడకం నియంత్రించి ఆరోగ్యాన్ని కూడా అందించాలని కోరారు. ప్లాస్టిక్‌లోని వేడి ఆహారాన్ని ప్రజలకు అనారోగ్యానికి గురిచేస్తున్నాయని వెల్లడిస్తూ, హార్మోన్లు, సంతానోత్పత్తి, ఈస్ట్రోజెన్‌ల ఉత్పత్తి కూడా తగ్గుతుందని ల్యూక్ కౌటిన్హో పేర్కొన్నారు. కౌటిన్హో సందేశానికి దీపిందర్ గోయల్ రిప్లై ఇచ్చారు. ల్యూక్‌కు ధన్యవాదాలు తెలియచేస్తూ, మేము చేయగలిగినంత తప్పకుండా చేస్తాము. బయోడిగ్రేడబుల్ ప్యాకేజింగ్‌కు ప్రాధాన్యత ఇస్తామని, తద్వారా కౌటిన్హో కోరుకున్న దిశలో అడుగులు వేస్తానని వాగ్దానం చేశారు. దీపిందర్ గోయల్ రిప్లైకు కౌటిన్హో కృతజ్ఞతలు తెలిపారు. నామాటలను అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.


## స్విస్ బ్యాంకులో తగ్గిన డిపాజిట్లు

**న్యూఢిల్లీ, జూన్ 21:** స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లపై తాజాగా కొంత సమాచారం బయటకొచ్చింది. స్విస్ బ్యాంకులో భారతీయుల డిపాజిట్లు 2023లో 70శాతం క్షీణించాయి. వార్షిక కనిష్ట స్థాయి 1.04 స్విస్ ఫ్రాంక్‌లకు (రూ.9,771 కోట్లు) చేరాయి. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ స్విట్జర్లాండ్‌ను ఉటంకిస్తూ ఈ డేటా బయటకు వచ్చింది.
సెంట్రల్ బ్యాంకు ఆఫ్ స్విట్జర్లాండ్ వార్షిక డేటా ప్రకారం స్విస్ బ్యాంకుల్లో భారతీయ ఖాతాదారుల మొత్తం ఆస్తులు వరుసగా రెండవ సంవత్సరం క్షీణించాయి. 2021 సంవత్సరంలో ఇది 14 సంవత్సరాల గరిష్ట స్థాయి 3.83 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లకు చేరుకుంది. డేటా ప్రకారం కస్టమర్ డిపాజిట్ ఖాతాలలో జమ చేసిన నిధులు, భారతదేశంలోని ఇతర బ్యాంకు ఖాతాల ద్వారా ఉన్న నిధులలో కూడా పెద్ద క్షీణత ఉంది. ఇవి స్విస్ నేషనల్ బ్యాంకుకు బ్యాంకులు నివేదించిన అధికారిక గణాంకాలు, స్విట్జర్లాండ్‌లో భారతీయులు కలిగి ఉన్నా పెద్దగా చర్చించిన నల్లధనం మొత్తాన్ని సూచించలేదు. ఈ గణాంకాలలో భారతీయులు, ఎన్నారైలు లేదా ఇతరులు మూడవ దేశ సంస్థల పేరుతో స్విస్ బ్యాంకుల్లో ఉంచిన డబ్బును చేర్చలేదు. స్విస్ బ్యాంకుల మొత్తం బాధ్యతలు లేదా 2023 చివరి నాటికి వారి భారతీయ కస్టమర్లకు బకాయి ఉన్న మొత్తాలను స్విస్ నేషనల్ బ్యాంకు సిహెచ్ఎఫ్ 103.98 కోట్లుగా నివేదించింది. కస్టమర్ల డిపాజిట్లలో 310 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు, ఇతర బ్యాంకుల ద్వారా 427 మిలి యన్ స్విస్ ఫ్రాంక్‌లు, 10 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు ట్రస్ట్‌ల ద్వారా ఉన్నాయి. 302 మిలియన్, బాండ్‌లు, సెక్యూరిటీలు, అనేక ఇతర ఆర్థిక సాధనాల రూపంలో కస్టమర్‌లకు చెల్లించాల్సింది. ఎస్ఎన్‌బి డేటా ప్రకారం మొత్తం 2006లో దాదాపు 6.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌ల రికార్డు స్థాయిలో ఉంది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల నుంచి నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నప్పటికీ, దేశీయంగా కొనుగోళ్ల అండతో శుక్రవారం ఉదయం సూచీలు ఉత్సాహంగానే ప్రారంభమయ్యాయి. అయితే ఆ జోరు ఎంతోసేపు నిలవలేదు. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. చివరికి సెన్సెక్స్ 269.03 పాయింట్లు నష్టపోయి 77,209.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 65.90 పాయింట్లు నష్టపోయి 23,501.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ 10 పైసలు పెరిగి 83.54 వద్ద ముగిసింది. ఐటి, మెటల్, మీడియా, టెలికం షేర్లు 0.5-1శాతం మేరనష్టపోయాయి. ఆటో, ఎఫ్ఎంసిజి, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, రియాల్టీ షేర్లు ఒక శాతం మేర కుంగాయి. నిఫ్టీలో ఎయిర్‌టెల్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, అదానీ పోర్ట్స్, హిండాల్కో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారత్ పెట్రోలియం, టాటా మోటార్స్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ షేర్లు నష్టపోయాయి.



## ఇపిఎఫ్ఒలో పెరుగుతున్న చందాదారులు!

**న్యూఢిల్లీ, జూన్ 21:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) చందాదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇపిఎఫ్ఒ సంస్థ ఏప్రిల్ గణాంకాలను విడుదల చేసింది. ఏప్రిల్ 2024లో 18.92 లక్షల మంది నికర సభ్యులను చేర్చుకున్నట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏప్రిల్ 2018లో మంత్రిత్వ శాఖ డేటాను సేకరించడం ప్రారంభించినప్పటి నుంచి ఇది రికార్డు. నికర సభ్యుల సంఖ్య మార్చి 2024కి సంబంధించిన గణాంకాలతో పోలిస్తే 31.29 శాతం పెరిగింది. ఏప్రిల్ 2023తో పోలిస్తే నికర సభ్యుల చేర్పులలో 10శాతం వృద్ధిని సంవత్సరానికి సంబంధించిన విశ్లేషణ చూపిస్తుంది. ఏప్రిల్ 2024 నాటికి దాదాపు 8.87 లక్షల మంది కొత్త సభ్యులు నమోదు చేసుకున్నారని డేటా పేర్కొంటోంది. ఇందులో 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు ఉన్నారు. దేశంలోని సంఘటిత రంగంలో చేరుతున్న వారిలోఎక్కువ మంది యువతేనని దీన్ని బట్టి తెలుస్తోంది. ఈ వయస్సులో 55.50 శాతం మందికి ఏప్రిల్‌లో ఉద్యోగాలు వచ్చాయి. వీరిలో చాలా మంది మొదటి సారిగా పనిచేస్తున్నారు. ఏప్రిల్ 2024లో 14.53 లక్షల మంది సభ్యులు ఇపిఎఫ్ఒను విడిచిపెట్టి,




మళ్లీ అందులో చేరారు. అటు వంటి పరిస్థితిలో గత నెలతో పోలిస్తే వారి మొత్తం సంఖ్య 35.06 శాతం పెరుగుదల కనిపించింది. ఇపిఎఫ్ఒ డేటా ప్రకారం, చాలా మంది వ్యక్తులు నిపుణుల సేవలు, ట్రేడింగ్, వ్యాపార సంస్థలు, తయారీ, మార్కెటింగ్ సేవలు, కంప్యూటర్ ఆపరేటర్లు మొదలైన రంగాల్లో ఉద్యోగాలు పొందారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.